సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 24 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 334

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం ఆశ్వయుజ మాసం తదియ తె.4.19 వరకు, చిత్త మ.3.11 వరకు, వర్జ్యం రా.9.20 నుంచి 11.06 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.44 వరకు

# ఆయుష్మాన్ భారత్ ఓ విప్లవం



- ప్రజారోగ్య రంగ పథకం అమల్లోకి వచ్చి ఏడేళ్లు
- ప్రజలందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం
- లబ్ధిదారులకు ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరిస్తుందని ప్రధాని హర్షం
- ఎక్స్ వేదికగా పలు కీలక వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోడీ

వివరాలు-6లో

# మేడారం కీర్తి ప్రపంచానికి చాటుదాం



2లో

- మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు చేసాం
- సమ్మక్క సారలమ్మ వైభవం తరతరాలకు తెలిసే విధంగా అభివృద్ధి
- కుంభమేళ తరహాలో మేడారం జాతరకు కేంద్రం నిధులు కేటాయించాలి
- వెయ్యేళ్లు శాశ్వతంగా ఉండేలా రాతితో నిర్మాణాలు సీఎం
- ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్



5లో

- స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది
- సానుకూల సంకేతాలు ఉన్నా మదుపరులు అప్రమత్తత
- సెన్సెక్స్ ఈ ఉదయం 82,147.37 పాయింట్ల
- నిఫ్టీ 2.15 పాయింట్లు పెరిగి 25,204.50 వద్ద ఉంది

## కాల్పుల విరమణకు మీ మధ్యవర్తిత్వమా?



6లో

- భారత్ ఎవరినీ సంప్రదించలేదన్న శశి థరూర్
- ట్రంప్ మధ్యవర్తిత్వం వ్యాఖ్యలకు కౌంటర్
- పాక్, అమెరికా సంబంధాలు చాలా పాతవని వ్యాఖ్యలు

## 'ఆయుధాలు వదిలేస్తాం'



2లో

- పోరాటం కొనసాగించే తీరుతాం
- మావోయిస్టుల్లో వినిపిస్తున్న భిన్నాభిప్రాయాలు
- తాజా ఎన్కౌంటర్లో ఒకేసారి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వెల్లువలా బహుళ జాతి సంస్థల పెట్టుబడులు



2లో

- మామిడి, నారింజ పండ్ల సాగు రైతులకు భారీ ప్రోత్సాహం
- 3,745 కోట్ల పెట్టుబడి, 1,518 మందికి ఉపాధి కల్పించే లక్ష్యం
- ఆ మూడు కంపెనీలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం
- ఇండస్ట్రియల్ ప్రమోషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## కొందరు జడ్జీలు విధినిర్వహణ సరిగ్గా లేదు

- హైకోర్టు న్యాయమూర్తులపై సుప్రీం అసంతృప్తి
- డెస్కో ఫైళ్లు పేరుకుపోకుండా చూసుకోవాల్సిన నిర్వహణ వ్యవస్థ లేదా? అని ప్రశ్న
- హైకోర్టుల పట్ల స్కూల్ ప్రిన్సిపల్లా వ్యవహరించకూడదనుకుంటున్నాం



6లో

## జీఎస్టీ తగ్గింపు ఎన్నికల డ్రామా



2లో

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో గత 8ఏళ్లుగా ప్రజలను దోచుకుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

- పేదలను దోచుకోవడానికే జీఎస్టీ
- 8ఏళ్లుగా బీజేపీ ప్రజలను దోచుకుంది
- కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది
- ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే వెనక్కి తగ్గిన మోదీ ప్రభుత్వం
- తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం వస్తోంది.. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదే
- మంత్రి పొన్నం ప్రభాకర్

## అంతా ఇంతే!




అదంతా మన సారు నేర్పిందే!

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



వివరాలు-6లో

## నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డ



వివరాలు-2లో

- కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం
- మీరే నా లీడర్లు.. మీరే నా క్యాడర్..మీరే నా బలం,బలగం
- ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది
- అభివృద్ధిలో నల్గొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతా
- ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదే
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

## మరో వెయ్యేళ్ళ పాటు మన వనదేవతల కీర్తి



2లో

- అభివృద్ధి పనులు చేపడుతున్నసీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- మేడారం అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఏ సీఎం కూడా ఇక్కడికి రాలేదు
- ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు
- స్వయంగా సీఎం ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- మేడారం అభివృద్ధి ప్రణాళిక మేడారం బహిరంగ సభలో మంత్రి సీతక్క



"పుస్తకం చదవని మనిషికి, చదవలేని మనిషికి మధ్య తేడా ఏంటి?"
- మార్క్ ట్వెయిన్



"నీ పని నీవు చేసుకో... నీ పేరును ప్రపంచం చెబుతుంది."
- విశ్వనాథ సత్యనారాయణ



"గెలవాలంటే ముందుగా నమ్మకం ఉండాలి."
- పొట్టి శ్రీరాములు

# మేడారం కీర్తి ప్రపంచానికి చాటుతాం

● మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు చేసాం ● సమ్మక్క సారలమ్మ వైభవం తరతరాలకు తెలిసే విధంగా అభివృద్ధి
● కుంభమేళ తరహాలో మేడారం జాతరకు కేంద్రం నిధులు కేటాయించాలి ● వెయ్యేళ్లు శాశ్వతంగా ఉండేలా రాతితో నిర్మాణాలు
సీఎం రేవంత్ రెడ్డి ● ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్ : మేడారం కీర్తి ప్రపంచానికి చాటుతామని, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కు కుంభమేళా తరహాలో జాతీయ హోదా ఇచ్చి మేడారం అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి మేడారం గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల ప్రాంగణం ఆధునీకరణకు రూపొందించిన డిజిటల్ మాస్టర్ ప్లాన్ ను విడుదల చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, పూజారులు సాంప్రదాయ నృత్యాలు, డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సీఎం వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పొరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం కుంభమేళా తరహాలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. మేడారం కీర్తి ప్రపంచానికి చాటాలని, సమ్మక్క- సారలమ్మ వైభవం తరతరాలకు తెలిసే విధంగా అభివృద్ధి జరుగాలన్నారు. సమ్మక్క - సారలమ్మ గద్దెలు రాబోయే వందల సంవత్సరాలకు ఆదర్శంగా నిలవాలని, అందుకే ఈ ప్రాంగణంలో సిమెంట్ కట్టడాలకు బదులు రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపడతామని చెప్పారు. నాడు కాకతీయుల కాలంలో రుద్రదేవుడు కట్టించిన రామప్ప ఆలయం ఎనిమిది వందల సంవత్సరాలైనా నిలిచి ఉన్నట్టు ఇక్కడి నిర్మాణాలు వందల ఏళ్లు నిలవాలని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించామని ఆయన వెల్లడించారు. జనవరి 28 నుండి 31 మధ్య జరిగే మహాజాతర నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మేడారం అభివృద్ధిలో ఆదివాసి సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రణాళికలు ప్రభుత్వం చేస్తోంది కానీ సాంప్రదాయాలు ఆదివాసులవి అని, నిర్మాణం నుంచి సంరక్షణ వరకు ఆదివాసీల భాగస్వామ్యంతోనే కొనసాగిస్తాం అని సీఎం తెలిపారు. పరిశోధకులు, వారసులు, స్థానిక గిరిజన ప్రతినిధులు నిర్మాణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. జాతరను దేశంలోని కుంభమేళాల తరహాలో జాతీయ పండుగగా గుర్తించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తరప్రదేశ్ అయోధ్యకు లభిస్తున్న గుర్తింపు, సహకారం లాగే తెలంగాణ లోని ములుగు అడవుల్లో ఉన్న సమ్మక్క-సారలమ్మ జాతర కూడా దేశ పండుగగా గుర్తింపును పొందాలి అని ఆయన విన్నవించారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క%-%సారలమ్మ జాతరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఆయన సంకల్పంతో ఈ ప్రాంతం శాశ్వతాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలతో మేడారం గద్దెల ప్రాంగణం కొత్త అందచందాలతో అలంకరించబడనుందని, రాబోయే జాతర నాటికి యావత్ దేశం, ప్రపంచం నుంచి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మంత్రులతో పాటు ఎంపీలు బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 68 కిలోల ఎత్తు బంగారం సమర్పించిన సిఎం మేడారం సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్లకు 68 కిలోల ఎత్తు బంగారం(బెల్లం) సమర్పించారు. మేడారంలో సమ్మక్క- సారలమ్మ గద్దెల సమీపంలో సీఎం తన బరువు ఎత్తు బంగారం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.

## జై సమ్మక్క సారలమ్మ తల్లీ..

# మరో వెయ్యేళ్ళ పాటు మన వనదేవతల కీర్తి

● అభివృద్ధి పనులు చేపడుతున్నసీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
● మేడారం అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఏ సీఎం కూడా ఇక్కడికి రాలేదు ● ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు ● స్వయంగా సీఎం ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం ● సమ్మక్క సారలమ్మ తల్లుల త్యాగాలు, భక్తుల విశ్వాసాలకు ● అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళిక మేడారం బహిరంగ సభలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మరో వెయ్యేళ్ళ పాటు మన దేవతల కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క. మేడారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడారు. మేడారం అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఇక్కడికి రాలేదు. ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు చేపట్టేందుకు స్వయంగా రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. సమ్మక్క సారలమ్మ తల్లుల త్యాగాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళిక ను సీఎం గారు ఖరారు చేశారు ఈరోజు నా జన్మ ధన్యమైన రోజు. అధికార హోదాలో మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఆ తల్లులకు మొక్కుకున్న. ఆ తల్లుల దీవెనతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. నాకు మంత్రిగా సేవ చేసే అవకాశం దక్కింది. వెయ్యేళ్ల పాటు మేడారం కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేయాలనుకున్న. కానీ నేను అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ముందుకు వచ్చి మేడారం గుడిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. అడగగానే అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారు. ఇంతకంటే గొప్ప అవకాశము, అదృష్టము మరొకటి ఉండదు. సమ్మక్క సారలమ్మ గుడి బాగుంటే ప్రజలంతా బాగుంటారు. మన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెన సకల జనుల మీద ఉంటుంది. అదే సంకల్పంతో రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ గా ఇక్కడినుంచి పాదయాత్ర మొదలుపెట్టారు. తల్లుల దీవెనలతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి కోసం సీఎం రావడం ఇక్కడి ప్రజల అదృష్టం. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఇక్కడి ప్రజలంతా సహకరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్న అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**ఫలించిన మంత్రి సీతక్క కృషి**

మేడారం అభివృద్ధి ప్రణాళిక కోసం మొదటి నుంచి సీతక్క పట్టు. అభివృద్ధి ప్రణాళికపై పూజారులను ఒప్పించడంలో కీలకపాత్ర. సచివాలయంలో వరుస సమీక్షలు, అన్ని శాఖల మధ్య సమన్వయం తీసుకురావడంలో సీతక్క సక్సెస్ స్వయంగా సీఎం ను మేడారంకు తీసుకురావడంలో సీతక్క సక్సెస్. మేడారం అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించిన మొట్టమొదటి సీఎం రేవంత్ రెడ్డి. ఆదివాసి గిరిజనుల ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి రెండు గంటలకు పైగా మేడారం అభివృద్ధి ప్రణాళిక పై సీఎం సమీక్ష. తల్లుల దర్శనం, పూజారుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం. మేడారం అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామన్న సీఎం హామీ. సమ్మక్క సారలమ్మ పూజారుల అభిప్రాయాలకు పెద్దపీట మేడారం మహా జాతర లోపు యజ్ఞం లా పనులు కొనసాగించాలని సీఎం ఆదేశాలు. దగ్గరుండి పనులు పూర్తి చేసే బాధ్యతలు మంత్రులు పొంగులేటి, సీతక్కకు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి. అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలంతా భాగస్వామ్యం తీసుకోవాలని పిలుపు. సీఎం పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభ. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు. సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదంతోనే రాష్ట్రానికి సీఎం అయ్యానని రేవంత్ రెడ్డి ప్రకటనతో ప్రజల్లో హర్షం రేవంత్ రెడ్డి పర్యటన మేడారం అభివృద్ధి కి నాంది పలికిందన్న స్థానికులు.

# జీఎస్టీ తగ్గింపు ఎన్నికల డ్రామా

● పేదలను దోచుకోవడానికే జీఎస్టీ ● 8ఏళ్లుగా బీజేపీ ప్రజలను దోచుకుంది ● కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది ● జీఎస్టీతో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకుల బిల్డప్ ● శవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జీఎస్టీ వేశారు ● ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే వెనక్కి తగ్గిన మోదీ ప్రభుత్వం ● తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం వస్తోంది.. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదే ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో గత 8ఏళ్లుగా ప్రజలను దోచుకుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం గాంధీ భవన్ మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది. జీఎస్టీ తో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారు. జీఎస్టీ అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మొదటి నుండి చెప్తున్నాం. పేదలను దోచుకోవడానికి జీఎస్టీ తెచ్చారు శవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జీఎస్టీ వేశారు. ఈ ట్యాక్స్ తో ఏదైనా మంచిపని చేశారా..? ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం వస్తోంది. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదే అని పొన్నం పేర్కొన్నారు. తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రి సంజయ్, కిషన్ రెడ్డి లు తెలంగాణకి వస్తున్న నష్టాన్ని ఎలా పుడుస్తారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. కేంద్రం పెద్దన్న పాత్ర పోషించి అండగా ఉండాలి. గుజరాత్ , ఏపీ, బీహార్ లాంటి రాష్ట్రాలను తప్ప..జీఎస్టి తెచ్చి పేదల నడ్డి విరిచింది మీరే... ఇప్పుడు తగ్గించింది మీరే. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా.. ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడి కి అందలేదు. జీఎస్టీ స్లాబుల పేరుతో ప్రతి వస్తువు మీద అదనపు పన్నులు వేసి పేదలు మోయలేని భారాన్ని చేశారు. జీఎస్టీ వచ్చి 8 సంవత్సరాలు అయింది.. 8 సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇన్ని వేల కోట్లు ఆదా అవుతున్నాయని చెబుతున్నారు.. అంటే 8 సంవత్సరాలు మీరు ప్రజల రక్తం పీల్చుకు తిన్నట్టే కదా. మా నాయకుడు రాహుల్ గాంధీ మొదటి నుండి చెబుతున్నారు.. ఇది జీఎస్టి కాదు గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని. ఇది సహేతుకంగా లేదు.. స్లాబులు కాదు రేట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.. కాని కేంద్ర ప్రభుత్వ మాత్రం పెడచెవిన పెట్టింది. మీరు తెచ్చిన జీఎస్టీ లో 18,24 శాతలలో ప్రజలు అధికంగా వినియోగించే వస్తువులు చేర్చారు. పది సంవత్సరాలపాటు జీఎస్టీ రూపంలో దోచుకున్నారు. గడిచిన ఆరు మాసాల కాలంలో 22 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల విశాఖపట్నంలో మాట్లాడారు.. దీనిని బట్టి జీఎస్టీ రూపంలో పిండేసి ఇప్పుడు వెన్నపూసినట్లుగా 5,18 శాతం మాత్రమే పరిమితం చేస్తున్నట్లు చెప్తున్నారు. జీఎస్టీ తో నిత్యవసర వస్తువుల ధరలు డబుల్ అయ్యాయి. 10 రూపాయలు ఉన్న ఉప్పు పాకెట్ 20 రూపాయలు అయింది..60 రూపాయలు ఉన్న కందిపప్పు 160 రూపాయలు అయింది..70 రూపాయలు ఉన్న ఆయిల్ పాకెట్ 160 రూపాయలు అయింది. మీరు వేసిన జీఎస్టీ రొట్టెలు తినే పేదవాడి మీద ఎక్కువ జీఎస్టీ లగ్జరీ వస్తువుల మీద మాత్రం తక్కువ జీఎస్టీ ఉండేది.. ఫైవ్ స్టార్ హోటల్లో ఫుడ్ కి తక్కువ జీఎస్టీ వేస్తే చిన్న హోటల్లో కప్పు టీ కి మాత్రం ఎక్కువ జీఎస్టీ వేసి దోచుకున్నారు. పెట్రోల్ ,డీజిల్ జీఎస్టీ లో చేర్చాలని తద్వారా పన్ను రేటు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని చాలా రాష్ట్రాలు విజ్ఞప్తి చేశాయి.. ఇప్పటి వరకు పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేలేదు.

మీరు శవ పేటికలకు కూడా జీఎస్టీ వేసారు శవాలను దహనం చేసే సమయంలో చెల్లించే సొమ్ముపై జీఎస్టీ తీసేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు మీరు తగ్గించిన జీఎస్టీ ఫలాలు పేదోడి కి ఎంత వరకు అందుతాయో చూడాలి.. నిన్న తగ్గిన జీఎస్టీ అమలులోకి వచ్చిన పాత ధరలే తీసుకున్నట్లు వార్తలు చూసాం. ఇన్ని సంవత్సరాల తరువాత ఎన్నికలు వస్తున్నాయని రియలైజ్ అయి జీఎస్టీ తగ్గిస్తున్నట్లు నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఒక చేతితో ఇచ్చి మరొక చేతితో తీసుకునట్లు ఉంది జీఎస్టీ కౌన్సిల్ ను ప్రజాస్వామ్య బద్దంగా ఏర్పాటు చేయాలి...కేంద్ర ప్రభుత్వం ది పెత్తనం ఉంది. తెలంగాణ రాష్ట్రం కొత్త జీఎస్టి వల్ల ప్రతి సంవత్సరం 7000 కోట్ల రూపాయలు నష్టపోతుంది. రాష్ట్రాలు నష్టపోతున్న దానిని కేంద్ర ప్రభుత్వమే భరించాలి..జీఎస్టీ తగ్గించి కేంద్ర ప్రభుత్వం మీ చావు మీరు చావండి అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. సంక్షేమం మొత్తం రాష్ట్రాల మీద రుద్దుతున్నారు.. కేంద్ర ప్రభుత్వ మాత్రం సెస్ ల పేరుతో దండుకుంటున్నారు. జీఎస్టీ తీసుకొచ్చినప్పుడు 10 సంవత్సరాల పాటు రాష్ట్రాల నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది అని చెప్పారు.. కానీ పూర్తిస్థాయిలో భర్తీ చేయలేదు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నష్టపోతున్న 7 వేల కోట్ల రూపాయల పై మాకు ఎంత ఇస్తారు ప్రామిస్ చేయాలి.

రాష్ట్రాలు నష్టపోతున్న దానిపై తెలంగాణలోని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి ,బండి సంజయ్ లు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడించాలి..మీరు కేంద్రం నుండి స్పష్టత ఇవ్వాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

**బతుకమ్మ వేడుకలో మంత్రి పొన్నం**

గాంధీ భవన్ లో టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలోగల్ఫ్ సంక్షేమ బతుకమ్మ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, వెన్నెల గద్దర్,కాల్వ సుజాత, భవాని రెడ్డి, ఎన్నారై సెల్ వినోద్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ చెన్నమనేని శ్రీనివాస రావు , మహిళా కాంగ్రెస్ నేతలు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పూలతో పూజించే వేడుకగా జరుపుకునే పండుగ బతుకమ్మ. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతి నిధులు లేరు మన పార్టీ కార్యకర్తలు అన్ని ఏర్పాట్లు చేసుకునే విధంగా పీసీసీ ఆదేశాలు ఇవ్వాలి. తెలంగాణ టూరిజం సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రోజోక ప్రాంతంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం. ఈసారి గిన్నిస్ బుక్ రికార్డ్ ఎక్కెల ప్రభుత్వం బతుకమ్మ వేడుకలు జరుపుతుంది. అందరూ కుటుంబంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి. బతుకమ్మ పండుగ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని ఏర్పాట్లు చేస్తుంది అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డ

● కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం ● మీరే నా లీడర్లు..మీరే నా క్యాడర్..మీరే నా బలం,బలగం ● ఏ సమయంలోనైనా తోడుగా నా వెన్నంటే ఉంటూ 30 ఏళ్లుగా నన్ను అక్కున చేరుకున్నారు.. ● ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది ● అభివృద్ధిలో నల్గొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతా ● ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదే ● ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం నాడు నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక ఎంఎన్ఆర్ గార్డెన్ లో విస్తృత సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో, ప్రజా చైతన్యంతో ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ,పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు ప్రతి వర్గానికీ అండగా నిలుస్తుందని గుర్తు చేస్తూ, భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డ అని,కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలమని మంత్రి పేర్కొన్నారు. "మీరే నా లీడర్లు..మీరే నా క్యాడర్..మీరే నా బలం,బలగం" అని, "ఏ సమయంలోనైనా తోడుగా నా వెన్నంటే ఉంటూ 30 ఏళుగా నన్ను అక్కున చేరుకున్నారు..ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిది." అంటూ ముఖ్యనాయకుల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. అభివృద్ధిలో నల్గొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని,ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదేనని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తానని..విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయని,9నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో లా ఫార్మసీ కోర్సులు అందుబాటులోకి తెచ్చామని అన్నారు.ఎస్ఎల్బీసీ సొరంగం నూతన టెక్నాలజీతో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. డిండి,బ్రాహ్మణ వెల్లెంల పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామన్నారు. కెనాల్ లైనింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామని,చెరువులు నింపి రైతాంగానికి బాసటగా నిలుస్తామని అన్నారు.రోడ్లు,కాలువలు,కాలేజీలు, హాస్పిటల్స్,ప్రాజెక్టులు ఏది చూసినా నల్లగొండ మోడల్ అనేలా చేస్తానని మాటిస్తున్నానని అన్నారు. అన్ని స్థానాలు గెలిపించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని మీ ఏ గిఫ్ట్ కావాలో నాకు వదిలేయండి అని మంత్రి భరోసా కల్పించారు.బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయిందని,అది మునిగిపోయే నావా..నేను ఎప్పుడో చెప్పానన్నారు. కవిత బిఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని చెప్తుందని.వారి అవినీతికి అంతేలేదని,కాళేశ్వరం,ధరణి పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. నల్గొండ జిల్లాలో ఓ లిల్లీపుట్ ఉన్నాడనీ..ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే..ఇక మళ్ళీ గెలవడు అని,విద్యా శాఖ మంత్రిగా ఉండి ఏనాడు యూనివర్సిటీలో అడుగుపెట్టిన దాఖలాలు లేవని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు, ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతున్నామని, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహ జ్యోతి ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు. లక్షల కోట్లు అప్పు మన మీద పెట్టిన,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాడుగులపల్లి మాజీ జెడ్పిటిసి సైదులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెల్లువలా సంస్థల పెట్టుబడులు

● మామిడి, నారింజ పండ్ల సాగు రైతులకు భారీ ప్రోత్సాహం
● 3,745 కోట్ల పెట్టుబడి, 1,518 మందికి ఉపాధి కల్పించే లక్ష్యం
● ఆ మూడు కంపెనీలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం
● ఇండస్ట్రియల్ ప్రమోషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారీగా పెట్టుబడులు పెడుతూ యువతకు ఉపాధి, వివిధ రకాల పండ్లు సాగు చేసే రైతులకు ప్రోత్సాహం కలిగించే పద్ధతుల్లో బహుళ జాతి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెల్లువలా కదిలి వస్తున్నాయని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయని డిప్యూటీ సీఎం, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని విధాల ఆసక్తి చూపుతున్నజేఎస్డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ మహేశ్వరంలో కొత్త యూనిట్ ప్రారంభించడానికి, తోషిబా ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, గ్యాస్ ఇన్సులేటివ్ స్విచ్ గేర్ మరియు బుషింగ్స్ పరిశ్రమ ఏర్పాటుకు, హిందుస్థాన్ కోకా కోలా బేవరేజెస్ కంపెనీ ఏర్పాటుకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఈ మూడు భారీ కంపెనీల ఏర్పాటు ద్వారా 3,745 కోట్ల రూపాయల పెట్టుబడులు, 1,518 మంది యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రుల బృందం తెలిపింది.సుమారు 2,398 కోట్లతో ఏర్పాటు చేస్తున్న కోకా కోలా బేవరేజెస్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా 600 మందికి ఉపాధి లభిస్తుందని, 785 కోట్లతో రూపాయల పెట్టుబడితో వస్తున్న జేఎస్డబ్ల్యూ కంపెనీ ద్వారా 364 మందికి ఉపాధి లభిస్తుందని, 562 కోట్ల రూపాయల పెట్టుబడి తో వస్తున్న తోషిబా కంపెనీ ద్వారా 554 మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రులకు వివరించారు.కోకా కోలా వంటి కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో మామిడి, నారింజ సాగు చేసే రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బేవరేజెస్ పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యాన పంటల ఉత్పత్తులు ఆయా కంపెనీలకు అవసరం అవుతాయని, తద్వారా రాష్ట్రంలో మామిడి, నారింజ వంటి పంటలు సాగు ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడి రాష్ట్ర రైతులకు గణనీయంగా ఆదాయం సమకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. దావోస్ తో పాటు వివిధ దేశాల నుంచి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన వివిధ కంపెనీలు జరిగిన mouలు, విధి విధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు సమీక్షించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ,ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్,పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి , కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆయుధాలు వదిలేస్తాం' - 'పోరాటం కొనసాగించే తీరుతాం'

● మావోయిస్టుల్లో వినిపిస్తున్న భిన్నాభిప్రాయాలు
● తాజా ఎన్కౌంటర్లో ఒకేసారి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి
● వరుస మరణాలతో ఆరుకు చేరిన పార్టీ కేంద్ర కమిటీలో తెలుగు సభ్యుల సంఖ్య



హైదరాబాద్ : వరుస నష్టాలతో కునారిల్లుతున్న మావోయిస్టు పార్టీకి ఛత్తీస్గఢ్లో జరిగిన తాజా ఎన్కౌంటర్ రూపంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఒకేసారి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి చెందడంతో ఆ పార్టీ మనుగడే అగమ్యగోచరంగా మారింది. ఈ సంవత్సరం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ కేశవరావుతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, గణేష్లు ఎన్కౌంటర్లలో మరణించిన విషయం తెలిసిందే. ఇలా వరుస మరణాలతో పార్టీ కంద్ర కమిటీలో తెలుగు సభ్యుల సంఖ్య ఆరుకు పడిపోయింది. పైగా వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మరణించడంతో వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాల డిమాండ్ : ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్లో కేంద్ర కమిటీ సభ్యులైన కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మృతి చెందారు. ఈ సంవత్సరంలో ఇదివరకే 248 మంది మావోయిస్టులు వివిధ ఎన్కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. వరుస ఎన్కౌంటర్ల కారణంగా మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు పదే పదే కేంద్రాన్ని కోరుతున్నాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా కనిపించడంలేదు. మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు : మరోపక్క ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిసటుల్లోనూ భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో సోను ఎలియాస్ అభయ్ ఎలియాస్ మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ప్రకటన విడుదల చేయగా దాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో మరో ప్రకటన వచ్చింది. ద్రోహం చేయడం తమ విధానం కాదు : ఈ రెండింటిపై చర్చ జరుగుతుండగానే అభయ్, వికల్ప్ పేరుతో సోమవారం మరో ప్రకటన విడుదలైంది. కేంద్ర కమిటీ సభ్యులైన అభయ్ పేరుతో దేవ్జీ, వికల్ప్ పేరుతో హిడ్మా ఈ నెల 20న ఈ లేఖ రాశారు. ఆయుధాలను అప్పగించి ప్రజల ప్రయోజనాలకు ద్రోహం చేయడం తమ విధానం కాదని, ప్రజాయుద్ధాన్ని కొనసాగించి తీరుతామని అందులో పేర్కొన్నారు. పోరాటం కొనసాగించే తీరుతాం : ఇటీవల సోను విడుదల చేసిన ప్రకటనను కేంద్ర కమిటీ, దండకారణ్యం ప్రత్యేక జోనల్ కమిటీ, పొలిట్బ్యూరో తిరస్కరిస్తున్నట్లు తాజా ప్రకటనలో పేర్కొంది. మారిన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పోరాటం కొనసాగించే తీరుతామని, మరణించిన పార్టీ కార్యదర్శి నంబాళ కేశవరావు ఎలియాస్ బసవరాజు శాంతి చర్చల కోసం చేసిన ప్రయత్నంలో భాగమే ఆయుధాల అప్పగింత అని సోను ప్రకటించడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఈ ప్రకటనలో వివరించారు. అంతిమ విజయం ప్రజలదే : అయితే ఆయుధాల అప్పగింతకు సంబంధించి సోను విడుదల చేసిన ప్రకటనలోని ప్రతి అంశాన్నీ తాజా ప్రకటనలో ఖండించడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో అభయ్ పేరుతో ప్రకటనలు ఇచ్చే అధికారం సోనుకు లేదన్నారు. అయితే, శాంతి చర్చలకు మాత్రం ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నామని, ఉద్యమంలో వెనుకంజ, ఓటములు తాత్కాలికమేనని, అంతిమ విజయం ప్రజలదే అని ప్రకటనలో పేర్కొన్నారు.

# బెజవాడ అమ్మవారిని దర్శించుకున్న

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

### దర్శన ఏర్పాట్లపై కలెక్టర్‌కు ప్రశంసలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా శరన్నవరాత్రుల్లో రెండవ రోజు మంగళవారం విజయవాడ శ్రీ గాయత్రి మాతను తెలంగాణ రాష్ట్ర మెదక్ లోక్ సభ సభ్యులు రఘునందన్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. వస్తు, సేవల పన్ను( జీఎస్టీ ) రేటును తగ్గించడం వల్ల పండుగ ఆనందం రెట్టింపు అయిందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దేశ ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. జీఎస్టీ కోసం ప్రధాని నరేంద్ర మోదీ విశేష కృషి చేశారని, అమ్మవారి ఆశీస్సుల తో ప్రధాని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



"మనుషులు మారిపోవచ్చు... కానీ మనం మారకూడదు!"
- రమణయ్య



"పరిస్థితులు ఎలా ఉన్నా, మనిషి స్థైర్యాన్ని కోల్పోవద్దు."
- కాళోజీ నారాయణరావు



"చిన్నతనాన్ని తలచుకుని చిన్నవాడివి అవద్దు."
- గోరటి వెంకన్న

# తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 % వాటా కావాలి

## కేడబ్ల్యూడీటీ ముందు వాదనలు

- మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కృష్ణా ట్రైబ్యునల్లో తెలంగాణ తుది వాదనలు
- కృష్ణా - గోదావరి జలాల్లో హక్కుల కోసం రాజీలేని పోరాటం
- అల్మట్టి ఎత్తు పెంపు అంశంపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్- ముందు తెలంగాణ వాదనలు వినిపిస్తోందని, మొత్తం 1050 టీఎంసీలలో దాదాపు 70% అంటే 763 టీఎంసీలను తెలంగాణకు కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లయిస్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 23న ఢిల్లీలో మళ్లీ ప్రారంభమైన కృష్ణ ట్రైబ్యునల్ విచారణల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసు చివరి దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుండి తెలంగాణ తుది వాదనలు వినిపిస్తున్నదని ఉత్తమ్ చెప్పారు. ఈ విచారణలు సెక్షన్-3 రిఫరెన్స్ కింద జరుగుతున్నాయని, అన్ని పిటిషన్ల పూర్తయ్యాయని గత కొన్ని నెలలుగా సీనియర్ అడ్వకేట్ ఎస్. వైద్యనాథన్ తెలంగాణ తరపున వాదనలు వినిపిస్తున్నారని, ఆయనకు మూడు రోజుల సమయం కేటాయించబడిందని తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ ముందు స్వయంగా నీటి పారుదల శాఖ మంత్రి హాజరుకావడం బహుశా దేశంలో ఇదే మొదటి సారి అయి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో సీరియస్గా తీసుకుంతుందో అర్థం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గత కేటాయింపులను వివరించిన ఉత్తమ్, కేడబ్ల్యూడీటీ - అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశు కు 1005 టీఎంసీలు కేటాయించిందని గుర్తు చేశారు. వీటిలో 811 టీఎంసీలు 75% డిపెండబిలిటీ ఆధారంగా, 49 టీఎంసీలు 65% డిపెండబిలిటీ ఆధారంగా, 145 టీఎంసీలు సగటు ప్రవాహాల ఆధారంగా కేటాయించబడ్డాయి. అదనంగా గోదావరి డైవర్షన్ ద్వారా 45 టీఎంసీలు ఇచ్చారు. మొత్తంగా 1050 టీఎంసీలు కేటాయించబడ్డాయి. సగటు ప్రవాహాల కంటే ఎక్కువగా వచ్చే నీటిని వినియోగించుకోవచ్చని కూడా స్వేచ్ఛ ఇచ్చారు. 2014లో తెలంగాణ వేరుగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్తగా బేసిన్ పారామీటర్ల ఆధారంగా వాటాను కోరుతోందని ఉత్తమ్ తెలిపారు, తెలంగాణ డిమాండ్ శాస్త్రీయమైనది, అంతర్జాతీయంగా అంగీకరించబడిన పారామీటర్ల మీద ఆధారపడి ఉందని. క్యాచ్మెంట్ ఏరియా, బేసిన్లోని జనాభా, కరవు ప్రాంతం విస్తీర్ణం, సాగు భూములు వంటి అంశాల ఆధారంగా లెక్కలు వేసి 75% డిపెండబుల్ వాటర్లో 555 టీఎంసీలు, 65% డిపెండబుల్ వాటర్లో 43 టీఎంసీలు, సగటు ప్రవాహాల నుండి 120 టీఎంసీలు, గోదావరి డైవర్షన్ నుండి మొత్తం 45 టీఎంసీలు తెలంగాణకు రావాలని కోరుతున్నారు. మొత్తంగా ఇది 763 టీఎంసీలుగా అవుతుంది. సగటు ప్రవాహాలపై మిగిలిన అదనపు నీటిని వినియోగించే స్వేచ్ఛ కూడా తెలంగాణదేనని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించబడిన 811 టీఎంసీల్లో పెద్ద భాగాన్ని బేసిన్ వెలుపలికి మళ్లించిందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఇలాంటివి ఆపాలని, బదులుగా ప్రత్యామ్నాయ వనరులను వినియోగించాలని ట్రైబ్యునల్ ముందు తెలంగాణ విన్నవించుకుందని అన్నారు. "అలా మిగిలిన నీటిని ప్రాంతాలలో వాడుకోవాలి. సగటు ప్రవాహాలపై మిగిలిన మొత్తం నీటిని వినియోగించే హక్కు తెలంగాణకే ఉందని, దీన్ని ట్రైబ్యునల్ ముందు బలంగా వాదిస్తామని అన్నారు. ఇది కేవలం ఒక డిమాండ్ మాత్రమే కాకుండా, దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిచేసే చర్య అని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 299 టీఎంసీలను తెలంగాణకే కేటాయిస్తూ, 512 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్కు ఇచ్చిన ఒప్పందానికి అంగీకరించడం రైతులకూ, కరవు ప్రాంతాలకూ మోసం చేశారని ఉత్తమ్ అన్నారు.

"దాదాపు పది సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని అంగీకరించింది. అందుకే ఇప్పుడు ఆ ఫైలును మళ్లీ తెరిచి మొదటి నుంచి వాదనలు వినిపిస్తున్నాం. 299 టీఎంసీలు అంగీకరించిన గత ఒప్పందం, మేం కోరుతున్న 763 టీఎంసీల మధ్య వ్యత్యాసమే ఈ అన్యాయానికి నిదర్శనం," అని అన్నారు. జలశక్తి మంత్రిత్వశాఖలో కూడా ఆ ఒప్పందం నమోదైనప్పటికీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా తిరస్కరించిందని చెప్పారు. పొరుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా తెలంగాణ రాజీపడబోదని అన్నారు. "కర్ణాటకలో కాంగ్రెస్ ఉన్నా, ఆంధ్రప్రదేశ్లో టిడిపి ఉన్నా, మహారాష్ట్రలో



బిజెపి ఉన్నా, తెలంగాణ తన హక్కుల కోసం కఠినంగా పోరాడుతుంది. ఒక్క చుక్క నీళ్లను కూడా వదులుకోదు," అని ధీమా వ్యక్తం చేశారు. అల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచే కర్ణాటక యోచనను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.
అలాంటి నిర్ణయం తెలంగాణకు నేరుగా నష్టం చేస్తుందని హెచ్చరించారు. దీనిని అడ్డుకోవడానికి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తామని అన్నారు. "మా ప్రభుత్వ అభిప్రాయం చాలా స్పష్టంగా ఉంది. తెలంగాణ వాటా తగ్గించే చర్య ఏదీ అనుమతించం. అల్మట్టి ఎత్తు పెంపు అనుమతించకుండా సుప్రీంకోర్టులో పోరాడతాం," అని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత సీరియస్గా తీసుకున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కేసుపై సమీక్ష సమావేశం నిర్వహించి, పూర్తి స్థాయి వాదనలు వినిపించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఉత్తమ్ తెలిపారు. "ఇది కేవలం న్యాయ పోరాటం మాత్రమే కాదు, రైతుల జీవనాధారానికి, కరవు ప్రాంతాల భవిష్యత్తుకు సంబంధించినది," అని అన్నారు. ట్రైబ్యునల్ న్యాయమూర్తి బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని విచారణలో తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "మేము మా వాదనలను అన్ని ఆధారాలతో సమర్పించాం.
ఈ సారి తెలంగాణకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది," అని ఉత్తమ్ అన్నారు. ప్రజలకు హామీ ఇస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గదని ఆయన చెప్పారు. "డిపెండబుల్ ఫ్లోస్ అయినా, సగటు ప్రవాహాలు అయినా, అదనపు నీరు అయినా, గోదావరి డైవర్షన్లు అయినాతెలంగాణల తన హక్కు కోసం పోరాడుతుంది. చారిత్రక అన్యాయం ఇకపై కొనసాగదు. తెలంగాణ తన హక్కు దక్కించుకుంటుంది," అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# ఫుట్బాల్ క్రీడాకారిణిని

### అభినందించిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాడు అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారుణి అవార్డు సౌమ్య అందుకున్నారు. ఫుట్ బాల్ లో విశిష్ట ప్రతిభను చూపిస్తున్న సౌమ్యను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మోహమ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులతో బతుకమ్మ వేడుక

- మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్లో
- హాజరైన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో సింగరేణి మహిళా కార్మికులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సింగరేణి గ్రాస్ లాభాలపై బోనస్ ప్రకటించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష నష్టం జరిగిందన్నారు. సింగరేణిని నష్టాల బాట పట్టించి దివాళా తీయించే కుట్ర జరుగుతోందని కవిత ఆరోపించారు. సంస్థకు ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 42 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. సింగరేణి విషయంలో ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహం. సింగరేణి అంటే నాకెంత ప్రాణమో మీకు తెలుసు. తెలంగాణ రాకముందు నుంచి సింగరేణి కార్మికుల కోసం పోరాడుతున్నా. మనకు కరువులో అన్నం పెట్టింది సింగరేణి. ఆంధ్ర పాలనలో మనకు ఉద్యోగాలంటే సింగరేణి ద్వారా వచ్చినవే. తెలంగాణ వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ సాధించుకున్నాం. సింగరేణి సంస్థకు ఈ ప్రభుత్వం రూ. 42 వేల కోట్ల బకాయిలు పెట్టింది. సింగరేణిలో గనులను తెరవాల్సి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవటం లేదు. కానీ కర్ణాటక లో ఒక గని, మరోచోట రాగి గనిని తీసుకున్నారు. వాటిని తవ్వేందుకు డబ్బులు లేవంటూ ఎల్ఐసీని రూ. 3 వేల కోట్లు అప్పు అడుగుతున్నారు. అంటే పద్ధతి ప్రకారం సంస్థను దివాళా తీయించే కుట్ర చేస్తున్నారు. సింగరేణి కి ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి తగ్గించుకోవాలి. అప్పుడు అన్ని పనులు చేసే అవకాశం ఉంటుంది. కార్మికులకు లాభాల్లో వాటా అంటూ సీఎం బిచ్చం వేశారా? లాభాల్లో అభివృద్ధి పనుల వాటా తీసేసి మిగిలిన దానిలో వాటా ఇవ్వటమేమిటీ? మొత్తం గ్రాస్ లాభాల మీద కార్మికులకు బోనస్ ఇవ్వాలి. ముఖ్యమంత్రి చర్య కారణంగా ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల నష్టం జరుగుతోంది. సింగరేణిలో చాలా గనులను తెరవాల్సి ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏటా 5 గనులు తెరవాలని నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి ఉన్న గనులను తెరవాల్సి ఉంది. సింగరేణి విషయంలో రాజకీయం జోక్యం ఉండొద్దని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్ నాయకులే గెలిచారు. కార్మికులకు మంచి చేయకపోగా...రౌడీయిజం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇలాగే చేస్తే కాంగ్రెస్ మళ్లీ గెలవదు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కచ్చితంగా బుద్ధి చెబుతారు. జాగృతి భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నది సింగరేణి కార్మికులు నిర్ణయించాలి. నా ఒక్కరి కోసం ఏ నిర్ణయం తీసుకోను. అందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కవిత తెలిపారు.

# రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య వైఖరి పై హరీశ్ ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించక పోవడం పట్ల బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య వైఖరి పై ఆయన ధ్వజం ఎత్తారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో పలువురు రేషన్ డీలర్లు గోడు వెళ్ల బోసుకోగా ఆయన స్పందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్డీలర్లకు.. కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్ ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచినం. ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ గారు నిర్ణయం తీసుకున్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్ ను, 1400 రూపాయలకు పెంచినం. 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపినం. కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్షిప్ మంజూరు చేసినం. రేషన్ డీలర్షిప్ వయో పరిమితిని 40 నుంచి 50ఏళ్లకు పెంచినం.
కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామిని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నది. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 5వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు అన్నారు.

# మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలి

- సమ్మక్క- సారక్క అమ్మవార్ల పై ప్రమాణం చేసి మాట తప్పారు మాటల్లోనే ప్రజా పాలన
- చేతల్లో రాజరికపు పాలన నడుస్తోంది
- బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్, రెడ్కో మాజీ ఛైర్మన్ సతీష్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని మేడారం వెళ్లారని బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్, రెడ్కో మాజీ ఛైర్మన్ సతీష్ రెడ్డి విమర్శించారు. ఆ అమ్మవార్లను అవమానించిన వ్యక్తి.. ఎలా వారి ఆలయానికి వెళ్లారన్నారు. మంగళవారం తెలంగాణ భవన్లో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వై. సతీష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పదవికి సీతక్క రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో మేడారం అమ్మవార్లపైరేవంత్ రెడ్డి ఒట్టు పెట్టారు. భూమి బద్దలైనా... అటు ఉన్న సూర్యుడు ఇటువైపు ఉదయించినా.. సమ్మక్క ఆలయం సాక్షిగా రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రమాణంచేశారు. రామప్ప ఆలయం మీదకూడా ప్రమాణం చేశారు. కానీ రెండేళ్లు కావొస్తున్న ఇచ్చిన హామీలేవి అమలు కాలేదు. సమ్మక్క సారలమ్మలు వెలసిన గ్రామంలో, రామప్ప ఆలయం ఉన్న గ్రామంలో.. జిల్లాలో కూడా రుణమాఫీ కాలేదు. సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీలు అమలు కాలేదు. ప్రత్యేకంగా మేడారం, రామప్ప ఆలయాలపై ఒట్టుపెట్టి.. రుణమాఫీ చేస్తానని ఆనాడు పెద్ద పెద్ద మాటలు చెప్పారు. ఇవేవో రాజకీయ విమర్శలు కాదు. ఓ స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో వెల్లడైన విషయాలు. పది రోజుల పాటు వారు చేసిన సర్వేలో సంచలన విషయాలు బయటపడ్డాయి. మంత్రి సీతక్క సొంతూరుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా రుణమాఫీతో పాటు సర్కారు హామీలు అందలేదు. రామయ్యపల్లె, కొత్తూర్, పొట్లాపూర్ బరిగెనలోనిపల్లిలో సర్వే చేస్తే సర్కారు బండారం మొత్తం బయటపడింది. పొట్లాపూర్ లో 109 మందికి వ్యవసాయ రుణాలు ఉంటే.. అందులో 51 మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది. కొత్తూర్ లో 122 మంది రైతులు ఉంటే.. ఏడుగురికి రుణమాఫీ జరిగింది. రాయమ్యపల్లిలో 80 మందికి లోన్లు ఉంటే 26 మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది. బరిగెనలోనిపల్లిలో కూడా సగం కంటే తక్కువ మందికే రుణమాఫీ అయ్యింది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి కూడా సరిగా అమలు కాలేదు. అలాంటప్పుడు ఏ ముఖం పెట్టుకుని రేవంత్ రెడ్డి మేడారం వచ్చారు. అమ్మవార్లపై ఒట్టుపెట్టి మాట తప్పి మోసం చేశారు. రాష్ట్ర ప్రజలనే కాదు.. వన దేవతలను మోసం చేసిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి రికార్డుల్లోకెక్కాడు. ఇలా అమ్మవార్లను మోసం చేసినందుకే కావొచ్చు.. గతేదాది ఆ అమ్మవార్లు ఆగ్రహించారు. వారి ఆగ్రహానికి వందల ఎకరాల్లో చెట్లు నేలమల్లమయ్యాయి. అమ్మవార్లు తమ కోపాన్ని గ్రామాలపై చూపించి ఉంటే ఎంత ప్రాణ నష్టంజరిగి ఉండేది. దీనికంతటికి కారణం రేవంత్ రెడ్డే. ఆనాడు అమ్మవార్లపై, రామప్పలోని శివుడిపై ఒట్లు పెట్టి మాట తప్పినందుకే ఇంత విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఏకంగా ఆయన అక్కడి వెళ్లారు ఇప్పుడు ఇంకెంత విధ్వంసం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు. తన మీద ఒట్టు పెట్టి మాట తప్పిన వాడిని తన గుడిలోకి ఎలా రానిచ్చారని ఆ అమ్మవార్లు గ్రామాలపై తమ కోపం చూపిస్తుందేమోనని అంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. కాబట్టి రేవంత్ రెడ్డి మొదట సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల పాదాలపై, రామప్పలోని శివుడి పాదాలపై పడి తనను క్షమించమని కోరాలి. చేసిన తప్పుకు పొర్లు దండాలతో పాప పరిహారం చేసుకోవాలి. తాను చేసిన తప్పుకు ప్రజలను, అడవిలోని ప్రాణులను ఇబ్బంది పెట్టొద్దని దేవుళ్లను క్షమాపణ వేడాలి. అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తేనే ప్రభుత్వం ఉంటుందని, రాష్ట్రంలో స్థానికసంస్థల గడువు ముగిసినా ఎన్నికలు పెట్టలేదని ఆరోపించారు. అడవిబిడ్డ సీతక్క పంచాయతీ రాజ్ శాఖామంత్రిగా ఉన్నారు. 20నెలలు నుంచి ఎన్నికలు పెట్టలేని అసమర్ధ స్థితిలో సీతక్క ఉన్నారన్నారు. ఎంపిటీసీ,జెడ్పిటిసి పదవీకాలం ముగిసిందని, ఎన్నికలు పెట్టకుండా రేవంత్ రెడ్డి సామంతరాజులను నియమిస్తారా అని క్యామ మల్లేష్ ప్రశ్నించారు. ప్రభుత్వంలో అసమర్థ మంత్రులుగా ఉండి ఏం చేస్తారు...? గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మంత్రులు,ఎమ్మెల్యేలు దోచుకోవడం,దాచుకోవడానికి పరిమితం అయ్యారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లకు ప్రోటోకాల్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు. తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్ లో సీనియర్ మంత్రి అని, నలుగురు ముఖ్యమంత్రుల దగ్గర మంత్రిగా తుమ్మల వున్నారని గుర్తు చేశారు. ఈ తుమ్మల నాగేశ్వరరావు ఒక్క బీజేపీలోనే చేరలేదన్నారు. సహకార సంఘాలకు ఆరు నెలల పదవీకాలం పొడిగించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో ఛైర్మన్ ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావుకు మేము సలహాలు ఇచ్చే స్థితిలో లేము. హైకోర్టుకు వెళ్తే పాతవారిని చైర్మన్లుగా కినసాగించాలని తీర్పు ఇచ్చింది నిజంగా మీరు మొగోళ్ళు అయితే ఎన్నికలు పెట్టండి అని డిమాండ్ చేశారు. క్యాబినెట్ లో ఉన్న కొంతమంది మంత్రులు నాకు తెలియదు . సర్పంచుల్లో 51.5 శాతం బీసీలు వున్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభిస్తుంది

- ఎన్నికలకు సిద్ధంగా ఉండండి బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- పల్లెల్లో గులాబీల జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడించాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో ప్రజలకు వివరించాలని సూచించారు.

# పెండింగ్ రిజర్వాయర్లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి

### మేడిగడ్డకు మరమ్మత్తులు మొదలు పెట్టి అందుబాటులోకి తేవాలి బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెండింగ్ రిజర్వాయర్లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్ మాట్లాడుతూ సమ్మక్క సారక్క బ్యారేజ్ కు అనుమతులు సాధించినట్టు మంత్రి ఉత్తమ్ చెప్పుకుంటున్నారని, ఛత్తీస్ ఘడ్ తో యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. సమ్మక్క బ్యారేజ్ కు కొత్తగా అనుమతులు సాధించినట్టు డబ్బా కొట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. .2001 లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి అప్పట్లో చంద్రబాబు దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారన్నారు. సుమారు రూ. 811 కోట్ల అంచనా వ్యయం తో అప్పట్లో దేవాదులకు జీవో జారీ చేశారన్నారు. 2009 లో గానీ ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. 15 వేల కోట్ల నుంచి 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఆ ప్రాజెక్టు నుంచి సరి పడా నీళ్లు తేలేక పోయారన్నారు. ఈ ప్రాజెక్టు ఇన్ టెక్ వెల్ కూడా సరిగ్గా ఏర్పాటు చేయలేదన్నారు. సుమారు 170 రోజులు నీళ్లు తోడాల్సిఉండగా 110 రోజులు కూడా దేవాదులతో నీళ్లు రాలేదన్నారు. సుమారు 37 టీఎంసీ ల నీళ్లు కూడా కాంగ్రెస్ హయం లో తోడలేదన్నారు. .ఫుట్ వాల్ కూడా సరిగా పెట్టకుండా దేవాదుల డిజైన్ చేశా రని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించకుండా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును సరిదిద్దారని బీ. వినోద్ కుమార్ అన్నారు.
దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యం తో సమ్మక్క సారక్క బ్యారేజ్ ను కేసీఆర్ నిర్మించారని , సమ్మక్క బ్యారేజ్ కు ఛత్తీస్ ఘడ్ అభ్యంతరాలతో సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వలేదన్నారు. 2023 ఎన్నికల సందర్భంగా ఛత్తిస్ ఘడ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి కేసీఆర్ కు అనుమతులు దక్కకుండా చేశారని ఆరోపించారు. అపుడు ఛత్తీస్ ఘడ్ సంతకం చేసిన ఒప్పంద పత్రాన్ని ఉత్తమ్ తీసుకొచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. దేవాదుల నుంచి నీళ్లు తెచ్చి నిల్వ చేసుకునేందుకు పది రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కేసీఆర్ దే నన్నారు. 50 ఎకరాల పై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలన్నారు. తుమ్మిడి హట్టి దగ్గర బ్యారేజ్ పై మహారాష్ట్ర తో చర్చలు జరుపుతామని రేవంత్ రెడ్డి అంటున్నారు . 152 మీటర్ల కు తక్కువగా బ్యారేజ్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోకూడదని డిమాండ్ చేస్తున్నామన్నారు.
దేవాదుల పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రాజెక్టు పూర్తి ఆయకట్టు కు నీళ్లు ఇవ్వాలన్నారు. వర్ష కాలం అక్టోబర్ లో ముగుస్తుందని, మేడిగడ్డ కు మరమ్మత్తులు మొదలు పెట్టి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సీజన్ లో లక్షలాది క్యూసెక్కుల నీళ్లు పారినా మేడిగడ్డ పిల్లర్లు ఒక్క మిల్లి మీటర్ కూడా చెక్కు చెదరలేదన్నారు. కేసీఆర్ మీద దుష్ప్రచారం చేయడం మానేసి ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ రావు ,మాజీ ఎమ్మెల్యేలు డి .వినయ్ భాస్కర్ ,డాక్టర్ మెతుకు ఆనంద్ ,బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# అమెరికాలో జరిగే తాల్ హెల్త్ఫెస్ట్ 2025'కు కేటీఆర్కు ఆహ్వానం

### కేటీఆర్ని స్వయంగా కలిసి ఆహ్వానం అందించిన తాల్ హాస్పిటల్స్ సీఈఓ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ సాయి గుండవెల్లి హైదరాబాద్లో కేటీఆర్కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ సాయి గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24, 2025న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో లో ఈ 'హెల్త్ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు మరియు మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో టెక్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి మరియు ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. లిహెల్త్ఫెస్ట్ 2025'లిలో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ వారి కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
టెండరు ప్రకటన
నిట్ నెం.E1/NIT/MCG/2025-26, తేది: 23-09-2025
క్రమ సంఖ్య: 1. వివరణ: GPM (03) లో కొన్ని పనులు చేపట్టుట. అంచనా వ్యయం: రూ. 15.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం: 23-09-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ మరియు సమయం: 26-09-2025 మ॥ 3.00 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ఫారం అనగా https://tender.telangana.gov.in లేదా గుండ్లపోచంపల్లి మునిసిపల్ కార్యాలయము నందు సంప్రదించవచ్చును
సం/- కమీషనర్, గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ
DIPR.RO.No.8533-PP/CL/Advt/1/2025-26 , Dt:23-09-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, ఎల్.బి.నగర్ జోన్
సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.10/CTO/LBNZ/GHMC/2025-26, తేది: 22-09-2025
పని పేరు: LB నగర్ జోన్, GHMC లోని వివిధ సర్కిల్లలో 2025-26 సంవత్సరానికి దుర్గామాత విగ్రహాల నిర్వహణ మరియు నిమజ్జనం కోసం వాహనాలు మరియు యంత్రాలు సహా మ్యాన్ పవర్తో పాటు క్రేన్లు (మొబైల్ & స్టాటిక్) నిమజ్జనం చేయడం. వ్యయం (రూ. లక్షలలో) : 12.70 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం : 23-09-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ మరియు సమయం: 26-09-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: CTO, LBNZ, GHMC జోనల్ ఆఫీస్, గడ్డిఅన్నారం, హైదరకాబాద్, సెల్: 7995009122. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- SE(M) & CTO, L.B. నగర్ జోన్, GHMC
DIPR.RO.No.8478-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-09-2025

సూర్య
హైదరాబాద్
బుధవారం
24 సెప్టెంబర్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# భారత్-మొరాకో రక్షణ మైత్రి!

భారతదేశం యొక్క విదేశాంగ విధానం కేవలం పొరుగు దేశాలతో సంబంధాలకే పరిమితం కాకుండా, వ్యూహాత్మకంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు విస్తరిస్తోంది. ఈ విస్తరణలో భాగంగా, ఆఫ్రికా ఖండంలో ఒక కీలక భాగస్వామిగా మొరాకో దేశం భారత్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు పెరుగుతున్న నేపథ్యంలో, భారతదేశం మరియు మొరాకోల మధ్య బలమైన రక్షణ ఒప్పందం ఇరు దేశాలకు అపారమైన ప్రయోజనాలను చేకూరు-స్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఒప్పందం కేవలం సైనిక సహకారానికే పరిమితం కాకుండా, హిందూ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రాల మధ్య కీలకమైన సముద్ర మార్గాలపై భారతదేశం యొక్క వ్యూహాత్మక ప్రభావాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, ఇది అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదాన్ని ఎదు-ర్కోవడంలో భారత్‌కు కొత్త భాగస్వామిని అందిస్తుంది. ఈ వ్యాసంలో, ఊహాత్మకమైన ఈ రక్షణ ఒప్పందం భారతదేశానికి ఎలాంటి ప్రయోజనాలను చేకూరుస్తుందో, ముఖ్యంగా దాయాది దేశం పాకిస్తాన్‌కు ప్రతిస్పందించడంలో ఎలా సహాయపడుతుందో వివరంగా విశ్లేషించడం జరుగుతుంది. ఈ ఒప్పందం కేవలం వ్యూహాత్మక మలుపు మాత్రమే కాదు, అంతర్జాతీయ సంబంధాల రంగంలో భారతదేశం యొక్క విస్తరిస్తున్న సామర్థ్యానికి నిదర్శనం. భారతదేశం- మొరాకో మధ్య ఈ రక్షణ ఒప్పందం కేవలం ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, అంతర్జాతీయ వ్యూహాత్మక రాజకీయాలలో భారతదేశం యొక్క స్థానాన్ని గణనీయంగా పెంచుతుంది. భారతదేశం భౌగోళికంగా ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్యానికి దగ్గరగా ఉన్న మొరాకోతో రక్షణ సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా, హిందూ మహాసముద్రం మరియు అట్లాంటిక్ మహాసముద్రాల మధ్య కీలకమైన సముద్ర మార్గాలపై నిఘా పెట్టేందుకు వీలు కలుగుతుంది. దీని ద్వారా, భారత నౌకాదళం తన కార్యకలాపాలను పశ్చిమ దిశగా విస్తరించడానికి ఒక కీలకమైన స్థావరాన్ని పొందినట్లవుతుంది. ఈ ప్రాంతంలో చైనా యొక్క పెరుగుతున్న ప్రభావానికి, ముఖ్యంగా జిబౌటి వంటి దేశాలలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మొరాకోతో ఒప్పందం భారత్‌కు ఒక వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందిస్తుంది. మొరాకోతో రక్షణ ఒప్పందం భారత్‌కు కీలకమైన సముద్ర మార్గాలపై నిఘా పెట్టేందుకు మరియు తన వ్యాపార మార్గాలను సురక్షితం చేసుకునేందుకు సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలంలో భారతదేశ ఆర్థిక, సైనిక ప్రయోజనాలను కాపాడటంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా, భారతదేశం మొరాకో యొక్క అధునాతన సైనిక శిక్షణ, నిఘా పరికరాలు మరియు ఉగ్రవాద వ్యతిరేక పోరాట వ్యూహాల నుండి ప్రయోజనం పొందవచ్చు. మొరాకో, ఉత్తర ఆఫ్రికా మరియు సహారా ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అపారమైన అనుభవాన్ని కలిగి ఉంది. ఈ అనుభవం భారతదేశానికి జమ్మూ-కాశ్మీర్ వంటి ప్రాంతాలలో సరిహద్దు ఆవల నుండి వచ్చే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కొత్త పద్ధతులను నేర్పిస్తుంది. ఇరు దేశాల మధ్య సైనిక శిక్షణ, గూఢచార సమాచారం మార్పిడి వంటి అంశాలపై సహకారం పెరిగితే, అది భారతదేశ అంతర్గత భద్రతకు కూడా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా, ఉగ్రవాద సంస్థలు అంతర్జాతీయంగా నిధులు, ఆయుధాలు ఎలా సమకూర్చుకుంటున్నాయో తెలుసుకోవడంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవచ్చు. ఈ సమాచారం పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను అంచనా వేయడానికి, వాటిని అడ్డుకోవడానికి భారతదేశానికి సహాయపడుతుంది. భారత్-మొరాకో రక్షణ ఒప్పందం ఒక పరోక్ష పద్ధతిలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారతదేశానికి వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తుంది. పాకిస్తాన్ చైనా మరియు టర్కీ వంటి దేశాలతో రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో, భారతదేశం మొరాకోతో సంబంధాలను పెంచుకోవడం ద్వారా ఆఫ్రికా, పశ్చిమ ఆసియా మరియు యూరప్ ప్రాంతంలో తనకున్న వ్యూహాత్మక పరిధిని విస్తరించుకోగలుగుతుంది. మొరాకోతో స్నేహపూర్వక బంధం భారత్‌కు ఆ ప్రాంతంలోని ఇతర దేశాలతో కూడా దౌత్యపరమైన బంధాలను మెరుగుపరచుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుంది. ఇది పాకిస్తాన్ యొక్క దౌత్య ప్రయత్నాలను బలహీనపరుస్తుంది మరియు ఆ ప్రాంతంలో దానికున్న ప్రభావాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా, ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలలో పాకిస్తాన్ తన మిత్ర దేశాల మద్దతును కోల్పోవచ్చు లేదా వాటిని తగ్గించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. పాకిస్తాన్ తన అస్థిర ఆర్థిక వ్యవస్థ, అంతర్గత రాజకీయ సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో, మొరాకోతో భారతదేశం యొక్క ఈ వ్యూహాత్మక సహకారం దానిపై అదనపు ఒత్తిడిని పెంచుతుంది.

ఈ ఒప్పందం ద్వారా, భారతదేశం పాకిస్తాన్‌ను అంతర్జాతీయంగా ఒంటరిని చేయగల ఒక దౌత్య మార్గాన్ని కూడా పొందుతుంది. అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో మొరాకో భారత్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే, పాకిస్తాన్ తన ఉగ్రవాద కార్యకలాపాలను సమర్థించుకోవడం మరింత కష్టమవుతుంది. మొరాకో ఐక్యరాజ్యసమితి, ఆఫ్రికన్ యూనియన్ వంటి అంతర్జాతీయ వేదికలలో ఒక చురుకైన పాత్ర పోషిస్తుంది. కాబట్టి, ఆయా వేదికలపై పాకిస్తాన్ సరిహద్దుల నుండి వచ్చే ఉగ్రవాదం గురించి భారతదేశం లేవనెత్తిన అంశాలకు మొరాకో మద్దతు తెలిపితే, అది పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ అవుతుంది. ఈ సహకారం పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచడమే కాకుండా, ఉగ్రవాదానికి మద్దతునిస్తున్న దేశంగా దానికున్న ప్రతిష్టను మరింత దెబ్బతీస్తుంది. అంతేకాకుండా, మొరాకోతో రక్షణ ఒప్పందం భారత్‌కు ఆయుధాల మార్కెట్‌లో కొత్త అవకాశాలను తెస్తుంది. భారతదేశం తన రక్షణ ఉత్పత్తులను మొరాకోకు ఎగుమతి చేయడం ద్వారా తన రక్షణ పరిశ్రమను బలోపేతం చేసుకోవచ్చు. ఇది పాకిస్తాన్‌తో పోలిస్తే, భారతదేశ రక్షణ రంగం యొక్క స్వావలంబన మరియు బలాన్ని పెంచుతుంది. మొరాకో వంటి వ్యూహాత్మక భాగస్వామితో రక్షణ ఉత్పత్తుల ఎగుమతి మరియు సాంకేతికత మార్పిడి అనేది ప్రపంచ రక్షణ మార్కెట్‌లో భారతదేశం యొక్క స్థానాన్ని మెరుగుపరుస్తుంది. ఈ వ్యాపార సంబంధం కేవలం ఆర్థికంగానే కాకుండా, పాకిస్తాన్ మరియు దాని మిత్ర దేశాల రక్షణ ఒప్పందాలకు ఒక బలమైన ప్రత్యామ్నాయంగా కూడా నిలుస్తుంది. ఇది కేవలం రెండు దేశాల సైనిక సహకారాన్ని పెంచే ఒక చిన్న అడుగు కాదు. ఇది అంతర్జాతీయ దౌత్య సంబంధాలలో భారతదేశం యొక్క విస్తరిస్తున్న ప్రభావాన్ని, మరియు భౌగోళిక రాజకీయాలలో దాని పాత్ర యొక్క పరిపక్వతను సూచించే ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుంది. ఈ ఊహాత్మక ఒప్పందం ద్వారా భారతదేశం కేవలం సరిహద్దు భద్రతను, ఉగ్రవాద వ్యతిరేక పోరాట సామర్థ్యాలను మాత్రమే పెంచుకోవడమే కాకుండా, హిందూ మహాసముద్రం మరియు అట్లాంటిక్ మహాసముద్రం మధ్య కీలకమైన సముద్ర మార్గాలపై తన వ్యూహాత్మక ప్రాబల్యాన్ని విస్తరించుకుంటుంది. ఇది పాకిస్తాన్-చైనా కూటమికి ఒక బలమైన ప్రత్యామ్నాయంగా నిలవడమే కాకుండా, పాకిస్తాన్‌ను అంతర్జాతీయ వేదికలపై ఒంటరిని చేయడానికి కూడా ఒక కీలక సాధనంగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా, ఈ ఒప్పందం ఆర్థిక, సాంస్కృతిక మరియు సామాజిక రంగాలలో కూడా ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఈ బంధం ద్వారా భారతదేశం తన స్వదేశీ రక్షణ పరిశ్రమను అంతర్జాతీయంగా ప్రోత్సహించగలదు. ఏది ఏమైనా, భవిష్యత్తులో అలాంటి ఒప్పందం కుదిరితే, అది భారతదేశం యొక్క భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యతను పెంచే ఒక వ్యూహాత్మక మలుపు అవుతుంది. భారతదేశం అంతర్జాతీయంగా తన పాత్రను మరింత బలోపేతం చేసుకోవడానికి, మొరాకోతో ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

# సాంస్కృతిక వికాస దిశలో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు

తేజస్వి
హైదరాబాద్

- శతాబ్దం పాటు జాతీయవాదానికి అంకితంగా - ఆర్.ఎస్.ఎస్. ప్రస్థానం
- పంచ పరివర్తన్ ద్వారా సామాజిక మార్పు
- ఇంటింటికి సంఘ్ - ప్రజల మధ్య నేరుగా చేరే లక్ష్యం
- అంతర్జాతీయ గుర్తింపు - గ్లోబల్ హంగుతో విజయదశమి వేడుకలు
- శతాబ్ది ఉత్సవాలు - గత కృషికి స్మరణ, భవిష్యత్తుకు దిశ



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) తన శత వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటోంది. దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు, సమ్మేళనాలు,కార్యక్రమాలతో సంఘ్ కార్యకర్తలు ఈ శతాబ్ది ఉత్సవాలను ఒక చారిత్రక ఘట్టంగా మారుస్తున్నారు. డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో విజయదశమి నాడు స్థాపించిన ఈ సంస్థ, గత వంద సంవత్సరాలుగా భారతీయ సమాజం, సంస్కృతి, జాతీయవాదం కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఈ శతాబ్ది ఉత్సవాలు కేవలం ఒక సంస్థ వేడుకలు మాత్రమే కాదు, భారతీయ సమాజంపై దాని ప్రభావం, సేవ, మరియు భవిష్యత్తు దిశానిర్దేశాన్ని ప్రస్ఫుటం చేసే ఒక మహత్తర అవకాశం.

ఆర్.ఎస్.ఎస్. స్థాపన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం, హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, దానికి క్రమశిక్షణ, సేవా భావం, జాతీయవాదాన్ని నేర్పించడం. సంఘ్ తన శాఖల ద్వారా ప్రతిరోజూ కార్యకర్తలకు శారీరక, మానసిక, మరియు నైతిక శిక్షణ ఇస్తుంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళకు పరిష్కారాలను అన్వేషించడంలోనూ, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలోనూ సంఘ్ కృషి చేస్తోంది. కేవలం హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడం మాత్రమే కాకుండా, "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమే ఒక కుటుంబం) అనే భారతీయ సనాతన సిద్ధాంతాన్ని కూడా సంఘ్ ఆచరణలో చూపిస్తోంది.

**ఆర్ ఎస్ ఎస్ ప్రస్థానం చరిత్రలో తొలి అడుగులు:**

1925లో విజయదశమి నాడు నాగ్‌పూర్‌లోని డా. కేశవ్ బలిరాం హెడ్గేవార్ నివాసంలో కేవలం 17 మంది సహచరులతో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) నేడు ఒక మహాప్రస్థానంగా మారింది. సంస్థకు పేరు పెట్టే ప్రక్రియ కూడా ఒక చారిత్రక ఘట్టమే. 1926 ఏప్రిల్ 17న జరిగిన ఒక సమావేశంలో వివిధ పేర్లను చర్చించి, చివరికి "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్" అనే పేరును ఏకగ్రీవంగా నిర్ణయించారు. దీనికి కొన్ని రోజుల తర్వాత, మే 28, 1926న మొట్టమొదటి శాఖా మోహితే బాడ, మహల్ భాగ్ వద్ద స్థాపించబడింది. ఇది మనం ఇప్పుడు సంఘ్ ప్రధాన కార్యాలయం అని పిలిచే చోటు.

**శాఖల విస్తరణ:**

సంఘ్ పనికి శాఖల విస్తరణ అత్యంత కీలకమైన అంశం. ప్రారంభంలో ఈ విస్తరణ వెంటనే జరగలేదు. చాలా నెమ్మదిగా, క్రమంగా ప్రతీ చిన్న వివరాలు ఖరారు చేసి, సంఘ్ పనిని ముందుకు తీసుకెళ్ళారు. ప్రస్తుతం, సంఘ్ శాఖల సంఖ్య 83,000కు పైగా ఉంది, మరియు 32,000కు పైగా వారపు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ అంతులేని కృషి, అంకితభావం, మరియు సంఘం పట్ల సమాజం చూపిన విశ్వాసం వల్లనే సంఘ్ ఈ స్థాయిలో విస్తరించగలిగింది.

**విజయదశమి వేడుకల చారిత్రక పరిణామం:**

సంఘ్ యొక్క తొలి విజయదశమి వేడుకలు మోహితే బాడ వద్ద జరిగేవి. కాలక్రమేణా, శాఖల సంఖ్య పెరిగే కొద్దీ, వేడుకల వేదిక కూడా మారింది. ఆ తరువాత, ఈ వేడుకలు యశ్వంత్ స్టేడియంకు, అక్కడి నుండి కస్తూర్చంద్ పార్క్‌కు మారాయి. 1995 నుండి, విజయదశమి వేడుకలు నాగ్‌పూర్‌లోని రేషింబాగ్ మైదానంలో జరుగుతున్నాయి. ఈ మార్పులు సంఘ్ యొక్క పెరుగుతున్న పరిమాణానికి, ప్రాముఖ్యతకు నిదర్శనం.

**పథసంచలన్ (రూట్ మార్చ్) - ఒక సంస్కృతి:**

1926లో సంఘ్ తన మొదటి పూర్తి యూనిఫాం మార్చ్‌ను నిర్వహించింది. ఈ మార్చ్ మోహితే బాడ నుండి మొదలై హనుమాన్ నగర్‌లోని రాజబక్ష ఆలయం వరకు సాగింది. మహారాష్ట్రలో ఏదైనా ముఖ్యమైన పని ప్రారంభించే ముందు సరిహద్దులను దాటడం ముఖ్యమైన ఆచారం. ఈ సంప్రదాయానికి అనుగుణంగానే, తొలి పథసంచలన్ జరిగింది. ఇది కేవలం ఒక మార్చ్ మాత్రమే కాదు, క్రమశిక్షణ, ఐక్యత, మరియు జాతీయవాద స్ఫూర్తిని ప్రదర్శించే ఒక సాంస్కృతిక కార్యక్రమం.

**శతాబ్ది ఉత్సవాల లక్ష్యాలు:**

ఈ శతాబ్ది ఉత్సవాల ప్రధాన లక్ష్యాలలో ఒకటి, సంఘ్ గురించి ఉన్న అపోహలను తొలగించి, దాని నిజమైన ఆశయాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించడం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక సమ్మేళనాలు, గృహ సంపర్క్ కార్యక్రమాల ద్వారా సంఘ్ ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలలో భారతీయ సంస్కృతి, గర్వం, మరియు భవిష్యత్తు ప్రగతిపై సెమినార్లు, చర్చలు నిర్వహిస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను, వివిధ మతాల నాయకులను, మేధావులను ఈ వేడుకలకు ఆహ్వానించడం సంఘ్ యొక్క సమ్మిళిత దృక్పథాన్ని సూచిస్తుంది. ఇది సంఘ్ కేవలం ఒక ప్రత్యేక వర్గానికి చెందిన సంస్థ కాదని, మొత్తం సమాజాభివృద్ధికి కృషి చేసే ఒక సంస్థ అని చాటి చెబుతోంది.

**శతాబ్ది వేడుకల ప్రణాళిక - ఒక పెద్ద అడుగు:**

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సంఘ్ ఇంటింటి ప్రచారం, హిందూ సమ్మేళనాలు, పౌర ప్రబోధన్ సమావేశాలు, మరియు సామాజిక సమరసత కార్యక్రమాలను నిర్వహించనుంది. ప్రజలకు సంఘ్ ఆశయాలు, కార్యకలాపాల గురించి నేరుగా తెలియజేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం. డాక్టర్ హెడ్గేవార్ ఒక వ్యక్తి యొక్క అభివృద్ధి కోసం స్థాపించిన ఈ సంస్థ, నేడు సమాజంలోని అన్ని వర్గాలకు చేరుకుంది. సమాజ సహకారం, భాగస్వామ్యం, మరియు కృషి వల్లనే ఈ పని ఇంత విస్తృతమైందని సంఘ్ విశ్వసిస్తోంది. ఈ ఉత్సవాల ద్వారా, సంఘ్ తమ పనిని మరింత విస్తరింపజేయాలని, సమాజంలో మరింత సానుకూల ప్రభావాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**విజయదశమి వేడుకల విశేషాలు:**

ఈసారి, నాగ్‌పూర్‌లో జరగబోయే విజయదశమి వేడుకలకు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలలోనూ, స్వయంసేవకులలోనూ ఉత్సాహం నిండింది. గత సంవత్సరం 7,000 మంది స్వయంసేవకులు హాజరు కాగా, ఈ సంవత్సరం ఆ సంఖ్య మూడు రెట్లు పెరగవచ్చని అంచనా. ఈ సంవత్సరం ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్రపతి డా. రామ్ నాథ్ కోవింద్ హాజరవుతున్నారు. ఇవి కేవలం వేడుకలు మాత్రమే కాదు, సంఘ్ పట్ల ప్రజలలో పెరుగుతున్న విశ్వాసాన్ని, ఆదరణను సూచిస్తాయి.

**పంచ సూత్రాలు:**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) తన శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా సామాజిక మార్పు కోసం ఐదు ప్రధాన సూత్రాలపై దృష్టి సారించింది. ఈ సూత్రాలను "పంచ పరివర్తన్" (ఐదు పరివర్తనలు)గా సంఘ్ పేర్కొంది. ఇవి కేవలం సిద్ధాంతాలు మాత్రమే కాదు, క్షేత్ర స్థాయిలో ఆచరణలోకి తీసుకురావడానికి రూపొందించిన కార్యక్రమాలు.

**1. పర్యావరణ పరిరక్షణ :**

ఆర్.ఎస్.ఎస్. పర్యావరణాన్ని ఒక ఆధునిక సమస్యగా కాకుండా, మన సనాతన ధర్మంలో అంతర్లీనంగా ఉన్న ఒక బాధ్యతగా భావిస్తోంది. ఈ అంశంపై సంఘ్ కార్యకర్తలు మూడు ప్రధాన రంగాలలో పనిచేయనున్నారు. మొదటిది, జల సంరక్షణ. నదులను శుభ్రం చేయడం, కాలుష్యానికి కారణాలను అరికట్టడం, మరియు వర్షపు నీటిని నిల్వ చేసుకునే సంప్రదాయ పద్ధతులను ప్రోత్సహించడం. రెండవది, భూమి సంరక్షణ. ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, మరియు భూమి సారాన్ని కాపాడటం. మూడవది, వన సంరక్షణ. భారీ ఎత్తున వన మహోత్సవాలను నిర్వహించి, అటవీ విస్తీర్ణం పెంచడం. ఈ కార్యక్రమాలలో భాగంగా స్వయంసేవకులు గ్రామ గ్రామాన పర్యటించి, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

**2. సామాజిక సామరస్యం :**

సమాజంలో కుల, మత, వర్గ బేధాలు లేకుండా అందరినీ ఒకే కుటుంబంగా చూడాలన్నది ఆర్.ఎస్.ఎస్. యొక్క మూల సిద్ధాంతం. ఈ లక్ష్యం కోసం, శతాబ్ది సంవత్సరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలోని ఏ మూలకైనా వెళ్లినా, అందరూ భారతీయులే అనే భావనను బలోపేతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. దీనిలో భాగంగా, అన్ని కులాలకు చెందిన ప్రజలతో కలిసి భోజనాలు, చర్చా వేదికలు నిర్వహిస్తారు. అంటరానితనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. బలహీన వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో సహాయపడతారు.

**3. స్వావలంబన:**

దేశం యొక్క నిజమైన బలం దాని ఆర్థిక స్వావలంబనలో ఉందని సంఘ్ విశ్వసిస్తుంది. ఈ అంశంపై యువతను ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మొదటిది, సూక్ష్మ పరిశ్రమలకు ప్రోత్సాహం. స్థానిక చేతివృత్తుల వారిని, చిన్న వ్యాపారస్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం. రెండవది, వృత్తి నైపుణ్య శిక్షణ. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వయం ఉపాధి కల్పించుకునేలా వారికి అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తారు. మూడవది, స్వదేశీ ఉత్పత్తుల వాడకం. స్వదేశంలో తయారైన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వాలని ప్రచారం చేస్తారు. ఇది ఆర్థికంగా శక్తివంతమైన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి దోహదపడుతుంది.

**4. ఉమ్మడి కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం :**

ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బలహీనపడుతోంది. ఈ నేపథ్యంలో, కుటుంబ ప్రబోధన ద్వారా భారతీయ సంస్కృతికి మూలమైన కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని సంఘ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాలలో భాగంగా, కుటుంబంలో సభ్యులందరి మధ్య మంచి సంబంధాలు పెంచుకోవడానికి, పిల్లలకు మన సంప్రదాయాలు, విలువలను నేర్పించడానికి ప్రాముఖ్యత ఇస్తారు. ఉదాహరణకు, రోజూ సాయంత్రం కుటుంబమంతా కలిసి గడపడం, పిల్లలకు భారతీయ కథలు చెప్పడం, పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం వంటి సంప్రదాయాలను తిరిగి ప్రోత్సహిస్తారు.

**5. పౌర కర్తవ్యం:**

పౌరులు తమ హక్కుల గురించి మాత్రమే కాకుండా, తమ బాధ్యతల గురించి కూడా తెలుసుకోవాలన్నది సంఘ్ యొక్క సందేశం. ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదటిది, చట్టాలను గౌరవించడం. ట్రాఫిక్ నియమాల నుండి పన్నుల చెల్లింపు వరకు, ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించాలని ప్రచారం చేస్తారు. రెండవది, సామాజిక బాధ్యత. ప్రభుత్వ ఆస్తులను రక్షించడం, పరిశుభ్రతను పాటించడం, మరియు సమాజానికి సహాయం చేయడం వంటి వాటిపై దృష్టి పెడతారు. మూడవది, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహిస్తారు. ఈ ఐదు సూత్రాల ద్వారా సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఒక సామాజిక ఉద్యమంగా మలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.



**శతాబ్ది ఉత్సవాలకు అంతర్జాతీయ ఖ్యాతి**

ఆర్.ఎస్.ఎస్. యొక్క శతాబ్ది వేడుకలు కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నాగ్‌పూ-ర్‌లోని రేషింబాగ్ మైదానంలో అక్టోబర్ 2, 2025న జరగబోయే ప్రధాన విజయదశమి ఉత్సవానికి దేశీయ ప్రముఖులతో పాటు, అనేక దేశాల నుండి ముఖ్యులు హాజరవుతున్నారు. ఈ ఉత్సవాలకు ఘనా, దక్షిణ ఆఫ్రికా, ఇండోనేషియా, థాయ్‌లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు అమెరికా వంటి దేశాల నుండి మత పెద్దలు, ప్రముఖులు ఆహ్వానితులుగా వస్తున్నారు. ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం సంఘ్ యొక్క పెరుగుతున్న గుర్తింపును, సాంస్కృతిక మరియు సామాజిక మార్పు కోసం అది చేస్తున్న కృషిని సూచిస్తుందని సంఘ్ ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ పేర్కొన్నారు.

ఈ ఏడాది విజయదశమి వేడుకలు గతంలో ఎన్నడూ లేనంత భారీగా జరుగుతున్నాయి.

గత సంవత్సరం 7,000 మంది స్వయంసేవకులు యూనిఫాంలో హాజరు కాగా, ఈసారి ఆ సంఖ్య మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి డాక్టర్ రామ్ నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు, మరియు సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ మార్గదర్శక ప్రసంగం చేస్తారు. ఈ భారీ కార్యక్రమానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. విదేశీ ప్రముఖులతో పాటు, భారతీయ సమాజంలో వివిధ రంగాల నుండి ప్రముఖులు కూడా ఈ ఉత్సవాలకు హాజరవుతున్నారు. వారిలో లెఫ్టినెంట్ జనరల్ రాణా ప్రతాప్ కలిత (భారత సైన్యం మాజీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్), కోయంబత్తూరుకు చెందిన కే.వి. కార్తీక్ (డెక్కన్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్), మరియు పూణేకు చెందిన సంజీవ్ బజాజ్ (బజాజ్ ఫిన్‌సర్వ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్) వంటి వారు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. వివిధ రంగాలకు చెందిన ఈ ప్రముఖుల హాజరు సంఘ్ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోయే లక్ష్యాన్ని సూచిస్తుంది.

విజయదశమి ఉత్సవం శతాబ్ది సంవత్సరానికి కేవలం ఆరంభం మాత్రమే. ఈ ఏడాది పొడవునా, సంఘ్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. గ్రామ స్థాయి సమావేశాలు మరియు పౌర ప్రబోధన్ సమావేశాలు దేశవ్యాప్తంగా లక్షకు పైగా నిర్వహించబడతాయి. మేధావులు, విద్యావేత్తలు, మరియు ప్రముఖ పౌరులతో సెమినార్లు నిర్వహిస్తారు. శతాబ్ది సంవత్సరం సందర్భంగా, స్వయంసేవకులు ఇంటింటికి వెళ్లి సంఘ్ ఆశయాలు, కార్యకలాపాల గురించి ప్రజలకు నేరుగా తెలియజేస్తారు. అలాగే, దేశంలోని వివిధ ప్రాంతాలలో హిందూ సమ్మేళనాలు, సామాజిక సమరసత సమావేశాలు జరుగుతాయి. ఉదాహరణకు, హిమాచల్ ప్రదేశ్ వంటి బౌద్ధ జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని 'ధర్మ సమ్మేళనాలు' లేదా 'బోధ్ సమ్మేళనాలు' అని పేరు మార్చారు, ఇది సంఘ్ యొక్క సమన్వయ స్ఫూర్తిని తెలియజేస్తుంది. ఈ ఏడాది పొడవునా జరిగే ఈ కార్యక్రమాల ద్వారా ఆర్.ఎస్.ఎస్. తమ సంస్థ యొక్క పరిధిని మరింత విస్తరించాలని, మరియు సమాజంలో ఒక సానుకూల మార్పును తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమాలన్నిటి ద్వారా ఆర్.ఎస్.ఎస్. కేవలం తమ సంస్థను మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని జాగృతం చేయాలని, కుటుంబాలను బలోపేతం చేయాలని, మరియు దేశభక్తి, స్వావలంబన ఆధారంగా నైతికతను పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ శతాబ్ది ఉత్సవాలు సంఘ్ యొక్క గత ప్రయాణాన్ని స్మరించుకోవడంతో పాటు, భవిష్యత్తు కోసం ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తాయి. ఈ ఉత్సవాలు సంఘ్ పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసాన్ని, ఆదరణను మరింత బలోపేతం చేయడమే కాకుండా, దేశ ప్రగతికి, సమగ్రతకు సంఘ్ యొక్క నిబద్ధతను చాటి చెబుతాయి.

# రోడ్డు నియమాలు - అమెరికా క్రమశిక్షణ, భారత నిర్లక్ష్యం



ఉడతనేని రామారావు
92957 07808

కుడి ఎడమైతే పొరపాటు లెదోయ్ అనేది ఘంటసాల గారి పాట. కానీ ఇక్కడ అమెరికాలో రోడ్ల మీద వెళ్లే వాహన దారులకు ఇది వర్తించదు. ఎందుకంటే వాహనాలు కుడి వైపు వెళ్ళ వలసి ఉంటుంది. వేరేలా వెళితే ప్రాణాంతకం గూడ. డ్రైవింగ్ వీల్ కూడా భారత్ వాటికి భిన్నంగా ఎడమ వైపు ఉంటుంది. ట్రాఫిక్ రూల్స్ కఠినంగా ఉండడంతో అతిక్రమించడానికి సాహసం ఎవరు చేయరు. మరి భారతీయులైతే రూల్స్ తప్పకుండ పాటిస్తారు. పాదచారులు కూడా నియమాలను గౌరవించడం వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుంది. పాదచారుల ని అమితంగా గౌరవిస్తారు. రోడ్ దాటాలనే పాదచారులు ట్రాఫిక్ జంక్షన్ వద్ద ఉన్న సిగ్నల్ నొక్కితే వాహనాలు చాలా దూరంగా ఆపుతారు. స్కూల్ పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు ఇరువైపులా దాదాపు నలబై మీటర్ల దూరంలో వాహనాలు ఆపి పిల్లలు అందరు రోడ్ దాటారని నిర్ధారించుకున్నాక మాత్రమే కదులుతారు. సిగ్నల్ జంపింగ్ అనేది అరుదు. హార్న్ కొట్టడం అనేది అనాగరిక చర్యగా భావిస్తారు.

కానీ భారత్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. రోడ్డు కి ఎడమ వైపు వెళ్లాలనే నిబంధనలు అందరికీ తెలిసినా వాటిని పాటించాలన్న స్పృహ,తెలివి కొరవడింది. నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అర క్షణం లోనే ఏమ-రుపాటుగా ఉంటే అతి విలువైన ప్రాణాలు అనంత వాయుల్లో కలసి పోతాయని తెలిసే వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ రహదారులపై ఈ నిబంధనను పట్టించుకోవడం లేదనేది చెప్పనవసరం లేదు. ఎడమ వైపు కాకుండా కుడివైపే ప్రయాణం, వెనుక వాహనానికి దారి ఇవ్వకపోవడం, అకస్మాత్తుగా మలుపు తిప్పడం వంటివి అతి సాధారణమైపోయాయి. ముందున్న వాహనం దాటడానికి దారి ఇవ్వకపోడంతో ఎడమ వైపు నుండి దాటడం, ఎవరికి వారే యమునా తీరుగా మారింది. కుడి ఎడమల నుంచి అడ్డ గోలుగా అతి వేగంగా దూసుకు పోవడంతో క్షణ క్షణం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నడపాల్సి వస్తోంది. పైగా మొబైల్ ఫోన్ వాడకం, మద్యం మత్తులో డ్రైవింగ్ లాంటి దురవలాట్లతో ప్రమాదాలను ఏరి కోరి కొని తెచ్చుకొన్నట్లవుతోంది. ఇది ఒక ఎత్తైతే పూర్తిగా అపసవ్య దిశలో అనగా ఎదురుగా ప్రచండ వేగంతో దూసుకు వచ్చే వాహనాలతో సరైన దారిలో వెళ్లే వారి గుండె గుబేల్ మంటోంది. మరి భార్య పిల్లలు వెనుక సీట్లో, సర్కస్ ఫీట్స్ చేస్తున్నట్లుగా, ఒక చేత్తో మొబైల్ మెడమీద, వేరొక చేత్తో ద్వి చక్ర వాహనం అతి వేగంగా నడపడం తో ప్రాణ సంకటంగా మారుతోంది. ఎదురుగా వచ్చే వాహనం స్పీడ్, వైఖరి గమనిస్తే ఆ విధంగా రావటం చట్టం విరుద్ధం కాదేమో అనిపించక మానదు. అమిత మైన వేగంతో అతి భయంకరంగా బాహాటంగా ఏ మాత్రం జంకు బొంకు లేకుండా అపసవ్య దిశలో నిర్భయంగా వస్తున్నారంటే ఎవరు ఏమి చేయరు అనేది మనసులో బలంగా నాటుకు పోయింది . ఇక రాత్రి వేళల్లో అయితే ఎదురు వాహనము



కాంతిలో,వెనుక నుంచి కుడి, ఎడమల్లో ఎటునుంచి ఓవర్టేక్ చేస్తారో తెలియక ప్రాణాలు అర చేతులో పెట్టుకొని నడపాల్సి వస్తోంది. ఇక పూటుగా గా తాగి ఉంటే యముడే కాపాడాలి.

ఇక డివైడర్ లేని రహదారులైతే పరిస్థితులు మరీ దారుణం. ఎడమ ప్రక్క వెళ్లే అతను ముందున్న వాహనాన్ని అధిగమించే క్రమములో పూర్తిగా కుడి వైపుకి తిప్పడంతో ఎదురుగ వచ్చే డ్రైవర్ తికమకలో కుడో ఎడమకో తిప్పడంతో ఎదురెదురుగా అతి వేగంగా గుద్దుకున్న ప్రమాదాలు ఎన్నో విదితమే. ఇక రాత్రి సమయాల్లో ఐతే అధిక కాంతిలో మరెన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ప్రమాదాల్లో తెలంగాణాలో గత ఐదు ఆరు సంవత్సరాల్లో,అభం శుభం తెలియని చిన్నారులు, యువకులు కొన్ని వందల్లో చనిపోయారు. ఇక దేశ వ్యాప్తంగా అయితే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఇద్దరు తాగి ఉంటే దేవుడే గతి. ఎదురుగ వస్తున్నది లారీ నో మరేదైనా పెద్ద వాహనం ఐ అతని చేతులో మొబైల్ ఉంటే మృతు శకటంగా గోచరిస్తుంది. రోడ్డు ప్రమాదాలు దేశ వ్యాప్తంగా రోజు రోజుకి అంతకంతకు పెరుగుతున్న విషయం మనం గమనిస్తూనే వున్నాం . కానీ ఈ విషయం ఏ మాత్రం పట్టిచ్చుకోకుండా నిబంధనలు గాలికొదిలి మన వరకు ఏమి కాదులే అనే ధీమాతో,నిర్లక్ష్యంతో దాదాపు ప్రతి ఒక్కరు వెళుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రమాదాలు పెరుగు తున్నాయనే విషయం సంబంధిత కేంద్ర మంత్రి గడ్కరీ గారు ఇచ్చిన వివరాలు చెప్పుతాయి. 2023 సంవత్సరంలో 1,72,890 మంది మరణించారు అనగా ప్రతి ఇరవై నిమిషాలకు ఒకరు చని పోయారన్న మాట. ఇందులో 45% మంది ద్వి చక్ర వాహన దారులే. 68 % ప్రమాదాలు గ్రామీణ ప్రాంతాలలో జరిగాయి. అంటే అంతగా అమలు చేసే యంత్రంగం లేని చోట ఎక్కువ బరితెగించి పోతున్నారని అర్థం. నాలుగున్నర లక్షలకు పైగా గాయపడ్డారు. ఇక 2024 సంవత్సరంలో అయితే 1,80,000 మంది మరణించారు. అంటే ప్రమాదాలు, మరణించే వారి సంఖ్యా ఇతోధికంగా పెరుగుతున్నాయని అర్థం అవుతోంది. తీవ్రంగా గాయ పడే సంఖ్యా అంత కంతకు వేలల్లో పెరిగిపోతోంది. 2024 లో ప్రాణాలు పోయిన వారిలో 60% మంది 18 - 34 సంవత్సరం ల మధ్య వున్న యువకులే. అంటే ఒక లక్ష ఎనిమిది వేల మంది అన్న మాట. ఒక్కొక్కరు సంవత్సరానికి కనీసం మూడు లక్షల రూపాయలు సంపాయిస్తున్నారంటే దాదాపు ముప్పై వేల కోట్లు రూపాయలు ఆ కుటుంబాలు కోల్పోగా ఇక త్రీవ మానసిక వేదన వెల కట్ట లేనిది. తీవ్రంగా గాయపడ్డ వారు కోల్పోయే ఆదాయం వారి బాధ చెప్పనలవి కానివి. ఈ ప్రమాదాల వల్ల దేశ ఆదాయానికి తీవ్ర గండి పడుతోంది. ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు వీధిన పడుతున్నాయి. సంపాయించే అతను పోవడంతో అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఒడి దుడుకులకు లోనవుతున్నారు.

నిజానికి డ్రైవర్ ఎంత జాగ్రత్తగా నడిపినా, ఎదురు,వెనుక నుంచి వచ్చే నిర్లక్ష్య వాహనం వల్ల ప్రమాదం తప్పించుకోవడం కష్టమవుతోంది. డివైడర్లు సరిగా లేని చోట, లైటింగ్ తక్కువగా ఉన్న చోట పరిస్థితి మరింత భయానకంగా ఉంది. డ్రైవర్ నిద్ర మత్తులో వున్నా ఇంకొంచెం వెళితే ఇంటికి వెళతాములే అనే తొందరలో ఎన్నో ప్రమాదాలు జరిగిన విషయం మనం ఎన్నో చూసాం. కానీ పాఠాలు నేర్చుకోలేదు.

తక్షణ చర్యలు

అందువల్ల అతి విలువైన ప్రాణాలు కాపాడి వేల కోట్ల సంపద నష్ట పోకుండా ఉండాలంటే ఈ సమస్యను అతంత్య తీవ్రంగా పరిగణించాలి. యుద్ధ ప్రాదిపతికన చర్యలు చేపట్టాలి. తక్షణం అధిక సంఖ్యలో పోలీస్,ట్రాఫిక్ అధికారులు చట్టం అమలు పరిచే దిశగా చర్యలు చేపట్టాలి. అమెరికా తరహా క్రమశిక్షణ అవసరం. రోడ్డు భద్రత విషయంలో అవగావాహన పెంచి వున్నత ప్రమాణాలు నెలకొలపాలి. ముఖ్యంగా పాఠశాల,కళాశాలల్లో అవగావాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఒక్క క్షణం లో అతి విలువైన ప్రాణాలు ఎలా పోతున్నాయో వీడియో ధ్వారా చూపించాలి. త్రీవ్రత గమనించే ఈ మధ్యనే తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ మొబైల్ వాడకాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని డిపోల్లో నిషేదించింది. ప్రమాద కారకులను కఠినంగా శిక్షించాలి. తాగి నడిపితే లైసెన్స్ రద్దు ఖాయం అనేది మనసులో బలంగా నాటుకు పోయేటట్టు చేయాలి. డివైడర్లు వేసినచో కొంతవరకైనా ప్రమాదాలు అరికట్టవచ్చు. పూర్తి నిర్లక్ష్యం నిరూపన ఐన చోట బాధితులకు ఇన్సూరెన్సు కంపెనీ తో బాటు ప్రమాద కారకుల నుంచి గూడా పరిహారం ఇప్పించాలి. నిభందనలు అతిక్రమించినవారి ఫోటో తీసి పంపించిన వారికీ అపరాధ రు-సుము లో సగ భాగం ఇవ్వాలి అనే జి.ఓ. తేవాలి. మైనర్లు వాహనాలు నడిపితే సంభందిత వారి పట్ల కఠినంగా ఉండాలి. ముఖ్యంగా రాష్ట్ర, జాతీయ,జిల్లా రహదారులపై ప్రతి కిలోమీటరుకి ఒక సీసీ కెమెరా అమర్చితే ఉల్లంఘనులను శీఘ్రముగ శిక్షించొచ్చు . పైన తెల్పిన నష్టం, సంబందీకులు పడే కష్ట నష్టాలతో,మానసిక వేదనతో పోల్చితే పై వాటికి పెట్టె ఖర్చు లెక్క లోనిది కాదు. ఎందుకంటే విలువైన ప్రాణాలను అదీ యుక్త వయసులో వున్న వారిని కాపాడే బృహత్తర చర్య. రోడ్లపై ప్రాణాలు సురక్షితంగా ఉండాలంటే రూల్స్ పాటించడం ఒక్కటే శాశ్వత పరిష్కారం. వెళ్ళిన వాళ్లు ఇంటికి సురక్షితంగా వస్తారనే నమ్మకం అప్పుడే కుదురుతుంది. దేశంలోని ప్రమాదాలను గమనిస్తే ఒకే ఒక విషయం అవగతం అవుతుంది. అదే నిర్లక్ష్యం.

# బిజినెస్

# కంట్రోల్‌ఎస్ డేటాసెంటర్స్‌లో కొత్త నాయకత్వ బాధ్యతలు

కంట్రోల్‌ఎస్ డేటాసెంటర్స్, ఆసియా అగ్రగామి రేటెడ్-4 డేటాసెంటర్ సంస్థ, తన గ్లోబల్ విస్తరణను వేగవంతం చేసేందుకు నాయకత్వ బలాన్ని మెరుగుపరుస్తోంది. ఇందులో భాగంగా రాహుల్ ధర్ గారు గ్లోబల్ డేటాసెంటర్ ఆపరేషన్స్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గతంలో మైక్రోసాఫ్ట్ ఇండియాలో డేటాసెంటర్ దేశాధ్యక్షుడిగా ఉన్న ఆయన, టాటా కమ్యూనికేషన్స్, వోడాఫోన్, %జూూ% వంటి సంస్థల్లోనూ ప్రముఖ పాత్రలు పోషించారు. ఆయన నూతన పాత్రలో ప్రామాణికత, ఆటోమేషన్, మరియు కేంద్ర కమాండ్ సెంటర్ ఏర్పాటు ద్వారా ఆపరేషన్ల నాణ్యతను మెరుగుపరచనున్నారు.

విపిన్ జైన్ గారు ప్రస్తుతం హైపర్‌స్కేల్ గ్రోత్, డెలివరీ మరియు ఇన్నొవేషన్ అధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. గత రెండు సంవత్సరాలలో సంస్థ డెలివరీ, క్లయింట్ ప్రోగ్రామ్‌లు, ఫిట్-ఔట్ ప్రాజెక్టుల నిఖార్సైన అమలులో ఆయన కీలక పాత్ర పోషించారు.

కొత్త బాధ్యతలతో ఆయన భారత్‌తో పాటు అంతర్జాతీయంగా హైపర్‌స్కేలర్లతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను మెరుగుపరిచి, ఆవిష్కరణలు, ఆటోమేషన్, మరియు పచ్చదనం ఆధారిత డేటాసెంటర్ల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

సీఈఓ శ్రీధర్ పినపురెడ్డి గారు మాట్లాడుతూ, "రాహుల్ గారిని మా నాయకత్వ బృందంలో స్వాగతించడాన్ని మరియు విపిన్ గారి ప్రమోషన్‌ను ప్రకటించడాన్ని ఆనందంగా భావిస్తున్నాం. వీరి అనుభవం ద్వారా సంస్థ స్థిరమైన, పునరుత్పత్తికి అనుకూలమైన డేటాసెంటర్ పరిష్కారాలను దేశీయంగా మరియు అంతర్జాతీయంగా మరింత బలోపేతం చేయగలదని ఆశిస్తున్నాం" అని తెలిపారు.



## హెయిర్ కొత్త ఎం92, ఎం96 టీవీలు పరిచయం




హెయిర్ ఇండియా తమ ప్రీమియం ఎం92 మరియు ఎం96 క్యూ.డి మినీ ఎల్ఈడి ఏఐ టీవీలను భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఆధునిక ఏఐ అల్ట్రా సెన్స్ ప్రాసెసర్, డాల్బీ విజన్ ఐక్యూ, క్యూ.డి మినీ ఎల్ఈడి టెక్నాలజీ, మరియు యుకె ఆధారిత ప్రఖ్యాత కెఇఎఫ్ సంస్థతో కలిసి రూపొందించిన అత్యుత్తమ శబ్ద వ్యవస్థలతో ఈ టీవీలు వచ్చాయి. వీటిలో 144హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, డాల్బీ అట్మాస్, 6.2.2 ఛానెల్ స్పీకర్ వ్యవస్థలు ఉన్నాయి. వీటిని భారతీయ వినియోగదారుల తరం, ఇంటెలిజెంట్ హోమ్ అనుభవం కోసం రూపకల్పన చేశారు. 65 అంగుళాల నుండి 100 అంగుళాల వరకు అందుబాటులో ఉన్న ఈ టీవీల ధరలు రూ.1,05,990 నుండి ప్రారంభమవుతాయి. ఈ టీవీల ప్రత్యేకతలు యాంత్రిక మేధస్సుతో కూడిన దృశ్యాలు, డైనమిక్ శబ్ద అనుభవం, గేమింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోడ్‌లు. గూగుల్ టీవీ, హైస్మార్ట్ ఇంటిగ్రేషన్, వైర్‌లెస్ స్క్రీన్ షేరింగ్ వంటి ఫీచర్లతో ఈ టీవీలు వినియోగదారుల స్మార్ట్ జీవనశైలిని మరింత సులభతరం చేస్తాయి. హై ఎండ్ డిజైన్,సలీం బాడీ, 98% స్క్రీన్ టు బాడీ రేషియో వంటి ఆకర్షణీయమైన లక్షణాలతో ఇవి మోడర్న్ ఇండియన్ ఇంటీరియర్లకు సరిపోయేలా ఉన్నాయి. 3 సంవత్సరాల వారంటీతో అన్ని ప్రధాన రిటైల్ దుకాణాల్లో ఈ టీవీలు అందుబాటులో ఉన్నాయి.

## ఎలక్ట్రిక్ టూ వీలర్ విపణిలో ఎకోఫై-మోటోవోల్ట్ భాగస్వామ్యం




ఇండియాలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయడానికి, గ్రీన్ ఫైనాన్సింగ్ సంస్థ ఎకోఫై ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీదారు మోటోవోల్ట్ మొబిలిటీ భాగస్వామ్యం కుదిర్చాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, మోటోవోల్ట్ కొత్తగా విడుదల చేసిన ఎంవీఎన్7 ఈ-స్కూటర్ సహా అన్ని మోడళ్లకు ఎకోఫై ప్రధాన ఫైనాన్సింగ్ భాగస్వామిగా పనిచేస్తుంది. వ్యక్తిగత వినియోగదారులతో పాటు లాజిస్టిక్స్ సేవలందించేవారు, ఫ్లీట్ ఆపరేటర్లు మరియు డెలివరీ కంపెనీలకు కూడా ఈ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ అందుబాటులో ఉంటాయి. ఈ విధంగా వాహనాల మొత్తం ఖర్చు తగ్గుతూ, గ్రీన్ టెక్నాలజీకి మారే దిశగా బలమైన అడుగు పడుతుంది. ఇది భారతదేశంలోని గిగ్ ఆర్థిక వ్యవస్థ మరియు లాజిస్టిక్స్ రంగాలకు అవసరమైన ప్రత్యక్ష మరియు అనుకూల ఫైనాన్సింగ్‌ను అందిస్తూ, బి2బి మరియు బి2సి విభాగాల మధ్య వంతెనగా పనిచేస్తుంది. డేటా ఆధారిత క్రెడిట్ మోడల్స్, డీలర్ స్థాయిలో ఫైనాన్సింగ్ వర్క్‌ఫ్లోలు వినియోగదారులకు సులభమైన అనుభవాన్ని కలిగిస్తాయి. ఎకోఫై, సున్నా కార్బన్ ఉద్గారాల లక్ష్యంతో పని చేస్తూ, సస్టైనబుల్ మొబిలిటీని ప్రోత్సహిస్తోంది. మోటోవోల్ట్ ఇప్పటి వరకు 32,000కుపైగా వాహనాలు సరఫరా చేసి, లక్షల లీటర్ల ఇంధనాన్ని ఆదా చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది.

## ప్రైమ్ వాలీబాల్ లీగ్‌కు స్కాపియా తో మల్టీ-ఇయర్ భాగస్వామ్యం

ఇండియాలో క్రీడాభిమానులను మరింతగా ఆకర్షించేందుకు ఆర్ ఆర్ కేబుల్ ప్రైమ్ వాలీబాల్ లీగ్ నాల్గవ సీజన్ కోసం స్కాపియాతో మల్టీ-ఇయర్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. స్కాపియా 'పవర్డ్ బై' స్పాన్సర్‌గా ముందుకు వచ్చి, లీగ్‌ను కొత్త ఎత్తులకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. అక్టోబర్ 2 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే ఈ సీజన్‌లో తొలిసారి 10 జట్లు పోటీపడనున్నాయి, వీటిలో కొత్తగా చేరిన గోవా గార్డియన్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇది కేవలం క్రీడాకారులకు మాత్రమే కాదు, ప్రేక్షకులకు ప్రయాణానుభూతిని కలిగించే ఒక ప్రత్యేకమైన క్రీడా ప్రయాణంగా మారుతోంది. ట్రావెల్ ఫిన్‌టెక్ రంగంలో గుర్తింపు పొందిన స్కాపియా, ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులతో అనుబంధాన్ని పెంచాలని చూస్తోంది. యువతను లక్ష్యంగా పెట్టుకున్న ఈ లీగ్‌కు స్కాపియాతో కలిసిన కొత్త ప్రయాణం, క్రీడల పరస్పర అనుభూతిని మరింత బలపరచనుంది.

## 'యెహ్ భీ దుబాయ్ హై, బ్రో!'

### కొత్త కోణంలో దుబాయ్‌ను చూపించే క్యాంపెయిన్



విజిట్ దుబాయ్ తాజాగా ప్రారంభించిన 'యెహ్ భీ దుబాయ్ హై, బ్రో!' క్యాంపెయిన్ ద్వారా భారతీయ ప్రయాణికులను దుబాయ్‌ను కొత్తగా అన్వేషించమని ఆహ్వానిస్తోంది. ఈ ప్రచారంలో ప్రఖ్యాత హాస్యనటులు అనుభవ్ సింగ్ బస్సీ మరియు హర్ష్ గుజ్రాల్ దుబాయ్‌లోని తెలిసిన ప్రదేశాలకు బదులు గుర్తింపులేని సుందరతలను అన్వేషిస్తూ కనిపిస్తారు. హట్టా పర్వతప్రాంతాలు, జిప్‌లైన్ అడ్వెంచర్లు, డీప్ డైవ్ దుబాయ్ వంటి ప్రదేశాలలో వారి అనుభవాలు యువతను ఆకట్టుకునే విధంగా వినోదాత్మకంగా చూపబడ్డాయి. ఈ ప్రచారం ద్వారా దుబాయ్ కేవలం లగ్జరీ షాపింగ్, బుర్జ్ ఖలీఫా వరకే కాదు, ప్రతి పర్యటనలో కొత్తతనం ఉన్న ప్రదేశం అని నొక్కి చెబుతోంది. యువతలో ప్రాచుర్యం పొందిన కామెడీ మరియు ట్రావెల్‌ను మిళితం చేసిన ఈ ప్రచారం, స్నేహితులతో కలిసి మరిచిపోలేని క్షణాలను అన్వేషించాలనుకునే వారి కోసం రూపొందించబడింది. దుబాయ్ ఎప్పుడూ కొత్త అనుభవాలను అందించే నగరమని, ఇది తక్కువ సమయంలోనే ఎక్కువ ఆనందాన్ని ఇచ్చే గమ్యస్థలమని ఈ ప్రచారం స్పష్టంగా సూచిస్తోంది.

## పండుగకోసం ఫోన్‌పే ₹11 అగ్నిప్రమాద బీమా ప్లాన్




పండుగ సమయాల్లో అగ్నిప్రమాదాల నుండి రక్షణ కల్పించేందుకు ఫోన్‌పే తమ అగ్నిప్రమాద బీమా ప్లాన్‌ను మళ్లీ ప్రారంభించింది. ఈ పాలసీ ధర కేవలం ₹11 కాగా, ఒక్కే పాలసీలో కుటుంబంలో నలుగురికి (తండ్రి, తల్లి, ఇద్దరు పిల్లలు) ₹25,000 వరకు బీమా అందుతుంది. అక్టోబర్ 12, 2025 నుంచి కొనుగోలు చేసిన తేదీ నుండి 11 రోజుల పాటు ఈ కవరేజ్ అందుబాటులో ఉంటుంది. ఈ పాలసీ ద్వారా ప్రమాదవశాత్తు మృతి, 24 గంటలకుపైగా ఆసుపత్రిలో చేరిక, అలాగే డే కేర్ చికిత్సలకు కవరేజ్ లభిస్తుంది. ఫోన్‌పే యాప్‌లో ఒక్క నిమిషంలోనే పాలసీ కొనుగోలు చేయొచ్చు. ఇది ఖర్చు తక్కువగా ఉండే రక్షణా ప్లాన్‌గా అందుబాటులో ఉండటంతో, పండుగను నిశ్చింతగా జరుపుకునే అవకాశాన్ని అందిస్తోంది. ఫోన్‌పే లిమిటెడ్ (గతంలో ఫోన్‌పే ప్రైవేట్ లిమిటెడ్) భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలలో ఒకటి. భారతదేశంలో ప్రధాన కార్యాలయం కలిగిన దీని ప్రధాన ఉత్పత్తి, ఫోన్‌పే డిజిటల్ చెల్లింపుల యాప్, ఆగస్టు 2016లో ప్రారంభించబడింది.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా హ్యాకథాన్ విజేతలకు డీఎఫ్ఎస్ సెక్రటరీ సత్కారం




2025 సెప్టెంబర్ 22న బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఫిన్‌షీల్డ్ హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలే ముంబైలోని బివోఐ ప్రధాన కార్యాలయంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక సేవల విభాగ కార్యదర్శి శ్రీ ఎం. నాగరాజు, జాయింట్ సెక్రటరీ మనోజ్ అయ్యప్పన్, బివోఐ ఎండి %డ% సీఈఓ రజనీష్ కర్నాటక్, ఐఐటీ హైదరాబాద్ నుండి శోభన్, బివోఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు హ్యాకథాన్ సిరీస్ 2025 లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ద్వారా బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ ఆవిష్కరణలకు ప్రోత్సాహం కలిగించడం లక్ష్యంగా ఉంది.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### సానుకూల సంకేతాలు ఉన్నా మదుపరులు అప్రమత్తత



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ మదుపరులు అప్రమత్తత పాటించారు. సెన్సెక్స్ ఈ ఉదయం 82,147.37 పాయింట్ల (క్రితం ముగింపు 82,159.97) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,776.53-82,370.38 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 10 పాయింట్ల నష్టంతో 82,149.72 వద్ద స్థిర పడింది. నిఫ్టీ 2.15 పాయింట్లు పెరిగి 25,204.50 వద్ద ఉంది. సెన్సెక్స్ 30లో ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ, యాక్సిస్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, టెక్ మహీంద్ర, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

## భారతదేశ బయో ఎకానమీకి ఊతం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23, 2025: టాటా కెమికల్స్ లిమిటెడ్ - టెరీ బయోకెమికల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను టెరీ చైర్మన్ నితిన్ దేశాయ్‌బీ టాటా కెమికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %డ% సిఈఓ ఆర్ ముకుందన్‌బీ టెరీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ విభా ధావన్ ప్రారంభించారు.

టాటా కెమికల్స్ లిమిటెడ్ మరియు ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా స్థాపించబడిన ఈ కేంద్రం, పునరుత్పాదక మొదటి మరియు రెండవ తరం ఫీడ్‌స్టాక్‌ల నుండి ప్లాట్‌ఫామ్ మరియు స్పెషాలిటీ బయోకెమికల్స్ కోసం ఖర్చు-సమర్థవంతమైన, వినూత్న సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడింది. కిణ్వ ప్రక్రియ ఆధారిత జీవరసాయనాల అప్‌స్ట్రీమ్ ఉత్పత్తి కోసం చిన్న, మధ్యస్థ మరియు పెద్ద - వివిధ ప్రమాణాల అత్యాధునిక బయోరియాక్టర్ సౌకర్యాలతో కేంద్రం అమర్చబడింది. ఇవి పైలట్-స్కేల్ డౌన్‌స్ట్రీమ్ రికవరీ సిస్టమ్‌ల ద్వారా పూరకంగా ఉంటాయి, ఇవి అధునాతన పరిశోధన మరియు అభివృద్ధిని సాధ్యం చేస్తాయి. కలిసి, ఈ సౌకర్యాలు ఇంటిగ్రేటెడ్ బయోప్రాసెస్ టెక్నాలజీలను ప్రదర్శన స్థాయిలో ధృవీకరించడానికి ఒక వేదికను అందిస్తాయి - వాణిజ్యీకరణ వైపు ఒక కీలకమైన అడుగు. టెరీ చైర్మన్ నితిన్ దేశాయ్ తన స్వాగత ప్రసంగంలో, "భారతదేశ రసాయన పరిశ్రమ ఒక కీలక దశలో ఉంది. 2040 నాటికి 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు మార్కెట్ లక్ష్యాన్ని సాధించడానికి మరియు మన వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి, మనం శిలాజ ఆధారిత ప్రక్రియల నుండి స్థిరమైన ప్రత్యామ్నాయాలకు మారాలి. టాటా కెమికల్స్%-%టెరీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, పారిశ్రామిక అనువర్తనంతో శాస్త్రీయ ఆవిష్కరణలను వివాహం చేసుకోవడం ద్వారా ఆ దిశలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది" అని అన్నారు.

## రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కోసం

### జైడస్ - పింకాథాన్ ఒప్పందం



ముంబై : ప్రపంచ ఆవిష్కరణల నేతృత్వంలోని ఆరోగ్య సంరక్షణ సంస్థ జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ మరియు భారతదేశంలో అతిపెద్ద మహిళా పరుగు అయిన పింకాథాన్, రొమ్ము క్యాన్సర్ మరియు మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి తమ దేశవ్యాప్త సహకారాన్ని నేడు ప్రకటించాయి. ఈ చౌరవ జైడస్ యొక్క "సులభమైన పరీక్ష" ప్రచారంలో భాగం, ఇప్పుడు దాని రెండవ ఎడిషన్‌లో ఉంది, ఇది ప్రతి నెలా 3 నిమిషాల స్వీయ-రొమ్ము పరీక్ష ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలను ఎలా కాపాడుతుందో నొక్కి చెబుతుంది. ఈ ప్రయత్నంలో భాగంగా, జైడస్ పింకాథాన్ 2025%-%26లో ఆరు ప్రధాన నగరాల్లో పర్యటించనుంది, దేశవ్యాప్తంగా 30,000 మందికి పైగా మహిళలను నిమగ్నం చేస్తుంది. ఈ ప్రయాణం 2025 డిసెంబర్ 21న బికెసి లోనిఎంఎంఆర్‌డిఏ గ్రౌండ్స్‌లో 10వ ఎడిషన్ ముంబై పింకాథాన్‌తో ప్రారంభమవుతుంది, ఆ తర్వాత బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా మరియు చెన్నైలు జరుగుతాయి.

జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షార్విల్ పటేల్, జైడస్ ఫౌండేషన్ వైస్-చైర్‌పర్సన్ మేహా పటేల్, పింకాథాన్ వ్యవస్థాపకురాలు నటుడు మరియు ప్రఖ్యాత ఫిట్‌నెస్ ఐకాన్ మిలింద్ సోమన్ మరియు ఇన్విన్సిబుల్ ఉమెన్ వ్యవస్థాపకురాలు అంకితా కోన్వర్ ఈ అధికారిక కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రోత్సహించాలనే దాని లక్ష్యాన్ని హైలైట్ చేస్తూ, ఈ కార్యక్రమం పట్ల వారు తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా స్వీయ-రొమ్ము పరీక్ష యొక్క ప్రాముఖ్యతను మరియు రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం గురించి అవగాహన పెంచడంలో జైడస్ పింకాథాన్ కీలక పాత్రను వారు ప్రత్యేకంగా హైలైట్ చేశారు.

## స్క్వాడ్ ఫోర్జింగ్ ఇండియా నుంచి 25,000వ ఎయిర్‌క్రాఫ్ట్ వీల్

AEQUS
ecosystems of efficiency

బెళగవి : ఏరోస్పేస్ పరిశ్రమ కోసం ప్రెసిషన్-ఫోర్జ్ భాగాలను తయారు చేయడంలో నిమగ్నమైన అక్యూస్ ఫోర్జింగ్ జాయింట్ వెంచర్, స్క్వాడ్ ఫోర్జింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ("స్క్వాడ్"), ఇటీవల ఇక్కడి తన ప్లాంట్‌లో తయారు చేయబడిన 25,000వ ఎయిర్‌క్రాఫ్ట్ వీల్‌ను విడుదల చేసింది. స్క్వాడ్ పరిశ్రమలో తనను తాను ప్రత్యేకంగా గుర్తించడానికి అవసరమైన అన్ని ధృవపత్రాలు మరియు సామర్థ్యాలతో గ్లోబల్ ఓఈఎం లకు సేవలందించే గ్లోబల్ ఏరోస్పేస్ సరఫరా గొలుసు ప్లేయర్‌గా స్థిరపడింది.

ఏక్యూస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ %డ% సిఈఓ అరవింద్ మెల్లిగేరి మాట్లాడుతూ : "ఈ ప్రధాన మైలురాయిని సకాలంలో సాధించడం వల్ల స్క్వాడ్ ఫోర్జింగ్ ఇండియాలో కస్టమర్ దృష్టిని నొక్కి చెబుతుంది, అన్ని ప్రాజెక్టులు కస్టమర్ అవసరాలకు అనుగుణంగా పూర్తవుతాయి. మరింత సంతృప్తికరమైన విషయం ఏమిటంటే, ఏక్యూస్ ఏరోస్పేస్ క్లస్టర్‌లో ఎండ్-టు-ఎండ్‌ను ఉపయోగించుకుని అనేక ఉత్పత్తులపై 100% దేశీయ విలువ జోడింపును సాధించగలిగింది, ఇందులో చక్రాలు కూడా ఉన్నాయి, ఇది బెలగావిలోని ఏరోస్పేస్ పర్యావరణ వ్యవస్థ యొక్క ప్రత్యేక విలువ ప్రతిపాదనను ప్రతిబింబిస్తుంది." అన్నారు.

## ఊహించని మోసాలపై గమనించండి, ఉత్సవ ఖర్చులను రక్షించండి



ఉత్సవ కాలంలో ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లు అధికమవుతున్న సమయంలో, నకిలీ డీల్స్, తప్పుడు మెసేజ్‌లు మరియు మోసపూరిత లింకులు వినియోగదారులకు ముప్పుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో, అమెజాన్ ఇండియా ం హోంశాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) తో కలిసి ం "స్కాం ఫ్రీ సెప్టెంబర్" పేరిట అవగాహన కార్యక్రమాలు ప్రారంభించింది. దీనివల్ల వినియోగదారులు నకిలీ మెసేజ్‌లు, ఆర్డర్ ధృవీకరణ పేరుతో వచ్చే మోసాలను ముందుగానే గుర్తించి, భద్రంగా కొనుగోలు చేయగలుగుతారు. నకిలీ మోసాల్లో ఎక్కువగా "ఆర్డర్ వెరిఫికేషన్," "ఖాతా సస్పెండ్," లేదా "ఫీజు చెల్లించాలి" వంటి హెచ్చరికలతో పీచదింపులు ఉంటాయి. అమెజాన్ ఎప్పుడూ ఫోన్ లేదా ఇమెయిల్ ద్వారా చెల్లింపులు అడగదు, గిఫ్ట్ కార్డులు కొనమని ఒత్తిడి చేయదు, లేదా సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయమని కోరదు. వినియోగదారులు అమెజాన్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో 'మీ ఆర్డర్లు' విభాగం చెక్ చేసి, సందేహాస్పద మెసేజ్‌లను తక్షణమే నివేదించాలి. అమెజాన్ బలమైన భద్రతా వ్యవస్థలతో మోసాలను అడ్డుకోవడానికి భారీగా పెట్టుబడి పెడుతోంది. లక్షలాది ఫిషింగ్ వెబ్‌సైట్లు, వేల ఫోన్ నంబర్లను 2024లో తొలగించింది. అమెజాన్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారానే కొనుగోలు ప్రారంభించి పూర్తి చేయడం ద్వారా వినియోగదారులు 'ఏ-టు-జెడ్ గ్యారంటీ'తో రక్షణ పొందవచ్చు. అనుమానం వచ్చిన ప్రతీసారి

## లెక్స్ గ్లోబల్ ప్రారంభించిన ఫిజిక్స్‌వాలా

### న్యాయ విద్యను పరిశ్రమకు అనుసంధానించేందుకు ముందడుగు




ఫిజిక్స్‌వాలా తన నూతన న్యాయ విద్యా విభాగమైన లెక్స్ గ్లోబల్ ను ఢిల్లీలో ప్రారంభించింది. ఇది సంప్రదాయ న్యాయ విద్య మరియు ప్రాథమిక నైపుణ్యాల మధ్య గల అంతరాన్ని పూరించడానికి ఏర్పాటు చేయబడింది. పెరుగుతున్న స్టార్టప్‌లు, గ్లోబల్ డీల్‌లు, కంప్లయెన్స్ అవసరాలు, మరియు మేధసంపత్తి ఆధారిత రంగాల్లో న్యాయ నైపుణ్యాలపై డిమాండ్ పెరుగుతుండటంతో, లెక్స్ గ్లోబల్ వంటి ప్రాక్టికల్ శిక్షణా వేదిక అవసరం మరింత స్పష్టమవుతోంది. లెక్స్ గ్లోబల్ నాలుగు ముఖ్య సర్టిఫికేషన్లు అందిస్తోంది: కాంట్రాక్ట్ డ్రాఫ్టింగ్ %డ% నెగోషియేషన్, విలీనాలు %డ% స్వాధీనాలు, మేధో సంపత్తి హక్కులు , మరియు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం . ఈ కోర్సులు ఎన్ఎస్డిసి మరియు ప్రముఖ న్యాయ సంస్థల సహకారంతో రూపొందించబడ్డాయి. పాఠ్యక్రమాలు రికార్డెడ్ సెషన్లు, లైవ్ ఫ్యాకల్టీ ఇంటరాక్షన్లు, కేస్ స్టడీస్, సిమ్యులేషన్లు మరియు క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్‌లతో కూడి ఉండి విద్యార్థులకు అనుభవాత్మక పరిజ్ఞానం కల్పిస్తాయి.

ప్రస్తుతానికి 6-8 వారాల మైక్రో-సర్టిఫికేషన్లుగా ప్రారంభమైన లెక్స్ గ్లోబల్, భవిష్యత్తులో అభివృద్ధి చెందిన ప్రోగ్రాములు, స్టాకబుల్ క్రెడెన్షియల్స్, మరియు డిప్లొమా కోర్సులతో విస్తరించాలనే లక్ష్యంతో ఉంది. ఇది న్యాయ విద్యార్థులే కాదు, తొలినాళ్ల న్యాయవాదులు, కార్పొరేట్ లీగల్ టీమ్‌లు, ఇన్-హౌస్ కౌన్సిల్స్ వంటి న్యాయ రంగంలోని ప్రొఫెషనల్స్‌కి కూడ ఫలకరమైన ఉపాధి అవకాశాలను కల్పించగలదని సంస్థ తెలిపింది.

## జీఎస్టీతో బంపర్ బచత్: అమెజాన్ గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ ప్రారంభం




దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణలను పురస్కరించుకొని, అమెజాన్ ఇండియా చజీఎస్టీ బచాట్ ఉత్సవ్ పేరిట ప్రత్యేక స్టోర్‌ఫ్రంట్‌ను ప్రారంభించింది. గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ పేరుతో ఈ స్టోర్‌ఫ్రంట్‌లో హోమ్ అప్లయాన్సులు, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య సంరక్షణ, దైనందిన అవసరాలు, ఫ్యాషన్ తదితర విభాగాలలో జీఎస్టీ పొదుపులతో కూడిన ఉత్పత్తులు లభించనున్నాయి. ఇది సెప్టెంబర్ 23న ప్రారంభమయ్యే అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025కి ముందస్తు శుభారంభం కావడం విశేషం. ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 22 అర్ధరాత్రి నుండి ముందస్తు యాక్సెస్ కూడా ఉంది.

ఈ స్టోర్‌లో జీఎస్టీ పొదుపుల గుర్తింపునకు "ప్రైమ్ డీల్ ం జీఎస్టీ సేవింగ్స్" లేదా "జీఎస్టీ పొదుపులతో వ్యవహరించండి" బ్యాడ్జ్‌లను ఉత్పత్తులపై చూపించనున్నారు. ప్రైమ్ డీల్స్‌తో పాటు, నో-కాస్ట్ ఇఎమ్ఐ, అమెజాన్ పే రివార్డ్స్ గోల్డ్ ద్వారా ప్రైమ్ మెంబర్స్‌కి 5% వరకు ఖచ్చితమైన క్యాష్‌బ్యాక్ వంటి ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో వినియోగదారులు తమ కొనుగోళ్లలో గణనీయ-ంమైన పొదుపు సాధించవచ్చు. అమెజాన్ విక్రేతలకు కొత్త జీఎస్టీ రేట్లకు అనుగుణంగా ఉత్పత్తుల జాబితాలను సవరించేందుకు అవసరమైన మద్దతును అందిస్తోంది. కొన్ని కేటగిరీలలో ఆటోమేటిక్‌గా జీఎస్టీ రేట్లను నవీకరిస్తోంది. అలాగే, విక్రేతల కోసం ట్యాక్స్ కోడ్‌లపై మాస్టర్ క్లాసుల వంటి శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. ఈ ఉత్సవ కాలంలో ఐఫోన్ 15 ₹43,749కి, గెలాక్సీ %ూ%24 అల్ట్రా ₹71,999కి లభించనుండగా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, హోం ఉత్పత్తులపై 80% వరకు డిస్కౌంట్లు లభించనున్నాయి. అదనంగా, ఎస్బిఐ కార్డులతో 10% తక్షణ డిస్కౌంట్, ఇతర బ్యాంకుల ప్రత్యేక ఆఫర్లు, అమెజాన్ పే ఐసిఐసిఐక్రెడిట్ కార్డు ద్వారా అనేక క్యాష్‌బ్యాక్‌లు కూడా ఉన్నాయి. ఈ జీఎస్టీ బచత్ ఉత్సవం భాగంగా, వినియోగదారులు నవరాత్రి మరియు దసరా స్టోర్లో పండుగలతో సంబంధిత వస్తువులపై కనీసం 50% తగ్గింపుతో ప్రత్యేక డీల్స్‌ను ఆస్వాదించవచ్చు. సంప్రదాయ డెకరేషన్, లేటెస్ట్ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ వస్త్రాలు, పూజా సామగ్రి వంటి అనేక విభాగాల్లో నూతన ఉత్పత్తులు పరిచయం జరగనుంది. మొత్తం 30,000కి పైగా కొత్త లాంచ్‌లు, లక్షకు పైగా ఉత్పత్తులు ఈ ఫెస్టివల్‌లో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ పండుగ ఖర్చులను బుద్ధిగా ప్లాన్ చేసుకుంటూ, అధిక విలువ గల వస్తువులపై కూడా భద్రతా మరియు ఆదాయపూర్వకంగా షాపింగ్ చేసుకునే అవకాశం పొందనున్నారు.

## ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ తో జీఎస్టీ సంస్కరణల ప్రయోజనం



ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ జీఎస్టీ సంస్కరణల పూర్తి ప్రయోజనాన్ని అందరికీ అందించింది, దీని వలన బీమా మరింత అందుబాటులోకి మరియు సరసమైనదిగా మారింది. దీని ప్రకారం, ఆరోగ్య బీమా, వ్యక్తిగత ప్రమాద %డ% ప్రయాణ బీమా వంటి ఉత్పత్తులకు వ్యక్తిగత వినియోగదారులకు నికర ఖర్చు తగ్గించబడింది, అదే పాలసీ కవరేజ్ %డ% క్లెయిమ్‌ల సర్వీసింగ్ ప్రమాణాలను కొనసాగిస్తోంది. జిఎస్ టి మినహాయింపు కొత్త పాలసీలు, పోర్టబిలిటీ అలాగే మైగ్రేషన్ కేసులకు వర్తిస్తుంది, మొదటిసారి కొనుగోలు చేసేవారితో సహా వ్యక్తిగత పాలసీదారులు ఈ వర్గాలలో తక్కువ బీమా ప్రీమియంల నుండి ప్రయోజనం పొందేందుకు వీలు కల్పిస్తుంది. దీనితో, '2047 నాటికి అందరికీ బీమా' అనే ప్రభుత్వ దార్శనికతకు మేము మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. అని ఓ ప్రకటనలో తెలిపింది.

## 97వ పర్సంటైల్ స్టాండింగ్‌ను సాధించిన హెక్సావేర్

HEXAWARE

ముంబై : గ్లోబల్ ఐటీ సొల్యూషన్స్ మరియు సర్వీసెస్ ప్రొవైడర్ అయిన హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఎస్ అండ్ పి గ్లోబల్ కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ లో 100కి 83 స్కోర్‌ను నమోదు చేసింది, సెప్టెంబర్ 15, 2025 నాటికి కంపెనీని దాని పరిశ్రమలో 97వ పర్సంటైల్‌లో ఉంచింది. అదే పరిశ్రమ విశ్వంలో, ప్రస్తుత సగటు స్కోరు 34/100. "కీలకమైన దృష్టి మరియు స్థిరమైన అమలు దీర్ఘకాలిక ఫలితాలకు దారి తీస్తుంది. 83 అనేది మేము సంస్థను ఎలా నడుపుతామో ప్రతిబింబించే కొలత ఫలితం," అని హెక్సావేర్ సిఈఓ %డ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ శ్రీకృష్ణ అన్నారు. "మేము స్పష్టమైన లక్ష్యాలను మరియు పురోగతిని ప్రచురిస్తూనే ఉంటాము మరియు క్లయింట్లు మరియు సహోద్యోగుల కోసం ఫలితాలకు మా పనిని అనుసంధానిస్తాము."అని వ్యాఖ్యానించారాయన.

## మల్లారెడ్డి యూనివర్సిటీ-థండర్‌ప్లస్ మధ్య ఈవీ ఒప్పందం కుదురు



2025 సెప్టెంబర్ 23న మల్లారెడ్డి డీమ్డ్ టు బి యూనివర్సిటీ మరియు థండర్‌ప్లస్ కలిసి ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాల) రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల కోసం ప్రత్యేక ఈవీ పాఠ్య ప్రణాళికలు రూపొందించబడతాయి మరియు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్పు, ఉద్యోగ అవకాశాల ద్వారా పరిశ్రమ అనుభవం కల్పించనున్నారు. ఇంజినీర్ల దినోత్సవ సందర్భంగా థండర్‌ప్లస్ సీఈఓ రాజీవ్ వైఎస్ఆర్‌కు భారత ఈవీ రంగాభివృద్ధిలో ఆయన సేవల కోసం సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జేబీటీ మారెల్ గ్లోబల్ ప్రొడక్షన్ కేంద్రం ప్రారంభం




2025 సెప్టెంబర్ 23న మహారాష్ట్రలోని పుణెలో జేబీటీ మారెల్ తమ గ్లోబల్ ప్రొడక్షన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా భారతదేశం మరియు ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లో ఆహార ప్రాసెసింగ్ రంగానికి ఉన్న వేగంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు అత్యాధునిక, స్థిరమైన పరిష్కారాలను అందించేందుకు కంపెనీ కృషి చేస్తుంది. జేబీటీ మారెల్ సీఈఓ బ్రియాన్ డెక్ మరియు ఇతర గ్లోబల్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలో జరుగుతున్న వృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ కేంద్రం "భవిష్యత్తు ఆహారాన్ని రూపుదిద్దడమే లక్ష్యం"గా పని చేస్తూ దేశీయంగా మరియు ఎగుమతులకు తోడ్పాటునిస్తుంది.

## సేల్స్‌ఫోర్స్ - ఓర్రా ఫైన్ జువెలరీ భాగస్వామ్యం




ముంబయి, సెప్టెంబర్ 23, 2025 %-% భారత ప్రముఖ డైమండ్ జువెలరీ బ్రాండ్ అయిన ఓర్రా ఫైన్ జువెలరీ, ప్రపంచంలో నెం.1 ఎఐ సీఆర్ఎం అయిన సేల్స్‌ఫోర్స్‌తో కలిసి 'ఓర్రా కనెక్ట్ చేయబడింది' పేరుతో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా 90కి పైగా స్టోర్లు, డిజిటల్ ప్లాట్‌ఫారాలపై వినియోగదారులకు వ్యక్తిగతీకృత, సమగ్ర అనుభవాలు అందించనున్నారు. ఓర్రా కనెక్ట్ చేయబడింది ద్వారా కంపెనీ 30 లక్షలకు పైగా వినియోగదారుల డేటాను ఏకీకృతం చేసి, ఎఐ ఆధారిత రికమెండేషన్లు, మార్కెటింగ్ ఆప్టిమైజేషన్, మరియు అమ్మకాలు పెంచే వ్యూహాలను అమలు చేస్తోంది. సేల్స్ క్లౌడ్, సర్వీస్ క్లౌడ్, మార్కెటింగ్ క్లౌడ్, టాబ్లూ వంటి టూల్స్ ద్వారా లీడ్ మేనేజ్‌మెంట్, కొనుగోలు అనంతర అనుభవం, మరియు లోయల్టీను మెరుగుపరుస్తోంది. ఈ కొత్త దృష్టికోణం ఓర్రా కంపెనీని డేటా ఆధారిత, హై-ఎంగేజ్‌మెంట్ అనుభవాల వైపు నడిపిస్తుంది, మరియు జువెలరీ రీటెయిల్ రంగంలో డిజిటల్ ఇన్నొవేషన్‌కు మార్గదర్శకంగా నిలుస్తుంది.

## అమీంజీ రబ్బర్ ఐపీఓ ప్రారంభం: ₹30 కోట్ల అంచనా

Ameenji
Excellence. Endurance.
AMEENJI RUBBER LIMITED

సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అమీంజీ రబ్బర్ లిమిటెడ్ సంస్థ ₹30 కోట్ల విలువైన ఐపీఓను సెప్టెంబర్ 26 నుండి 30, 2025 మధ్య కాలంలో విడుదల చేస్తోంది. ఒక్కో షేర్‌కు ₹95 నుండి ₹100 ధరను నిర్ణయించగా, ముఖ విలువ ₹10. ఈ ఐపీఓ ద్వారా కొత్త యంత్రాలు కొనుగోలు, కన్వేయర్ బెల్టింగ్ యూనిట్ ఏర్పాటుకు పెట్టుబడి, అప్పుల నివారణ మరియు సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం నిధులను వినియోగించనున్నారు. కంపెనీ ప్రధానంగా రైల్వేలు, మెట్రో ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపాయాల కోసం రబ్బర్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఏడాది ఆదాయం ₹94.05 కోట్లు, లాభం ₹8.03 కోట్లు నమోదు చేసుకుంది. బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారంపై షేర్లు లిస్టింగ్ కానున్నాయి.

## ఎంజీ మోటార్స్ బ్యాటరీ అసెంబ్లీని 80% మహిళలే నడుపుతున్నారు



జెఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా గుజరాత్ హాలోల్‌లోని తమ బ్యాటరీ అసెంబ్లీ షాప్‌లో 80% మహిళలతో నిర్వహణ జరిపే గొప్ప మైలురాయిని చేరింది. ఎంజీ కోమెట్, ఎంజీ విండ్సర్ వంటి విద్యుత్ వాహనాల బ్యాటరీ ప్యాక్‌లను రోజుకు సగటున 140 యూనిట్ల చొప్పున ఉత్పత్తి చేస్తూ, మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 41% మహిళల్ని ఉద్యోగులుగా నియమించి లింగ సమానతకు నిదర్శనంగా నిలుస్తోంది. బ్యాటరీ అసెంబ్లీ ప్రక్రియలో వోల్టేజ్ టెస్ట్ నుండి మాడ్యూల్ అసెంబ్లీ, వెల్డింగ్, బస్ బార్ ఫిక్సింగ్ వరకు ప్రతి దశలో అత్యధిక నాణ్యత, భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారు. "ఈవీ సహీ హై" అనే ఉద్దేశంతో, మహిళలే ముందుండి నూతనతను నడిపిస్తున్నారు.

### ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించి జాతీయ ఆయుర్వేద దినోత్సవం జరిపింది




జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని, డాబర్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 153 ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా వేలాది మందికి ఆయుర్వేద వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహాలు, ఆరోగ్య పరీక్షలు అందించబడ్డాయి. జీవనశైలిలో మార్పులు, ఆయుర్వేద మూలికల వాడకంతో ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. డాబర్ ఆయుర్వేదాన్ని ప్రతివ్యక్తికి చేరవేయాలనే సంకల్పంతో నడుస్తోంది. ఆరోగ్య శిబిరాలు, విద్యా కార్యక్రమాలు మరియు పరిశోధనలతో సహా వివిధ కార్యక్రమాల ద్వారా ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంలో డాబర్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆరోగ్యకరమైన భారతదేశానికి గణనీయంగా దోహదపడటానికి ఆయుర్వేద శక్తిని ఉపయోగించుకోవడానికి కంపెనీ అంకితభావంతో ఉంది.

## ఆక్సిస్ బ్యాంక్ ప్రారంభించిన "దిల్ సే ఓపెన్ సెలబ్రేషన్స్"




ఆక్సిస్ బ్యాంక్ సెప్టెంబర్ 2025 నుంచి ప్రారంభించిన "దిల్ సే ఓపెన్ సెలబ్రేషన్స్ 2025" అనే పాన్-ఇండియా ఉత్సవ ప్రచారం ద్వారా వినియోగదారులకు నవరాత్రి, దీపావళి, క్రిస్మస్ వంటి పండుగల కాలమంతా ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు మరియు రివార్డులు అందించనుంది. ఈ ప్రచారం క్రెడిట్ కార్డుల ద్వారా షాపింగ్, ట్రావెల్, డైనింగ్, లైఫ్‌స్టైల్‌లలో పలు ప్రముఖ బ్రాండ్లతో భాగస్వామ్యంతో సాగనుంది. పెద్ద మొత్తాల కొనుగోళ్లపై తక్కువ వడ్డీకి ఈఎంఐలు కూడా లభిస్తాయి. ఇది కేవలం బ్యాంకింగ్ పరిమితికి మాత్రమే కాకుండా, భారతీయుల సంబరాల లోతులను ప్రతిబింబిస్తూ వారితో భావోద్వేగంగా మమేకమయ్యే ప్రయత్నంగా ఉందని బ్యాంక్ ప్రకటించింది. "దిల్ సే ఓపెన్" తత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ, వినియోగదారుల జీవితాల్లో ప్రతి ఉత్సవాన్ని మరింత ప్రత్యేకం చేయడం ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యం.

# కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్..

## రాహుల్ గాంధీ గురించేనంటూ భాజపా సెటైర్లు



**న్యూఢిల్లీ :** శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ చవిచూసిన రాజకీయ అస్థిరతలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించే పోస్టు పెట్టారని భాజపా సెటైర్ వేయగా.. కొంతమంది వ్యక్తుల ఆలోచనాశక్తిని పెంచాలని తాను కోరుకుంటున్నట్లు తివారీ కౌంటర్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..?

"2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఇప్పుడు ఫిలిప్పైన్స్‌లో ఫెర్దినాండ్ మార్కోస్ జూనియర్‌కు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ప్రత్యేక అధికారాలు జెన్-ఎక్స్, వై, జీకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని నెపోకిడ్స్ హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అలాగే సవాళ్లు ఎదుర్కొంటున్న రాజవంశాల గురించి ప్రస్తావించారు. ఈ పోస్టుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "కాంగ్రెస్ సీనియర్ నేత, అసమ్మతి గ్రూపు జీ-23 సభ్యుడైన మనీశ్ తివారీ.. భారత రాజకీయాల్లో తిరుగులేని నెపోకిడ్ రాహుల్ గాంధీ ని లక్ష్యంగా చేసుకున్నారు. జెన్-జీ సంగతి పక్కనపెడితే.. పార్టీ సీనియర్ నేతలే రాహుల్ అనుసరిస్తోన్న తిరోగమన రాజకీయాల పట్ల విసిగిపోయారు" అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్గతంగానే వ్యతిరేకత ఉందనే అర్థంలో రాసుకొచ్చారు. దీనిపై తివారీ కౌంటర్ ఇచ్చారు. "కొంతమంది ఆలోచనా శక్తి పెరగాలని నేను ఆ దేవుడిని కోరుకుంటున్నాను. దక్షిణ, తూర్పు ఆసియాలో జరుగుతున్న పరిణామాలు జాతీయభద్రతా ప్రభావాలను కలిగి ఉన్నాయి. అవి ఎందుకు జరుగుతున్నాయో సరైన కోణంలో అర్థం చేసుకోవాలి" అని సూచించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ కు సమర్థ నాయకత్వం కావాలని, సంస్థాగతంగా పునర్నిర్మాణం జరగాలని కొందరు సీనియర్ నేతలు పార్టీని బహిరంగంగానే విమర్శించిన సంగతి తెలిసిందే. ఆ నేతల గ్రూపును జీ-23గా పిలుస్తున్నారు.

# ఆయుష్మాన్ భారత్ ఓ విప్లవం

### ప్రజారోగ్య రంగ పథకంఅమల్లోకి వచ్చి ఏడేళ్లు
### ప్రజలందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం
### లబ్ధిదారులకు ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరిస్తుందని ప్రధాని హర్షం
### ఎక్స్ వేదిక పలు కీలక వ్యాఖ్యలు చేసిన మోడీ




న్యూఢిల్లీ : పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ఓ విప్లవమని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఆ పథకం ప్రజారోగ్య రంగంలో విప్లవాన్ని సృష్టించిందని, లబ్ధిదారులకు ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరిస్తుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ అమల్లోకి వచ్చి నేటితో ఏడు సంవత్సరాలు పూర్తి కాగా, మోదీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

**అలా తీసుకున్న ఓ చొరవ!**

"నేటితో మనం ఆయుష్మాన్ భారత్ పథకం మొదలుపెట్టి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాం. ఇది భవిష్యత్తు అవసరాలను ముందుగానే ఊహించి, ప్రజలకు అత్యున్నత నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధరించడంపై దృష్టి సారించి తీసుకున్న ఒక చొరవ. భారత్ ప్రజారోగ్య రంగంలో ఒక విప్లవాన్ని చూస్తోంది. ఆయుష్మాన్ భారత్ ఆర్థిక రక్షణ, గౌరవాన్ని నిర్ధరించింది" అని మోదీ తెలిపారు.

**55 కోట్లకుపైగా పౌరులకు వర్తింపు**

"సాంకేతికత, మానవ సాధికారతను భారత్ ఎలా మరింత ముందుకు తీసుకువెళుతుందో ఆ పథకం ప్రపంచానికి చూపించింది" అని మోదీ అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పోస్టు రీపోస్ట్ చేస్తూ మోదీ రాసుకొచ్చారు. ఆయుష్మాన్ భారత్ పథకం 55 కోట్లకు పైగా పౌరులకు వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య హామీ పథకంగా ప్రశంసించింది. ఇప్పటివరకు 42 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యాయని చెప్పింది.

**లక్షలాది కుటుంబాలను రక్షించిన ఆయుష్మాన్ భారత్**

ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల ప్రభుత్వ ఆరోగ్య వ్యయం 29 శాతం నుంచి 48 శాతానికి పెరిగిందని, ప్రజల ఖర్చు 63 శాతం నుంచి 39 శాతానికి తగ్గిందని చెప్పింది. అనారోగ్యం సమయంలో లక్షలాది కుటుంబాలను రక్షించిందని వెల్లడించింది. అనారోగ్యం వచ్చినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ధ్యేయంతో మొదలుపెట్టామని తెలిపింది. ఏటా ఆరు కోట్లకు పైగా కుటుంబాలను రక్షించిందని పేర్కొంది.

**ఆయుష్మాన్ భారత్ పథకం**

యుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని 2018 సెప్టెంబర్‌లో కేంద్రం లాంఛనంగా ప్రారంభించింది. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు లబ్ధి పొందుతారు. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్యబీమా లభిస్తుంది. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు.

ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. సీజీహెచ్ఎస్, ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్‌స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ పథకాల కింద ఉన్న వయోవృద్ధులు వాటిని గానీ, ఏబీపీఎంజేఏవైని గానీ ఎంచుకోవచ్చు. ప్రైవేటు వైద్య ఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి సభ్యునికి ఆయుష్మాన్ కార్డు అందిస్తారు. ఈ కార్డుతో ఆసుపత్రిలో చేరినప్పుడు రూ. 5లక్షల వరకు వైద్యసేవలు ఉచితం.

# ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు సహకరించండి

### విప్రో క్యాంపస్ నుంచి వాహనాలను అనుమతించండి- అజీమ్ ప్రేమ్‌జీకి కర్నాటక సీఎం లేఖ



**బెంగళూరు:** బెంగళూరులో ట్రాఫిక్ రద్దీపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో రద్దీని నియంత్రించేందుకు సిద్ధరామయ్య సర్కారు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ కి సీఎం లేఖ రాశారు.

బెంగళూరులోని విప్రో క్యాంపస్ లోపలి నుంచి కొన్ని వాహనాలను అనుమతించాలని కోరారు. దీనివల్ల ఆ చుట్టుపక్కల రహదారులపై ట్రాఫిక్ రద్దీ 30శాతం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది మొత్తంలో వాహనాలను అనుమతించినా ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని సిద్ధరామయ్య లేఖలో పేర్కొన్నారు.

ఐటీ సంస్థలకు నెలవైన బెంగళూరులోని ఔటర్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంపై ప్రయాణికులు, పౌర సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బెంగళూరులో రోడ్ల పరిస్థితిపై 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే.

'గతంలో ఇంటినుంచి కార్యాలయానికి వెళ్లి రావడం తేలికగా ఉండేది. ఇప్పుడు అది కఠినంగా మారిపోయింది. ఆఫీసుకు రావాలంటే మా ఉద్యోగులకు గంటన్నర పడుతుంది. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండిపోయాయి. గత ఐదేళ్లలో ఈ పరిస్థితుల్లో మార్పేమీ రాలేదు. మేము ఇక్కడినుంచి వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాం' అంటూ రాజేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టుపై పలువురు నేతలు సైతం స్పందిస్తుండడంతో రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రధాని ఉండే రోడ్డులోనూ గుంతలు: డీకే శివకుమార్ విమర్శలు

బెంగళూరులో గుంతల రోడ్లపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ ని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెంగళూరులోని అన్ని రహదారులపై మరమ్మతులు చేయడానికి అధికారులకు నెల రోజుల గడువు విధించారు. గడువు లోపు పనులు పూర్తి చేయకపోతే చీఫ్ ఇంజినీర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీకి లేఖ రాశారు.

# త్వరలో వందే భారత్ స్లీపర్..!

### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ : వ**ందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.

ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

# కొందరు జడ్జీలు విధినిర్వహణ సరిగ్గా లేదు'

### - హైకోర్టు న్యాయమూర్తులపై సుప్రీం అసంతృప్తి
### డెస్క్‌లో ఫైళ్లు పేరుకుపోకుండా చూసుకోవాల్సిన నిర్వహణ వ్యవస్థ లేదా? అని ప్రశ్న
### హైకోర్టుల పట్ల స్కూల్ ప్రిన్సిపల్‌లా వ్యవహరించకూడదనుకుంటున్నాం



**న్యూఢిల్లీ :** హైకోర్టు న్యాయమూర్తులపై అంసతృప్తి వ్యక్తం చేసింది సుప్రీంకోర్టు. కొందరు జడ్జీలు తమ విధులను సరిగ్గా నిర్వహించడం లేదని విచారం వ్యక్తం చేసింది. హైకోర్టుల పట్ల స్కూల్ ప్రిన్సిపల్‌లా వ్యవహరించకూడదని అనుకుంటున్నట్లు చెప్పింది. వారి డెస్క్‌లో ఫైళు పేరుకుపోకుండా చూసుకోవాల్సిన నిర్వహణ వ్యవస్థ ఉండాలని, పనితీరును మూల్యాంకనం చేసుకోవాలని సూచించింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు అభిప్రాయపడింది. "పగలు, రాత్రి అని తేడా లేకుండా పని చేస్తూ కేసులను పరిష్కరించే న్యాయమూర్తులు కొందరు ఉన్నారు. కానీ అదే సమయంలో మరికొందరు న్యాయమూర్తులు మాత్రం దురదృష్టవశాత్తు వారి విధులను కూడా నిర్వర్తించలేకపోతున్నారు. కారణాలు ఏవైనా కావచ్చు. ఒక న్యాయమూర్తి ఓ క్రిమినల్ అప్పీల్‌ను విచారిస్తున్నారని అనుకుంటే ఆయన ఒకే రోజులో 50 కేసులను పరిష్కరించాలని మేము ఆశించట్లేదు. ఒక క్రిమినల్ అప్పీల్‌ను ఒక రోజులో నిర్ణయించడం కూడా చాలా గొప్ప విజయం. కానీ అదే బెయిల్ విషయంలో ఒక రోజులో ఒక అప్పీల్‌ను మాత్రమే నిర్ణయిస్తానని అంటే మాత్రం ఆయన ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. స్కూల్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించాలని మా ఉద్దేశం కాదు. న్యాయమూర్తులు వారి ముందున్న పని ఏంటి? వారు ఎంత పని నిర్వర్తించాలి? అనే దానిపై తెలుసుకోవటానికి మార్గదర్శకాలు ఉండాలి. న్యాయవ్యవస్థ నుంచి ప్రజలకు చట్టబద్ధమైన అంచనా ఆశిస్తుంటారు." అని సుప్రీం కోర్టు వ్యాఖ్యనించింది

'కొందరికి అనవసరంగా కేసులను వాయిదా వేసే అలవాటు'

కొంతమంది న్యాయమూర్తులకు అనవసరంగా కేసులను వాయిదా వేసే అలవాటు ఉందని, ఇది న్యాయమూర్తుల ప్రతిష్టకు ప్రమాదకరం అని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. క్రిమినల్ కేసులో కొంత మందికి జీవిత ఖైదు, మరణ శిక్ష పడినా ఏళ్లుగా తీర్పును రిజర్వ్‌లో పెడుతూ ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించడం లేదని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కానీ ఆ తర్వాత తీర్పు వెలువరించగా చాలా మంది నిర్దోషులుగా బయటపడ్డారని గుర్తు చేసింది.

**దేశవ్యాప్తంగా భారీగా పెండింగ్ కేసులు**

మరోవైపు దేశవ్యాప్తంగా పెండింగ్ కేసుల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఒక్క మద్రాసు హైకోర్టులో దాదాపు 3 లక్షల 68వేల 610 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇందులో 32 శాతం కేసులు కేవలం ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో ఉన్నాయి. న్యాయమూర్తుల ఖాళీలతో కేసులు పెండింగ్‌లోనే ఉంటున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2024 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న 25 హైకోర్టుల్లో మొత్తం 360 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో అలహాబాద్ హైకోర్టులోనే అత్యధికంగా 78 ఖాళీలు ఉన్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2025 మే నెలలో మద్రాస్ హైకోర్టుకు చెందిన ఐదుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేశారు. దీంతో పెండింగ్ కేసుల సంఖ్య మరింత పెరిగిందని అధికార గణాంకాలు చెబుతున్నాయి.

# కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?

### సివిల్ వివాదాలు క్రిమినల్ కేసులుగా మార్చేస్తారా? ఉత్తర ప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది . సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది. డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది.

"బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది. అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..?

అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం..

సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# కాల్పుల విరమణ కు మీ మధ్యవర్తిత్వమా?

### భారత్ ఎవరినీ సంప్రదించలేదన్న శశి థరూర్ -ట్రంప్ మధ్యవర్తిత్వం వ్యాఖ్యలకు కౌంటర్- పాక్, అమెరికా సంబంధాలు చాలా పాతవని వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తోసిపుచ్చారు. పాక్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చమని భారత్ ఎవరినీ కోరలేదన్నారు. సీజ్ ఫైర్ కోసం భారత్‌ను ఎవరూ ఒప్పించాల్సిన అవసరం లేదన్నారు. ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మొదటి రోజే తాము పాక్‌లోని ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని చెప్పామని వెల్లడించారు. అమెరికా, పాక్ సంబంధాలు, హెచ్ 1బీ వీసాల ఫీజు, ఆపరేషన్ సిందూర్ తదితర అంశాల గురించి ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**'పాకిస్థానే కాల్పుల విరమణను కోరింది'**

"కాల్పుల విరమణ కుదర్చమని భారత్ ఎవర్నీ కోరలేదు. ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మొదటి రోజే మేము ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని చెప్పాం. భారత్‌పై పాక్ దాడికి దిగితే గట్టిగా ప్రతిస్పందించాం. ఆ తర్వాత భారత డీజీఎంఓకు పాక్ కాల్ చేసి కాల్పుల విరమణను ప్రతిపాదించింది. అప్పుడు సీజ్‌ఫైర్‌కు భారత్ కూడా అంగీకరించింది. కాల్పుల విరమణ గురించి ఇస్లామాబాద్‌ను వాషింగ్టన్ ఒప్పించిదేమో. ట్రంప్ కాల్పుల విరమణ గురించి పదేపదే చెబుతున్నారు. మా అభ్యంతరం ఏమిటంటే వాషింగ్టన్, ఇస్లామాబాద్ మధ్య ఏమి జరిగిందో మాకు తెలియదు. బహుశా ట్రంప్ పాకిస్థాన్ జనరల్స్‌ను చాలా తీవ్రంగా మందలించి ఉంటారు." అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.. అమెరికా మార్గదర్శకత్వంలో ఐఎస్ఐ పుట్టింది' .భారత్ నుంచి స్వతంత్రంగా అమెరికా, పాకిస్థాన్ మధ్య సంబంధం ఉందని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. బహుముఖ సహకారంతో ఇస్లామాబాద్, వాషింగ్టన్ మధ్య సంబంధం ముందుకు సాగుతోందన్నారు. ఉగ్రసంస్థ ఐఎస్ఐ అమెరికా మార్గదర్శకత్వం, సహకారంతో ప్రారంభమైందని ఆరోపించారు. భారత్, అమెరికా మధ్య గత 30ఏళ్లుగా స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.

"పాత చరిత్రను మరచిపోకూడదు. అమెరికాలో శిక్షణ పొందిన చాలా మంది పాకిస్థాన్ సైనిక అధికారులు ఇప్పటికీ ఉన్నారు. అనేక మంది పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులు యూఎస్ లో శిక్షణ పొందారు. అమెరికా, పాక్ సంబంధాలు చాలా కాలంగా ఉన్నాయి. 9/11 దాడి తర్వాత ఒసామా బిన్‌లాడెన్ పాకిస్థాన్ గడ్డపై ఉన్నాడని అమెరికా తెలిసిపోయింది. అయినప్పటికీ ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో తాము యూఎస్‌కు మిత్రదేశమని పాకిస్థాన్ అమెరికాను ఒప్పించగలిగింది. భారత్ పై దాడి చేసిన ఉగ్రవాదులు, అమెరికాపై దాడులకు పాల్పడలేదు. " అని శశిథరూర్ పేర్కొన్నారు.

**పాక్, అమెరికా బంధంపై కీలక వ్యాఖ్యలు**

సోవియట్ యూనియన్ ను అఫ్గాన్ నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాల సమయంలో అమెరికా, పాక్ మధ్య సంబంధం బలపడిందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ సెంటో (సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్), సీటో (ఆగ్నేయాసియా ట్రీటీ ఆర్గనైజేషన్) రెండింటిలోనూ సభ్యురాలిగా ఉందని, ఇవి అమెరికా స్పాన్సర్ చేసిన సైనిక కూటములని వెల్లడించారు. "పాకిస్థాన్ అమెరికాకు పాత మిత్రదేశమని మనం మర్చిపోయాం. పాక్ సెంటో, సీటో రెండింటిలోనూ సభ్య దేశం. అంతకుముందు అమెరికా సైనికపరంగా, వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌కు సాయం చేసేది. సోవియట్ యూనియన్ అఫ్గాన్‌లో ప్రవేశించినప్పుడు ఆ సహకారం మరింత పెరిగింది" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.

**'టారిఫ్స్ ఇరుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం'**

మరోవైపు, భారతీయ దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాలపై కూడా శశిథరూర్ స్పందించారు. ఈ టారిఫ్‌ల వెనుక ఉన్న లాజిక్ ఏంటంటే రెండు దేశాల మధ్య ఏదో తప్పు జరిగినట్లు అనిపించడం లేదన్నారు. ట్రంప్ టారిఫ్స్‌తో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. అయితే దిగుమతులపై మాత్రమే ఆధారపడకుండా, ట్రంప్ తమ దేశంలో తయారీని ప్రోత్సహించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ కొన్ని నిర్ణయాలు తీసుకొని ఉండొచ్చన్నారు. "అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశం ఉండొచ్చు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలు విధించడం అన్యాయం. కొన్ని దేశాలు అమెరికాకు తమ వస్తువులను దిగుమతి చేసి ప్రతిఫలం పొందుతున్నాయని ట్రంప్ భావిస్తున్నారు. ట్రంప్ విధించిన

**టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బే**

అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నాను. " అని శశిథరూర్, కాంగ్రెస్ ఎంపీ అన్నారు.

**'అమెరికాలో లక్షలాది మంది భారతీయులు'**

భారత్, అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు స్వల్పకాలికంగా దెబ్బతిన్నా, రెండు దేశాల దీర్ఘకాలిక ప్రయోజనాలు చివరికి రెండింటినీ సమాన స్థితికి తీసుకువస్తాయని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ, కృత్రిమ మేధస్సు, సమాచార సాంకేతికత, అంతరిక్షం, ఇతర రంగాల్లో అమెరికా, భారత్ పరస్పరం సహకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. 4 మిలియన్లకు పైగా అమెరికన్లు భారత సంతతికి చెందినవారని వెల్లడించారు. భారత్ ను ఉద్దేశిస్తూ ట్రంప్ తరచూ ట్వీట్ లు చేయడం, ట్రంప్ సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. లక్షలాది మంది భారతీయులు హెచ్1బీ వీసా కింద అమెరికాలో నివసిస్తున్నారని స్పష్టం చేశారు. హెచ్1బీ వీసాల ఫీజు పెంపు కొత్త దరఖాస్తులపై మాత్రమే అయినప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన కొద్దిసేపు అమెరికాలోని ప్రవాస భారతీయుల్లో భయాందోళనలను రేకెత్తించిందన్నారు..

# చైనా టాప్ డిఫెన్స్ సైంటిస్ట్ అరెస్ట్..!

### అవినీతికి పాల్పడినట్టు చెప్తున్న కంపెనీ



**చైనా :** చైనా లో కీలక వ్యక్తుల అరెస్టులు కొనసాగుతున్నాయి. తాజాగా ఆ దేశ ఆయుధ వ్యవస్థల కోసం సెమీకండెక్టర్లను తయారు చేసిన అత్యున్నత శాస్త్రవేత్త యూ ఫాక్సిన్ అవినీతి ఆరోపణలపై అరెస్టు చేశారు. ఆయనకు చెందిన ఝిజియాంగ్ మైక్రోవేవ్ టెక్నాలజీ కంపెనీ ఈ విషయాన్ని వెల్లడించింది. సెప్టెంబర్ 21వ తేదీన తమ ఛైర్మన్ ఫాక్సిన్‌ను ది సూపర్‌వైజరీ కమిషన్ ఆఫ్ హవాంగ్‌షి అదుపులోకి తీసుకొన్నట్లు ఝిజియాంగ్ సంస్థ పేర్కొంది. ఈ విషయాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఫాక్సిన్ ఝిజియాంగ్ యూనివర్శిటీలోని ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ స్కూల్‌లో ప్రొఫెసర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఆయన మైక్రోవేవ్ అండ్ మిల్లీమీటర్ వేవ్ రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీలో నిపుణుడు. కమ్యూనికేషన్, నేవిగేషన్, రాడార్ టెక్నాలజీలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. దీంతోపాటు గాలియం నైట్రేడ్, గాలియమ్ ఆర్సెనైడ్ సెమీకండెక్టర్లకు అవసరమైన మెటీరియల్‌ను ప్రాసెస్ చేయడంపై కూడా ఫాక్సిన్ పనిచేశారు. తాత్కాలికంగా ఆయన తన విధులకు అందుబాటులో ఉండరని సదరు సంస్థ పేర్కొంది. డైరెక్టర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్ రోజువారీ విధులు నిర్వహిస్తుందని చెప్పింది. కమ్యూనికేషన్లు, ఉపగ్రహాలకు సర్క్యూట్లు, రాడార్లను వంటి వాటిని ఈ సంస్థ తయారు చేస్తుంది. దీని చిప్స్‌ను చైనా సైన్యం విస్తృతంగా వినియోగిస్తోంది. మరోవైపు 2012లో చైనా అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి జిన్‌పింగ్ వరుసగా అవినీతిపై నియంత్రణచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంత్రులు, సీనియర్ జనరల్స్‌ను అరెస్టు చేయించారు.

## ఉక్రెయిన్‌కు మరో అగ్ని పరీక్ష - దొనెట్స్క్ పూర్తి ఆక్రమణకు రష్యా యత్నం



**మాస్కో:** ఓవైపు అమెరికా శాంతి ప్రయత్నాలు చేస్తుంటే.. మరోవైపు రష్యా దూకుడు పెంచుతోంది. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతమైన దొనెట్స్క్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవడానికి మాస్కో ప్రయత్నాలు వేగవంతం చేసింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 70శాతం పైగా క్రెమ్లిన్ పట్టు సాధించింది. మిగిలిన 30శాతం కూడా కలిపేసుకోవాలని భావిస్తోంది. పారిశ్రామిక రంగానికి గుండెకాయ వంటి దొనెట్స్క్‌ను ఉక్రెయిన్ కోల్పోతే ఇబ్బందులు తప్పవు. యుద్ధం మొదలైన నాటినుంచి దీనికోసమే పోరాటం జరుగుతోంది. ఇక్కడ ఫోర్ట్రెస్ బెల్ట్‌గా పిలిచే నాలుగు నగరాలకే ఇన్నాళ్లూ ఉక్రెయిన్ దళాలను పరిమితం చేశాయి. ఇక్కడ చాలా రోజుల నుంచి మాస్కో దళాలను కీవ్ సేనలు లువరిస్తున్నాయి.

కానీ, దళాల సరఫరా కొరత.. ఇతర గందరగోళ పరిస్థితులు రష్యా సేనలకు అనువుగా మారాయి. ఫలితంగా వీటి నుంచి ఉక్రెయిన్ సేనలను వెనక్కి నెట్టే యత్నాలను రష్యా తీవ్రతరం చేసింది. భక్ముత్, ఛాసివ్‌యార్ వంటి చోట్ల జరిగిన యుద్ధాల్లో తీవ్రంగా నష్టపోవడంతో రష్యా వ్యూహాలను మార్చింది. ఇప్పుడు లక్ష్యానికి చుట్టుపక్కల ఒత్తిడి పెంచడంతో పాటు.. చిన్న బృందాలుగా ఉక్రెయిన్ సైనిక యూనిట్ల మధ్య గ్యాప్‌ల్లో చొరబడుతున్నారు. వీటిల్లో కొన్ని బృందాలు విజయం సాధిస్తున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్లు, బేస్‌మెంట్లను ఆక్రమించడం, ఉక్రెయిన్ సేనలకు వెళ్లే సరఫరాలను అడ్డుకోవడం వంటివి చేస్తున్నారు. అయితే వీటిల్లో మాస్కో సేనలు అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని ఉక్రెయిన్‌కు చెందిన సైనిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు రష్యా డ్రోన్లు, గ్లైడ్ బాంబుల సాయంతో ఉక్రెయిన్ సప్లై మార్గాలను దెబ్బతీస్తోంది. దీంతో సరిహద్దులకు సరకులు, ఆయుధాలు చేరకపోవడంతో కీవ్ సేనలు బలహీనపడుతన్నాయి.

**మరో ఏడాది అణ్వస్త్ర పరిమితికి కట్టుబడతాం: పుతిన్**

ఈ ఏడాది వేసవిలో రష్యా దళాలు దొనెట్స్క్ ఉత్తర, దక్షిణ సరిహద్దులపై దాడులు తీవ్రతరం చేశాయి. సప్లై లైన్లను దెబ్బతీసి.. ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టాలన్నదే మాస్కో దళాల లక్ష్యమని సైనిక నిపుణులు పేర్కొంటున్నారు. ఉత్తర దొనెట్స్క్‌లో లేమన్ పట్టణం చాలా కీలకమైంది. ముఖ్యమైన రైల్వే లింకులు ఇక్కడి నుంచే ఉన్నాయి. దీనికి తోడు పట్టణంలో డజన్లకొద్దీ బాంబు షెల్టర్లు, బేస్‌మెంట్లు ఉన్నాయి. దీనిని రష్యా స్వాధీనం చేసుకొంటే.. ఇక్కడ బలగాలను సిద్ధం చేసి.. సివెరెస్కీ డొనెట్స్ నదిని దాటేందుకు యత్నిస్తుందని ఉక్రెయిన్ అనుమానిస్తోంది. మరోవైపు పోక్రోవస్క్ నగరాన్ని స్వాధీనం చేసుకొనేందుకు మాస్కో సేనలు ముందుకు కదులుతున్నాయి. ఇది వారి స్వాధీనమైతే.. చాలావరకు దొనెట్స్క్ ప్రాంతం రష్యా కిందకు వెళ్లిపోయే అవకాశం ఉందని ఉక్రెయిన్ నిపుణులు చెబుతున్నారు.



"జ్ఞానంలో పెట్టుబడి ఉత్తమ ప్రయోజనాన్ని ఇస్తుంది."
- బెంజమిన్ ఫ్రాంక్లిన్



"విద్య అనేది చీకటి నుండి వెలుగుకు కదలిక."
- అలన్ బ్లూమ్



"పాఠశాల తలుపు తెరిచినవాడు జైలును మూసివేస్తాడు."
- విక్టర్ హ్యూగో

# నెక్లెస్ రోడ్డులో నర్సరీ మేళా

● సందర్శకులతో కిక్కిరిసిన మేళా ● విలువైన మొక్కలు, అందుబాటు ధరలుకు ● అరుదైన మొక్కలు, ఔషధాల మొక్కలు
● పచ్చదన ప్రియులను ఆకట్టుకుంటున్న పూలు, పండ్ల మొక్కలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సాగరతీరంలోని నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజాలో నర్సరీ మేళా సందర్శకులతో కిటకిటలాడుతోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన అరుదైన మొక్కలు, సేంద్రీయ ఎరువులు, విత్తనాలు, ఔషధ మొక్కలు, అలంకార మొక్కలు, విదేశీ పండ్ల రకాలు, పూల మొక్కలు సహా 150కి పైగా స్టాల్సో వివిధ ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. ఈ అద్భుతమైన పచ్చదన ప్రదర్శన సందడిగా సాగుతోంది. ఇండోర్, అవుట్డోర్ మొక్కలు, బోన్సాయ్, క్రీపర్స్, వాటర్ లిల్లీస్, ఎగ్జాటిక్ ప్లాంట్స్, కోకో పీట్, గార్డెన్ పరికరాలు, పూల కుండీలు, స్టాండ్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక సాంకేతికతలైన వర్టికల్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్కి పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఏపీ, కోల్కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై, వెస్ట్ బెంగాల్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన పూల మొక్కలు కొలువుదీరాయి. వెస్ట్ బెంగాల్లోని కాలింపంగ్ నుంచి తీసుకొచ్చిన ఎగ్జాటిక్ ప్లాంట్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో రూ.30 నుంచి రూ.3 లక్షల వరకు విలువైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాంక్రీట్ జంగిల్గా మారిన నగరాల్లో టెర్రస్ గార్డెనింగ్లో పెంచడానికి అనువైన అరుదైన రుద్రాక్ష, మందారం, బే లీఫ్, ఔషధ మొక్కలు, హైబ్రిడ్ రకాలు, విదేశీ పండ్ల మొక్కలు సహా వివిధ రకాల అలంకార మొక్కలు, పండ్ల, పూల మొక్కలు ఈ మేళాలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. నగరవాసులు, గృహిణులు, యువత ఈ మేళాను సందర్శించి, సిటీ గార్డెనింగ్, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన పెరుగుతోంది.

రసాయన ఎరువులకు ప్రత్యామనాయంగా సహజ, సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా ఉత్పత్తి చేసిన పంటలు, ఆహారంపై ఆసక్తి పెరుగుతోంది. ఈ క్రమంలో ఈ మేళాలో వేపపిండి, కానుగ పిండి, ఆముదం, ఆవాల పొడి, సీతాఫలం విత్తనాల పొడి వంటి సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులు నర్సరీ మేళాలో అందుబాటులో ఉన్నాయి. సందర్శకుల్లో ఉత్సాహం "మొక్కలు పెంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం, సేంద్రీయ జీవనం సాధ్యమవుతుంది. ఇంట్లో టెరారియం వంటి చిన్న ఎకోసిస్టమ్ను సృష్టించడం ద్వారా పచ్చదనాన్ని పెంచవచ్చు," అని ఓ నర్సరీ నిర్వాహకుడు తెలిపారు. సందర్శకులు నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి, అరుదైన మొక్కలు, విత్తనాలు, సేంద్రీయ ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. "షో ప్రారంభంలో వస్తే తాజా మొక్కలు, కావలసిన రకాలు సులభంగా దొరుకుతాయి. గార్డెనింగ్ చేయడం వల్ల మనసు ఆహ్లాదంగా ఉంటుంది," అని ఓ సందర్శకుడు చెప్పారు. "చెట్ల ప్రేమికులు, గార్డెనింగ్ ఔత్సాహికులు తప్పకుండా ఈ మేళాను సందర్శించాలి. పాట్స్, పాటింగ్ మిక్స్ నుంచి అన్ని రకాల మొక్కల వరకు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి," అని నర్సరీ మేళా ఇంచార్జీ ఖాలీద్ అహ్మద్ వివరించారు.

# సీజేఐపై అనుచిత వ్యాఖ్యలా..?

● వెంటనే వారిని అరెస్టు చేయాలి ● ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ జాతీయ చైర్మన్ సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డాక్టర్ బి. ఆర్ గవాయ్ ని కుల వివక్షత, అవమానకర వ్యాఖ్యలు చేసిన సిద్ధిపేట కు చెందిన అడ్వకేట్ లను తక్షణమే అరెస్ట్ చేయాలని అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ జాతీయ చైర్మన్.. సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ, సిద్ధిపేట పోలీస్ లు తక్షణమే స్పందించి సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. మంగళవారం హైదరాబాద్ మీడియా కు ఒక ప్రెస్ నోట్ విడుదల చేసారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పట్ల గౌరవం లేకుండా.. సోషల్ మీడియా లో పోస్ట్ లు పెట్టిన సిద్ధిపేట అడ్వకేట్లకు న్యాయవాద వృత్తి లో కొనసాగే నైతిక అర్హత లేదని. వారిని తెలంగాణ అడ్వకేట్ బార్ కౌన్సిల్..సభ్యత్వం రద్దు చేయాలని.. సిద్ధిపేట జిల్లా బార్ అసోసియేషన్ ల నుండి తక్షణమే తొలగించాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. చీఫ్ జస్టిస్ కులం గురించి వివక్షత తో అవమానం చేసిన ఆ ఇద్దరు అడ్వకేట్ ల పైన ఎస్సీ. ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ విషయం లో తెలంగాణ రాష్ట్ర హై కోర్టు సుమోటో క్రింద చర్యలు చేపట్టాలని. తెలంగాణ బార్ కౌనిల్ చైర్మన్ కె. నరసింహారెడ్డి చర్యలు చేపట్టాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. చీఫ్ జస్టిస్ పైన అవమానకర వ్యాఖ్యలు చేసిన ఆ ఇద్దరూ అడ్వకేట్ లు దేశానికీ.. భారత జ్యూడిషల్ వ్యవస్థ కు. సుప్రీం కోర్టు కి బహిరంగాను క్షమాపణ లు చెప్పాలని డిమాండ్ చేసారు. దేశంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన జడ్జెస్ ఆత్మగౌరవం ను కించపరిచే ఇలాంటి వ్యాఖ్యలు ను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.

# 8వ రోజుకు చేరుకున్న అశోక్ అమరణ నిరాహార దీక్ష

● 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ ● పరామర్శించిన బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య
● దీక్ష విరమించాలని సూచన ● జాబ్ క్యాలండర్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ నిరుద్యోగ నాయకుడు అశోక చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఎనిమిదో రోజుకు చేరుకుంది. అశోక ఆరోగ్యం బాగా క్షీణించింది. మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అశోకుని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ల బృందం ఆరోగ్య పరిస్థితి బాగా క్షీణించింది అని డాక్టర్లు కృష్ణయ్య వివరించారు. కృష్ణయ్య అశోక్ ను దీక్ష. విరమించాలని కోరారు.గత 22 నెలల కాలంలో పలు నోటిపికేషన్లు కలిపి 60వేల ఉద్యోగాలు కుడా భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. మిగతా ఉద్యోగాలు ఎన్ని భర్తీ చేస్తారని ప్రశ్నించారు. ఇంకా అనేక ప్రభుత్వశాఖలలలో పెద్ద యెతున యున్న ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం జూన్ 2న తెలంగాణా ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జాబ్ క్యాలెండరు ప్రకటిస్తారని నిరుద్యోగులంత ఎదురు చూశారు. కాని ప్రకతించ లేదు ఇప్పటి కైనా వెంటనే ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్ ముఖమంత్రి కావడానికి నిరుద్యోగులు కారణమని వీరిని విస్మరించడం తగదని హెచ్చరించారు.ముఖ్యమంత్రి నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రైవేటు రంగం . తదిదర ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖలలో ముక్యంగా విద్య, వైద్యం, రెవిన్యూ, పంచాయత్ రాజ్య శాక ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలనీ కోరారు.ప్రభుత్వాని కొందరు అధికారాలు ఖాళీలు లెక్కించే విషయంలో తప్పుతోవ పట్టిస్తున్నారు ఖాళీ పోస్టులు లేకించేటప్పుడ ప్రభుత్వ అధికారులు తప్పుడు విధానా అదికారులు తప్పుడు విదానా అవలంబిస్తున్నరన్నా విమర్శించారు. ఎంత మంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. కొత్త జిల్లాలు ఆఫీసులు రావడం వలన ఎన్ని ఉద్యోగాలు సృష్టి0చారని ఇలాంటి. అంశాలను దృష్టిలో పెట్టుకోకుండా ఖాళీలు భర్తీ చేస్తున్నారని విమర్శించారు.7 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు. కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టించే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను సిబ్బంది లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇంచార్జిలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సాగాలంటీ ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం .రాష్ట్రంలో 7 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 21 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 %ఋూ% ఆఫీసులు, 31 పోలీస్ సర్కల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. వీటికి అన్ని స్థాయిలలో పోస్టులు మంజూరు చేస్తే దాదాపు లక్ష పోస్టు అధనంగ వస్తాయి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్-1 50 శాతం. గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం గ్రూప్ తదితర పోస్టులు 100 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి.ముఖ్యమంత్రి 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుందని కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లెక్కించి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికి అన్ని శాఖలలో అది హకీ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాధికారులు డైరెక్టు రిక్రూట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నాడు. డైరెక్టు రిక్రూట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు.కొత్త తరాన్ని - యువతరాన్ని డైరెక్టు రిక్రూట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్ధవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి-యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు.ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, కోని మహేందర్ యాదవ్, రాజు నేత, లింగం యాదవ్, రవి కుమార్ యాదవ్, బలరాం, కులదీప్ సింగ్, ప్రవీణ్ ముదిరాజ్, అఖిల్ ముదిరాజ్, అభి గౌడ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో

● నిండా మునిగిన అంబేద్కర్ నగర్
● యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలి
● సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అధికారుల నిర్లక్ష్యంతో అంబేద్కర్ నగర్ పూర్తిగా బురద నీరుతో నింద మునిగిపోయిందని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల విరామం లేకుండా కురుస్తూ భారీ వర్షాలకు జలమయమైన అంబేద్కర్ నగర్, పలు ప్రాంతాల ను సిపిఐ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కామ్రేడ్స్ స్టాలిన్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ రోడ్లన్నీ, ఎటు చూసినా పూర్తిగా బురదమయమయ్యాయని ,ఇటీవల నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలను, మట్టిని రోడ్డుపైన వేసి నెల రోజులుగా అవుతున్న పనులు పూర్తి చేయకపోవడం మూలాన భారీ వర్షాలకు వర్షపు నీరంతా బస్తి వాసుల ఇండ్లకు చేరడంతో తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. నిత్యవసర వస్తువులు, ఇంట్లో సామాన్లు తడిసిపోయాయి . వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు, బురద నుండి వస్తున్న దుర్గంధంతో అనేక అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అంబేద్కర్ నగర్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాలతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 25వేల రూపాయలను నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, కొమరెల్లి బాబు, గౌరీ నాగరాజ్, శ్రీహరి, గౌస్, కరీం, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు అండగా సీపీఐ(ఎం)

● శాస్త్రీయంగా ఆర్ఆర్ఆర్ అలైన్ మెంటు ఉండాలి ● సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ఆయా ప్రాజెక్టుల మూలంగా భూమిని నష్టపోయే నిర్వాసితులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. రాష్ట్ర, జాతీయ రోడ్డు ప్రాజెక్టులతోపాటు ప్రాంతీయ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా భూములను కోల్పోయే బాధితులను ఆదుకుంటామని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్లో ఆర్ఆర్ఆర్ ప్రభావిత జిల్లాలు, మండలాల సీపీఐ(ఎం) నాయకులతో సమావేశం నిర్వహించారు. దీనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, తెలంగాణ రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ సాగర్ అధ్యక్షత వహించగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సారంపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయా ప్రాజెక్టులు, పథకాలను అమలుచేస్తున్న సందర్భంగా అత్యధికంగా భూసేకరణ చేస్తున్నాయన్నారు. దీనిమూలంగా పేద ప్రజలు, రైతులు తమకున్న కొద్దిపాటి భూములను కోల్పోవాల్సి వస్తున్నదని చెప్పారు. రైతులు బలవంతంగా భూములు తీసుకుంటే సహించబోమన్నారు. ఆర్ఆర్ఆర్ ఆలైన్మెంటు శాస్త్రీయంగా జరగాలని చెప్పారు. నిర్వాసితులు సమస్యలు తెలుసుకుని ఉద్యమించనున్నట్టు తెలిపారు. రైతులు, స్థానిక పేదలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తామని అన్నారు.

**భూనిర్వాసితుల కోసం పోరాటం ... మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

రీజినల్ రింగ్ రోడ్డు సమస్య చర్చనీయాంశంగా ఉందని, ఆర్ఆర్ఆర్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ ప్రయోజనం కోసం చూస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలి. భూసేకరణ సందర్భంగా వేలాది ఎకరాలు నష్టపోతున్న రైతులు, పేదల ప్రజల తరపున సీపీఐ(ఎం) పోరాటం చేస్తుంది, ఈ ప్రాజెక్టు కోసం 45 వేల ఎకరాల భూమితోపాటు రూ.22 వేల కోట్లు అవసరవముతాయని అధికారులు చెబుతున్నారు. భారీస్థాయిలో రైతుల భూములను తీసుకోవడం ఎంతమాత్రం సరికాదు. రైతుల ప్రయోజనాల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుంది,

**చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలి .. టి సాగర్**

ఆర్ఆర్ఆర్తోపాటు ఇతర ప్రాజెక్టుల కోసం చట్ట ప్రకారమే భూసేకరణ చేయాలి. పర్యావరణం గురించి పట్టించుకోవాలి. ప్రభుత్వం కోసం చేస్తే 70 శాతం రైతులు, ప్రజలు ఒప్పుకోవాలి. ప్రయివేటు కోసం చేస్తే 80 శాతం అంగీకరించాలి. ప్రభుత్వ భూమిని అయినా పట్టా భూమితో సమానంగా ఖాస్తులో ఉండే రైతులకు పరిహారమివ్వాలి. భూసేకరణను అడ్డుకుంటే కేసులు పెట్టడం ఎంతమాత్రం సరికాదు.

**ప్రభుత్వ భూములే తీసుకోవ్ాలి సారంపల్లి మల్లారెడ్డ్**

ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములే తీసుకోవాలి. రైతులు, పేదలని ముట్టుకోవద్దు. 2013 భూసేకరణచట్టాన్ని అమలుచేయాలి. పరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమి ఉంది. వాటిని అభివృద్ధి కోసం వాడుకోవాలి.ఈ సమావేశానికి ఆర్ఆర్ఆర్ భూసేకరణ బాధిత 8 జిల్లాల నుంచి సీపీఐ(ఎం) నాయకులు హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్నగర్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లోని 22 మండలాల నుంచి నాయకులు సమావేశానికి వచ్చారు. ఈసందర్భంగా స్థానిక భూసేకరణ వ్యవహారంపై చర్చించారు.

# రైతులను ఇబ్బంది పెట్టకండి

యూరియాను సరఫరా చేయండి డాక్టర్ దివ్యా చందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైతులను రాజకీయ పాచికలుగా వాడుకోకుండా తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో రైతుల డిమాండ్ మేరకు యూరియాను సరఫరా చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ ) దక్షిణ భారత కమిటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ దివ్యా చందన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశానికి సంవత్సరానికి 360 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నదని, 2014లో ఉత్పత్తి కేవలం 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, ప్రస్తుతం 310 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని, అయినా ఇంకా 50 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఉన్నదని వివరించారు. యూరియ సరఫరా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మానుకుని, సమన్వయంతో వ్యవహరించాలని డాక్టర్ దివ్యా చందన సూచించారు. అలాగే దీర్ఘకాలంలో రైతులు సహజ సేంద్రియ ఎరువులు, బయో%-%ఫర్టి లైజర్ల వాడకాన్ని ప్రోత్సహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాని, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు రైతులకు దీర్ఘకాల లాభాలను ఇస్తుందని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక , అన్నం పెట్టె రైతన్న ఇటీవలి కాలంలో భారీ వర్షాలకు , విపరీత వాతావరణ పరిస్తితులు, గిట్టుబాటు ధరలు లేక అనేక సమస్యలు ఎదురుకుంటున్నారని డాక్టర్ దివ్యా చందన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న రైతన్నలు యూరియా కోసం ఇబ్బంది పడడం సరి కాదని, వారి పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. దేశానికి ఆహార భద్రత అందించే ప్రధాన స్తంబం వారి సమస్యలను రాజకీయ లాభాల కోసం వాడుకోకూడదని డాక్టర్ దివ్యా చందన తెలిపారు.

## జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలను వినియోగించుకోవాలి

రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోవడం లేదని రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి అన్నారు. రైతులకు, వ్యవసాయ అధికారులకు అనేక రకాల శిక్షణ కార్యక్రమాలు జాతీయ పరిశోధన కేంద్రాల్లో ఇస్తున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ హాయాంలో వీటిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈరోజు రైతు కమిషన్ సభ్యులు, అధికారులతో కలిసి చైర్మన్ కొదండరెడ్డి ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సెంటర్ తోపాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ పరిశోధన సంస్థలను విజిట్ చేశారు. ఈ రెండు పరిశోధన కేంద్రాల్లో కలియతిరిగి అక్కడి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు, శిక్షణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు పరిశోధన కేంద్రాల్లో వేరువేరుగా సమావేశాల్లో పాల్గొని ఆయా పరిశోధన సంస్థల అధికారుల, శాస్త్రవేత్తల నుండి అభిప్రాయాలను సేకరించారు. ప్రతి ఏటా రాష్ట్రంలో వరి సాగు పెరుగుతోందని, ఉద్యాన వన పంటల సాగు తగ్గుతోందని రైస్ రీసెర్చ్ సెంటర్లో అభిప్రాయానికి వచ్చారు. రైతులు యూరియా వాడకం తగ్గించాలని కోరారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల వలన రైతులు తీవ్ర నష్టపోతున్న విషయాలపై చర్చించారు. అదేవిధంగా ఐఐఆర్ఆర్ తయారు భూసార పరీక్ష పరికరం, చీడ, పీడల నివారణ, కొత్త వరి వంగడాలపై సమావేశంలో కమిషన్ కు ఐఐఆర్ఆర్ అధికారులు వివరించారు. అయితే కేంద్ర పరిశోధన సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు తెలంగాణ రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి కోరారు. ఇక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పలు సంస్థలో చేస్తున్న పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలను రైతు కమిషన్ పరిశీలించింది. నీటి యాజమాన్య పద్ధతులు, రైతులకు డ్రోన్ శిక్షణ తోపాటు మొక్క బలంగా పెరిగి, ఆశించిన స్థాయిలో దిగుబడి రావడానికి ఏం చేయ్యాలి అనే విషయాలపై శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు కమిషన్కు వివరించారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుండి ఎన్ఐపీహెచ్ఎం వచ్చే పరుగు మందులు, ఎరువులను పరీక్షించి నకిలీల భరతం పడ్తున్న విషయాలను కమిషన్ తెలుసుకుంది. సీజన్ కు మందు టీవీ, పేపర్ లో వచ్చే యాడ్స్ చూసి రైతులు నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులు కొని నష్టపోతున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తోపాటు సభ్యులు గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్, మెంబర్ సెక్రెటరీ గోపాల్, భారతీయ వరి పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆర్ ఎం సుందరం, ఇతర అధికారులు ప్రసాద్ బాబు, మహేంద్ర కుమార్ లున్నారు. ఇక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ డైరెక్టర్ జనరల్ సాగర్ హనుమంత్ సింగ్ తోపాటు ఆయా పరిశోధన సంస్థల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, కమిషన్ అధికారులు సంధ్య, హరి, శ్రావణి, రజిత పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు బుధవారం హైదరాబాద్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగనున్నాయి. సాయంత్రం 4 గం.ల నుండి పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్,వేదికగా బతుకమ్మ ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరిగే ఈ సంబరాలకు అందరూ హాజరు కండని ఆ పార్టీ పేర్కొంది. అంతే కాకుండా హైదరాబాద్ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని మహిళలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చింది.కాగా తెలంగాణలో రాజకీయ, ఎన్నికల పనుల ఒత్తిడి కారణంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ న్యూయార్క్ ప్రయాణం రద్దు అయ్యింది. నిజానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్షిప్ అవార్డు 2025' లభించినప్పటికీ, తెలంగాణలో ముఖ్యమైన రాజకీయ, ఎన్నికల సంబంధిత సమావేశాల కారణంగా ఈ అవార్డు ప్రదానోత్సవానికి హాజరు కాలేరు. సెప్టెంబర్ 24న న్యూయార్క్ నగరంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంతో పాటు జరిగే '9వ ఎన్వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్'లో ఈ అవార్డుకు ఎంపిక కావడం తనకు చాలా గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "ఈ గుర్తింపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ ప్రభుత్వం పచ్చదనం పెంపునకు చేపట్టిన అద్భుతమైన కార్యక్రమాలకు అంకితం" అని ఆయన అన్నారు. పార్టీ కార్యకలాపాల కారణంగా ఈ అవార్డు ప్రదానోత్సవానికి హాజరు కాలేకపోతున్నందుకు విచారం వ్యక్తం చేశారు. హరిత, వాతావరణ అనుకూల తెలంగాణను నిర్మించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సమష్టి కృషికి ఈ పురస్కారం నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ అవార్డును అందించిన 'గ్రీన్ మెంటర్స్' సంస్థకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సస్టైనబిలిటీ రంగంలో నాయకులను ప్రోత్సహించాలన్న వారి లక్ష్యాన్ని తాను ఎంతగానో గౌరవిస్తానని, భవిష్యత్తులో ఈ సంస్థతో, ఇతర అంతర్జాతీయ వాతావరణ భాగస్వాములతో కలిసి పని చేయడానికి ఎదురు చూస్తున్నానని అన్నారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా జరిగే క్లైమేట్ వీక్ ఎన్వైసీలో భాగంగా 9వ ఎన్వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్సో ఈ అవార్డును అందజేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (%ాణ+ం%) అనుగుణంగా పర్యావరణ పరిరక్షణలో కేటీఆర్ చూపిన దార్శనిక నాయకత్వానికి ఈ అవార్డు గుర్తింపుగా లభించింది. ఈ సంవత్సరం ఈ పురస్కారం అందుకున్న ఏకైక రాజకీయ నాయకుడు కేటీఆర్ మాత్రమే. ఈ అవార్డును న్యూయార్క్ నగర మేయర్ మరియు ఐక్యరాజ్యసమితి ప్రతినిధి సమక్షంలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితి అధికారులు, అంతర్జాతీయ విధాన రూపకర్తలు, పర్యావరణ నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ మీడియా ప్రముఖులు పాల్గొంటారు.

**తెలంగాణలో కేటీఆర్ పర్యావరణ కృషి**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా తన పదవీకాలంలో, కేటీఆర్ భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైన పర్యావరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. హరితహారంలో భాగంగా 10 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరవ్యాప్తంగా 977 పార్కులు అభివృద్ధి చేయబడ్డాయి. 108 ఊపిరితిత్తుల పార్కులు , థీమ్ పార్కులు, రెయిన్ గార్డెన్లు, ల్యాండ్స్కేప్ గార్డెన్లు, వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేయబడ్డాయి. సంస్థాగత, కాలనీ, వీధులు, డివైడర్లు, అవెన్యూ ప్లాంటేషన్లు భారీ స్థాయిలో చేపట్టబడ్డాయి. వీటితో తెలంగాణ పచ్చదనం గణనీయంగా పెరిగింది. ఈ కృషి ఫలితంగా హైదరాబాద్కు ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ గ్రీన్ సిటీస్ అవార్డు' లభించింది. అలాగే, 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందిన ఏకైక భారతీయ నగరంగా నిలిచింది. ఈ గుర్తింపును ఆర్బర్ డే ఫౌండేషన్, ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా అందించాయి.

**గ్రీన్ మెంటర్స్ గురించి**

ఈ అవార్డును 'గ్రీన్ మెంటర్స్' అనే విద్యా సంస్థ అందిస్తోంది. ఈ సంస్థకు ఐక్యరాజ్యసమితి ఎకోసాక్ ప్రత్యేక సలహాదారు హోదా ఉంది. అలాగే యునెస్కో 'గ్రీనింగ్ ఎడ్యుకేషన్ పార్టనర్షిప్'కు ఇది అధికారిక భాగస్వామి. ప్రతి సంవత్సరం క్లైమేట్ వీక్ ఎన్వైసీ సందర్భంగా ఈ సంస్థ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంది.గతంలో ఈ అవార్డును డాక్టర్ జేన్ గూడాల్ (ఐక్యరాజ్యసమితి శాంతి దూత), డాక్టర్ వందన శివ, రాబర్ట్ స్వాన్, డాక్టర్ సిల్వియా ఎర్లే, బెల్జియం యువరాణి ఎస్మెరాల్డా, పాల్ పోల్మన్ (యూనిలీవర్ మాజీ సీఈఓ), లిసా జాక్సన్ (ఆపిల్ ఉపాధ్యక్షురాలు) వంటి ప్రపంచ ప్రఖ్యాత ప్రముఖులు అందుకున్నారు. 'గ్రీన్ మెంటర్స్' వేదికలపై గతంలో బాన్ కి-మూన్, అల్ గోర్, రిచర్డ్ బ్రాన్సన్, జెసిండా ఆర్డెర్న్, క్రిస్టియానా ఫిగ్యూర్స్ వంటి ప్రపంచ నాయకులు ప్రసంగించారు.

## ఆర్టీసీలో పోస్టుల భర్తీపై టీజేఎంయూ హర్షం

సీఎం, మంత్రి, ఎండీకి థాంక్స్ చెప్పిన హనుమంతు ముదిరాజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీజీఎస్ ఆర్టీసీలో సుమారు వెయ్యి మంది ఆర్టీసీ డ్రైవర్ పోస్టులు, గ్యారేజ్ తదితర వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న 743 మంది ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇందుకు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ టీజేఎంయూ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, అలాగే టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్కు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న కండక్టర్ పోస్టలను భర్తీ చేయడంతో పాటు ఇతర పోస్టుల భర్తీకి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టుల భర్తీపై చాలా కాలంగా పలువురు ఎదురు చూస్తున్నారని హనుమంతు ముదిరాజ్ వెల్లడించారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
బుధవారం
24 సెప్టెంబర్ 2025




# రక్షణ ప్రసాదించే దేవత
# చంద్రఘంట దుర్గ

**నవదుర్గలలో మూడో అవతారమైన దుర్గాదేవిని నవరాత్రుల్లో మూడో రోజైన ఆశ్వీయుజ శుక్ల తదియ నాడు చంద్రఘంటదేవిగా పూజిస్తారు. చంద్రఘంట ఈ రూపం మిక్కిలి కళ్యాణ కారకం. శిరస్సుపై ధరించిన అర్థచంద్రుడు ఘంటాకృతి లో ఉండటం వల్ల ఆమెకు చంద్రఘంట అని పేరు వచ్చింది. ఈ తల్లిని శరణుజొచ్చినవారికి ఎల్లప్పుడూ అభయఘంట మోగుతూ ఉంటుంది**



**:చంద్రఘంట ధ్యాన శ్లోకం:**
**పిండజ ప్రవరారూఢా**
**చండకోపాస్త్రకైర్యుతా ప్రసాదం తనుతే**
**మహ్యాం చంద్రఘంటేతి విశ్రుతా**



:పాలక గ్రహం: శుక్ర గ్రహం చంద్రఘంట దేవిచే పరిపాలించ బడుతుంది. చంద్రఘంట దేవి మణిపూర చక్రం తో అనుబంధించబడినది. ఇది నాభి వద్ద ఉంది, శక్తి మరియు విశ్వాసానికి కేంద్రంగా ఉంది. జీవితంలోని సవాళ్లను అధిగమించడానికి అంతర్గత బలం, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసాన్ని పొందడానికి భక్తులు నవరాత్రి మూడవ రోజున ఆమెను పూజిస్తారు, ఈ దేవతను ధ్యానించడం వల్ల మణిపుర చక్రాన్ని సమతుల్యం చేసి దాని కీలక శక్తి తో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరియు వ్యక్తిగత శక్తిని నియంత్రించే శక్తివంతమైన శక్తిని కేంద్రంగాపొందగలరని, దీనివల్ల ఆత్మవిశ్వాసం, సాధికారత మరియు అడ్డంకులను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుంది.

**:చంద్రఘంటా దుర్గ ఇష్టమైన పువ్వు: మల్లెపూలు**

**:చంద్రఘంటా మంత్రం: దేవ్యై చంద్రఘంటాయైనమః**

చంద్రఘంటా దుర్గా, దుర్గాదేవి తొమ్మిది అవతారాల్లో మూడవ అవతారం. భక్తులు ఈ అమ్మవారిని చంద్రఖండ, చండికా, రణచండీ అని కూడా పిలుస్తారు. చంద్రఘంటా అంటే శిరస్సు పై అర్ధచంద్రాకారంతో, గంట కలగి ఉన్నది అని అర్థం. నవరాత్రులలో పూజించే నవదుర్గల్లో మూడో అవతారమైన చంద్రఘంటా దేవి ధైర్యానికీ, శక్తికీ, తేజస్సుకూ ప్రతీకగా భక్తులు భావిస్తారు. ఆమె తన తేజస్సుతో పూజించినవారి పాపాలు, ఈతిబాధలు, రోగాలు, మానసిక రుగ్మతలు, భూత భయాలు దూరం చేస్తుంది.

## చంద్రఘంటా దుర్గా రూప వర్ణన:

చంద్రఘంటా దుర్గా దేవి ఎనిమిది చేతులతో ఉంటుంది. ఒక చేతిలో త్రిశూలం, ఒక దానిలో గద, ఒక చేతిలో ధనుర్బాణాలు, మరో చేతిలో ఖడ్గం, ఇంకో చేతిలో కమండలం ఉంటాయి. కుడి హస్తం మాత్రం అభయముద్రతో ఉంటుంది. చంద్రఘంటా దుర్గాదేవి పులి మీదగానీ, సింహం మీదగానీ వాటిని వాహనముగా అధిరోహిస్తుంది. ఈ వాహనాలు ధైర్యానికి, సాహసానికీ ప్రతీకలు. అమ్మవారి కిరీటంలో అర్ధచంద్రుడు ఉండగా, ఫాలభాగంలో మూడో నేత్రంతో ప్రకాశిస్తుంది ఆ తల్లి. అమ్మవారు బంగారు వర్ణంలో మెరిసిపోతూంటుంది. శివుడు ఈ అమ్మవారి అందానికి ముగ్ధుడయ్యాడని పురాణోక్తి. పులి లేదా సంహవాహిని అయిన అమ్మవారు ధైర్య ప్రదాయిని. నిజానికి ఈ రూపం కొంచెం ఉగ్రమయినా, ఆమె ఎల్లప్పుడూ ప్రశాంత వదనంతోనే ఉంటుంది. ఉగ్రరూపంలోఉండే ఈ అమ్మవారిని చండి, చాముండాదేవి అని పిలుస్తారు. ఈ అమ్మ వారిని ఉపాసించేవారు మొహంలో దైవ శోభతో ప్రకాశిస్తుంటారని భక్తుల నమ్మిక. వారు అద్భుతమైన తేజస్సుతో ఉంటారట. ఈ అమ్మవారిని పూజించేవారు విజయాన్ని అతిశీఘ్రంగా పొందగలరని భక్తుల విశ్వాశం. దుష్టులను శిక్షించేందుకు ఈ అమ్మవారు ఎప్పుడూ తయారుగా ఉంటుందని పురాణోక్తి. అలాగే తన భక్తులకు ప్రశాంతత, జ్ఞానం, ధైర్యం ప్రసాదిస్తుంది ఈ అమ్మవారు. రాక్షసులతో యుద్ధం చేసే సమయంలో అమ్మవారి చేతిలోని ఘంట భీకరమైన శబ్దం చేసిందట. కొందరు రాక్షసులకు ఆ ఘంటానినాదానికే గుండెలవిసాయని దేవి పురాణం చెబుతోంది. అయితే ఈ ఘంటానినాదం ఆమె భక్తులకు మాత్రం శుభదాయకమనీ, ఎంతో మధురంగా వినపడుతుందని ప్రతీతి. దుష్టులకు అమ్మవారి రూపం ఎంత భయదాయకమో, ఉపాసకులకు మాత్రం అంత ప్రశాంతంగా కనిపిస్తుంది.

### :పురాణ గాథ:

శివుడు, పార్వతి దేవిని వివాహం చేసుకోవడానికి ఒప్పుకున్నతరువాత ఆమె ఎంతో సంతోషిస్తుంది. పార్వతీదేవి తల్లిదండ్రులైన మేనకాదేవి, హిమవంతులు కూడా పెళ్ళికి అంగీకరిస్తారు. పెళ్ళి రోజున శివుడు దేవతలతోనూ, మునులతోనూ, తన గణాలతోనూ, శ్మశానంలో తనతో ఉండే భూత, ప్రేత, పిశాచాలతోనూ తరలి విడిదికి వస్తాడు. వారందరినీ చూసి పార్వతి తల్లి మేనకాదేవి కళ్ళు తిరిగి పడిపోతుంది. అప్పుడు అమ్మవారు చంద్రఘంటాదేవి రూపంలో శివునకు కనిపించి, తమ కుటుంబం భయపడకుండా ఉండేలా తన వేషం మార్చుకోమని ఆయనను కోరుతుంది. అప్పుడు శివుడు రాజకుమారుని వేషంలో, లెక్కలేనన్ని నగలతో తయారవుతాడు. అప్పుడు ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులూ భయం పోయి శివుణ్ణి వివాహానికి ఆహ్వానిస్తారు.ఆ తరువాత శివ, పార్వతులు వివాహం చేసుకుంటారు. అలా ప్రజల భయాన్ని పోగొట్టేందుకు అమ్మవారు మొదటిసారి ఇలా చంద్రఘంటా అవతారం ఎత్తింది. శివ, పార్వతుల కుమార్తె కౌషికిగా దుర్గాదేవి జన్మించింది. శుంభ, నిశుంభులను సంహరించమని ఆమెను దేవతలు ప్రార్థించారు. ఆమె యుద్ధం చేస్తుండగా, ఆమె అందం చూసి రాక్షసులు మోహితులవుతారు. అమెను తన తమ్ముడు నిశుంభునికిచ్చి వివాహం చేయాలని శుంభుడు కోరుకుని ధూమ్రలోచనుణ్ణి కౌషికిని ఎత్తుకురమ్మని పంపిస్తారు. అప్పుడు అమ్మవారు తిరిగి చంద్రఘంటా దుర్గా అవతారం ధరించి ధూమ్రలోచనుణ్ణి, అతని పరివారాన్ని సంహరిస్తుంది. అలా శుంభ, నిశుంభులతో యుద్ధంలో నవదుర్గా అవతారాల సమయంలో రెండోసారి చంద్రఘంటా దుర్గా అవతారం ఎత్తింది అమ్మవారు.

# కాశీ విశాలాక్షి దర్శనభాగ్యం

**సకల నయనా నందకరం**



హిందువులకు ఆరాధ్య పుణ్యక్షేత్రం వారణాసి మన దేశంలో అతి ప్రాచీన నగరాల్లో ఒకటి. హిందువులకు అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం కాశి లేదా వారణాసి లయకారుడైన శివయ్యకు అంకితం చేయబడిన క్షేత్రం. దేశంలోని మతపరమైన రాజధానిగా పరిగణించబడుతున్న కాశీ నగరం కేవలం విశ్వనాథునికే కాదు శక్తిపీఠానికి కూడా ప్రసిద్ధి. ఈ నగరం శక్తి ఆరాధనకు కూడా కేంద్రంగా ఉంది. అమ్మవారి శరీర భాగాలు పడిన ప్రదేశాలన్నీ శక్తిపీఠాలుగా మారాయని ప్రతీతి. సప్తమోక్ష పురాణాలలో ఒకటిగా కాశికి విశిష్ట స్థానం ఉంది. కాశీ (వారణాసి) విశిష్టత దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలో ఉంది, ఇక్కడ హిందువులు మరణిస్తే మరణ చక్రం నుండి విము క్తి పొంది మోక్షం లభిస్తుందని గట్టిగా నమ్ముతారు . ఇది శివుని నివాసమని, కాశీ నగరం పవిత్ర గంగా నది పశ్చిమ ఒడ్డున ఉంది, ౧ ప్రపంచంలోనే పురాతన నగరాలలో ఒకటిగా ఉందని విశ్వసిస్తారు. శివుడు మరియు పార్వతి దేవి ఈ నగరంలోనే నివసిస్తారని అందుకే ఇది అత్యంత పవిత్రమైన నగరంగా పరిగణించ బడుతుంది. ఇది ఆధ్యాత్మికతకు మరింత ప్రాముఖ్యతను ఇస్తుంది. మహాభారతం మరియు ఋగ్వేదం వంటి పవిత్ర గ్రంథాలలో కాశీ నగర ప్రాధాన్యత గురించి ప్రస్తావించబడింది. వేల సంవత్సరాల క్రితమే కాశీ ఉండేదని చెప్పేందుకు గుర్తుగా వేదాల్లోనూ, ఇతిహాసాల్లోనీ ఈ నగరం ప్రస్తావవ ఉంది.

అసలు ఈ క్షేత్రంలో కొలువుదీరిన విశ్వేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగాలలో ముఖ్యుడు. అవిముక్త క్షేత్రంగా పేరుపొందింది. కాశీ విశ్వనాథుడి ఆలయానికి కొంత దూరంలోనే విశాలాక్షి అమ్మ కొలు వైంది. 'విశాలాక్షి' అంటే 'పెద్ద కళ్ళు' అని అర్థం. స్కంద పురాణంలో కాశీని సందర్శించే ప్రధాన ఆలయాలలో విశాలాక్షి దేవి ఆలయం ఒకటి. మాత భక్తులు నగరంలోని ఇరుకైన వీధుల గుండా విశాలాక్షి ఆలయానికి చేరుకుంటారు. ఇది భక్తులకు ఆధ్యాత్మికంగా గొప్ప అనుభవం కాశీలోని మీర్ ఘాట్ ప్రాంతంలో పవిత్ర గంగా నది ఒడ్డున ఉన్న విశాలాక్షి ఆలయాన్ని విశాలాక్షి గౌరీ ఆలయం లేదా కాశీ విశాలాక్షి శక్తిపీఠం అని కూడా పిలుస్తారు. కాలక్రమేణా వివిధ దండయాత్రలను ఎదుర్కొన్నప్పటికీ, కాశీలోని అనేక ఇతర దేవాలయాల మాదిరిగానే విశాలాక్షి ఆలయం కూడా తన బలాన్ని నిలుపుకుంది. తన సందర్శన సమయంలో, ఆది శంకరాచార్య దేవత యొక్క శక్తులను పునరుజ్జీవింప జేయడానికి పనిచేశాడు. నేటికీ పూజించబడుతున్న ఆలయంలో 'శ్రీ యంత్రం' ను ఆయన ప్రతిష్టించారు. దీనితో పాటు, ఆది గురు శంకరాచార్య ఆలయంలో మరొక దేవత యొక్క 'ప్రతిష్ఠాపన' కూడా చేశారు.

వారణాసిలోని శక్తిపీఠం విశాలాక్షి చాలా పురాతనమైన మరియు ప్రసిద్ధమైన ఆలయం. తంత్ర చూడామణి ప్రకారం, మాతా సతి రత్నాలతో నిండిన చెవిపోగులు (కుండలం) వారణాసిలో పడ్డాయి. ఆ తరువాత, కాశీలో మాతా విశాలాక్షిని శక్తిగా మరియు భైరవుడిని కాల భైరవిగా పూజిస్తారు. మాతా విశాలాక్షి ఆలయం కాశీ విశ్వనాథుని ఆలయానికి సమీపంలో ఉంది. విశ్వనాథుడు ఇక్కడ విశ్రాంతి తీసుకోవడానికి వస్తారు కాబట్టి ఈ ఆలయంలో కాశీ విశ్వనాథునికి ఒక మంచం కూడా ఉంది. విశాలాక్షి దేవిని పూజించడం ద్వారా మనశ్శాంతి, ఆనందం, సంపద మరియు శ్రేయస్సు లభిస్తాయి. ఇక్కడ మాతా అన్నపూర్ణ పూజ మరియు నైవేద్యాలలో పాల్గొనే భక్తులు తమ ఇంట్లో ఎప్పుడూ ఆహార కొరతను ఎదుర్కోరు ఎందుకంటే మాతా విశాలాక్షిని కూడా మాతా అన్నపూర్ణ యొక్క దైవిక రూపంగా భావిస్తారు. ఈ శక్తిపీఠంలో విశాలాక్షి గర్భగుడిలో రెండు రూపాల్లో దర్శనమిస్తుంటుంది. ఓ రూపం స్వయంభువు, మరో రూపం అర్చామూర్తి. ఆలయంలోకి అడుగుపెట్టగానే ముందుగా అర్చామూర్తిని దర్శించుకుని ఆ తర్వాత స్వయంభుని దర్శించుకోవాలి. ఇక్కడ కొలువైన విశాలాక్షి అమ్మవారి గుడి చాలా చిన్నది. బంగారు తొడుగుతో అమ్మవారు దర్శనమిస్తుంది. ఈ ఆలయంలో దక్షిణాది సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తారు. శక్తి ఆగమ శాస్త్రంలో తమిళ బ్రాహ్మణులు పూజలు నిర్వహిస్తారు. ఆదిశంకరాచార్యాలు శ్రీ చక్రం ప్రతిష్టించినప్పటి నుంచి అక్కడ దక్షిణాది సంప్రదాయాలు పాటించడం ప్రారంభించారు. అమ్మవారి ఎదురుగా ఉన్న శ్రీచక్రం భక్తులు తాకి నమస్కరించుకోవచ్చు. ఆలయంలో శిష్యులతో ఉన్న శంకరాచార్యుల ఫొటో కనిపిస్తుంది. అమ్మవారి గుడి చుట్టూ శివలింగాలు ప్రతిష్టించి ఉంటాయి.

### లిశక్తి పీఠం విశిష్టత:

ఇక్కడ సతీదేవి మణికర్ణిక పడిన ప్రదేశం. అష్టాదశ శక్తి పీఠాలలో వారణాసి 17 వది.పురాణాలలో విశాలాక్షిని ఈ విశ్వాన్ని పరిపాలించే దేవతగా వర్ణించారు. తాంత్రిక శాస్త్రంలో మహాకాళి రూపంగా చెబుతారు. కాశీలో మరణించిన వారికి ఈమె కర్మబంధాలను తొలగిస్తుందని..కాశీ విశ్వనాథుడు మహాకాళుడి రూపంలో మారి చనిపోయిన వారి చెవిలో తారకమంత్రం ఉపదేశించి మోక్షాన్ని అనుగ్రహిస్తాడని ప్రతీతి.

### అన్నపూర్ణాదేవి వృతాంతం:

స్కాంద పురాణంలో ఉన్న ఓ కథ ప్రకారం వారణాసిలో వ్యాసభగవానునికి, ఆయన శిష్యులకు ఏడు రోజుల పాటు భిక్ష దొరకలేదు. ఆగ్రహంతో వ్యాసుడు కాశీ నగరాన్ని శపించాడట. అప్పుడు అన్నపూర్ణగా అవతరించిన విశాలాక్షి వ్యాసుడిని, తన శిష్యులను ఆహ్వానించి భోజనం వడ్డించింది. అయితే కాశీపై ఆగ్రహం చూపిన వ్యాసుడిని పరమేశ్వరుడు కాశీ నుంచి బరిష్కరించడం..తప్పు క్షమించమని వ్యాసుడు వేడుకోవడంతో ... తిరిగి కాశీలోకి అనుమతిస్తానని శివుడు చెప్పాడు. అన్నపూర్ణ, విశాలాక్షి ఒకరే అన్నది భక్తుల భావన. అయితే కాలక్రమంలో రెండు ఆలయాలు ఏర్పడ్డాయి. విశ్వనాథుని గుడికి దగ్గరలో అన్న పూర్ణ ఆలయం .దీనికి కొద్ది దూరం లో విశాలాక్షి ఆలయం ఉంది. అవివాహితులు గంగలో స్నానమాచరించి విశాలాక్షిని దర్శించుకుంటే చక్కని భాగస్వామి లభిస్తారు.మణి కర్ణికా ఘాట్ లో వేలమంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారు.



**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము %డ% వాస్తు నిపుణురాలు**

## శ్రీ చంద్రఘంట దుర్గా దేవి ఆలయం



వారణాసిలో నవదుర్గ ఆలయాలు ప్రత్యేకమైనవి. ముఖ్యంగా ఈ చంద్రఘంటా ఆలయం చౌక్ పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉంది. వారణాసిలోని చంద్రఘంట దేవి మందిరం జైత్‌పురిలో వారణాసి, ఉత్తర ప్రదేశ్ లొ ఉన్ది. నవరాత్రి మూడవ రోజున భక్తులు ఈ ఆలయానికి తరలివచ్చి కొబ్బరికాయలు, చున్రిస్ అని పిలువబడే ఎర్రటి గుడ్డ ముక్కలు మరియు ఎర్రటి పువ్వుల రూపంలో నైవేద్యాలు చేస్తారు. వారణాసిలోని దేవాలయం కాకుండా, భారతదేశం అంతటా ప్రజలు ఈ పవిత్రమైన రోజున చంద్రఘంట విగ్రహాలను పూజిస్తారు.

**అమ్మవారి నైవేద్యం ...** నవరాత్రి ఉత్సవాలలో ప్రతి మూడవ రోజు శుక్లపక్షంలో దీన్ని జరుపుకుంటారు. చంద్రఘంటా అమ్మవారిని పూజిస్తారు మీరు ప్రసాదంగా నైవేద్యం పాలు, స్వీట్లు లేదా ఖీర్లను అందించడం ద్వారా అమ్మవారు సంతోషిస్తుంది. అన్ని తప్పులను మరియు దుష్టశక్తులను నాశనం చేయటానికి అవతరించిన రూపం చంద్రఘంట దేవత.

**చంద్రఘంటా స్తుతి – యాదేవీ సర్వభూతేషు/ చంద్రఘంటారూపేణ సంస్థితా**
**నమస్తస్మైనమస్తస్మై/ నమస్తస్మైనమో నమః**

## ఇంద్రకీలాద్రి లో శ్రీ అన్నపూర్ణ దేవి" గా



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదు-ర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 24 బుధ వారం ఆశ్వీజ శుద్ధ తదియ "శ్రీ అన్నపూర్ణ దేవి" గా మూడవరోజు అలంకారము చేస్తారు.

**అమ్మవారికి నైవేద్యము: దద్దోజనం లేదా కట్టె పొంగలి**
**అమ్మవారి చీర అలంకారం: పసుపు రంగు చీర**

# ఓడిన తర్వాత పాకిస్థాన్ ఏడుపు

### మళ్లీ ఐసిసి కి ఫిర్యాదు - ఈసారి థర్డ్ అంపైర్ పై ఆరోపణలు



భారత్తో మ్యాచ్లో ఓడిన ప్రతీసారి ఏదో విధంగా కొత్త వివాదాలకు తెర లేపుతుంది. టీమ్ఇండియా తాము చిత్తుగా ఓడిన విషయాన్ని వదిలేసి కాంట్రవర్సీలు సృష్టించడం పాకిస్థాన్కు అలవాటు అయిపోయింది. గ్రూప్ దశలో మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా ప్లేయర్లు షేక్హ్యాండ్ ఇవ్వకపోవడానికి రిఫరీ అండీ పైక్రాఫ్ట్ను పీసీబీ దోషిగా చూపింది. తాజాగా సూపర్ 4 మ్యాచ్ తర్వాత థర్డ్ అంపైర్పై ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఎందుకంటే?

**థర్డ్ అంపైర్పై ఐసీసీకి కంప్లైంట్! :** పాకిస్థాన్ ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ఫకర్ జమాన్ క్యాచౌట్గా పెవిలియన్కు చేరాడు. హార్దిక్ పాండ్య బౌలింగ్లో ఫకర్ జమాన్ షాట్ ఆడబోగా, బంతి బ్యాట్కు తాకి వికెట్ కీపర్ వైపునకు వెళ్లింది. కీపర్ సంజు శాంసన్ ఈ బంతిని అద్భుతంగా క్యాచ్ పట్టుకొని అప్పీల్ చేశాడు. అయితే క్యాచ్పై క్లారిటీ లేకపోవడంతో ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్కు రిఫర్ చేశారు. థర్డ్ అంపైర్ వివిధ యాంగిల్స్లో రిప్లైలో పరిశీలించిన తర్వాత ఔట్గా ప్రకటించారు. జమాన్ అసహనంతో మైదానం వీడాడు. బంతి కిందే శాంసన్ గ్లౌవ్స్ ఉన్నట్లు రిప్లైలో తెలుస్తోంది. దీంతో థర్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని ఔట్గా ప్రకటించారు. అయితే జమాన్ ఔట్ అవ్వడం తమ జట్టుకు నష్టం కలిగించిందని, మ్యాచ్లో అంపైర్లు భారత్కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పాక్ మాజీలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జమాన్ ఔట్ వ్యవహారంలో పాక్ టీమ్ మేనేజ్మెంట్ ఐసీసీ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

**కెప్టెన్ ఏమన్నాడంటే?** మ్యాచ్ అనంతరం, ఫఖర్ జమాన్ క్యాచ్పై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా స్పందించాడు. "ఆ నిర్ణయం గురించి నాకు తెలియదు. అది స్పష్టంగా అంపైర్ పని. అయితే అంపైర్లు కూడా తప్పులు చేయవచ్చు. నాకు దానితో ఎటువంటి సమస్య లేదు. కానీ బంతి కీపర్కు చేరకుండానే బౌన్స్ అయినట్లు కనిపిస్తోంది. అప్పటికే అతడు బ్యాటింగ్ చేస్తున్న తీరును బట్టి, జమాన్ పవర్ ప్లే మొత్తం క్రీజులో ఉండి ఉంటే మేం 190 పరుగులు చేసి ఉండేవాళ్లం. కానీ నాకు తెలిసి బంతి కీపర్కు చేరకుండానే బౌన్స్ అయింది" అని పాక్ కెప్టెన్ అన్నాడు.

**అప్పుడు రిఫరీపై :** తొలి మ్యాచ్లో టీమ్ఇండియా ఆటగాళ్లు పాక్ ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడానికి కూడా పీసీబీ రిఫరీ పైక్రాఫ్ట్ను బాధ్యుడిని చేసింది. అతడిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలుగుతామని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కానీ, పీసీబీ డిమాండ్ను ఐసీసీ తిరస్కరించింది. ఆదివారం నాటి మ్యాచ్కు కూడా పైక్రాఫ్ట్నే రిఫరీగా నియమించింది. ఇక తాజాగా క్యాచౌట్ విషయంలో మరోసారి కాంట్రవర్సీ చేయాలని ప్రయత్నిస్తోంది. ఇలా మ్యాచ్లో ఓడిన ప్రతిసారీ పాక్ కొత్త రాగం ఎత్తుకోవడం మామూలైపోయింది!

**మ్యాచ్ విషయానికొస్తే :** 172 పరుగుల ఛేదనను భారత్ ధీటుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ (75 పరుగులు), గిల్ (47 పరుగులు) మంచి ఆరంభం ఇచ్చారు. ఈ ఇద్దరూ తొలి వికెట్కు 9.4 ఓవర్లలోనే 105 పరుగులు జోడించారు. ఆ తర్వాత వరుసగా వికెట్లు పడినా, తిలక్ వర్మ (30 పరుగులు) రాణించాడు. 8 పరుగులు కావాల్సిన దశలో వర్మ వరుసగా 6, 4 బాది మ్యాచ్ను ముగించాడు.

# రిటైర్మెంట్ పై క్వింటన్ డికాక్ యుటర్న్

### వెను వెంటనే జాతీయ జట్టులో చోటు



సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ టోర్నీతో వన్డేలకు గుడ్? బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్?కప్?లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్? మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరఫున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే నెలలో పాకిస్థాన్?తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు.? అయితే టీ20 వరల్డ్?కప్ తర్వాత పొట్ట ఫార్మాట్?లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్?కు సెంట్రల్ కాంట్రాక్ట్? దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్?కప్? టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్? టూర్?లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది.

నమీబియా టూర్ (ఏకైక టీ20)
ఏకైక టీ20- అక్టోబర్ 11- విండోక్

**పాకిస్థాన్ పర్యటన**

**టెస్టు సిరీస్ :** తొలి టెస్టు - అక్టోబర్ 12 - అక్టోబర్ 16- లాహోర్, రెండో టెస్టు- అక్టోబర్ 20- అక్టోబర్ 24- రావల్పిండి

**టీ20 సిరీస్ :** తొలి టీ20- అక్టోబర్ 28- రావల్పిండి, రెండో టీ20- అక్టోబర్ 31- లాహోర్, మూడో టీ20- నవంబర్ 01- లహోర్

**వన్డే సిరీస్ :** తొలి వన్డే- నవంబర్ 04- ఫైసలాబాద్, రెండో వన్డే- నవంబర్ 06- ఫైసలాబాద్, మూడో వన్డే- నవంబర్ 08- ఫైసలాబాద్,

కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంటరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు.

**2023 వన్డే వరల్డ్?కప్?లో పలు రికార్డులు**

2023 వన్డే వరల్డ్?కప్?లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్?కప్?లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

# పాకిస్థాన్ ఫినిష్- జోరుమీదున్న భారత్

### పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో టీమ్ ఇండియా
### నేడు బంగ్లాదేశ్ ను ఢీ కొట్టనున్న భారత్



ఆసియా కప్ లో టీమ్ఇండియా జోరు కొనసాగుతోంది. తాజాగా సూపర్ 4లో పాకిస్థాన్ ను ఎదుర్కొన్న టీమ్ ఇండియా ఘన విజయం సాధించింది. దీంతో ఇప్పటివరకు గ్రూప్ దశ సహా సూపర్ 4 దాకా ఆడిన నాలుగు మ్యాచ్ ల్లోనూ విజయం సాధించింది. ఇందులో రెండుసార్లు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్పై రెండు మ్యాచ్లో నెగ్గడం విశేషం. ఇక యూఏఈ, ఒమన్పై ఒక్కో మ్యాచ్ లో నెగ్గింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలో దిగిన భారత్ అంచనాలకు తగ్గట్లే రాణిస్తూ దూసుకుపోతోంది. ఈ క్రమంలో భారత్ తదుపరి మ్యాచ్ ఎప్పుడు? టీమ్ఇండియా నెక్స్ట్ ఎవరితో ఆడనుంది? అని ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఫైనల్కు చేరాలంటే ఇంకా ఎన్ని మ్యాచ్లు మిగిలి ఉన్నాయి? ఇకా ఎవరెవరిని ఎప్పుడెప్పుడు ఢీ కొట్టనుందని చర్చించుకుంటున్నారు. మరి దీనిపై ఓ లుక్కేద్దాం!

**తదుపరి ప్రత్యర్థి! :** సూపర్ 4 దశలో తొలి మ్యాచ్లోనే పాకిస్థాన్ పై ఘనవిజయం సాధించిన టీమ్ఇండియా రెట్టించిన ఉత్సాహంతో తదుపరి పోరుకు రెడీ అవుతోంది. ఈ టోర్నీలో భారత్ తన తర్వాతి మ్యాచ్లో బంగ్లాదేశ్ ను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్లు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదిక కానుంది. సెప్టెంబర్ 24 (బుధవారం) ఉండనుంది. రాత్రి 8.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత శ్రీలంకతో మ్యాచ్తో టీమ్ఇండియా సూపర్ 4 స్టేజ్ ముగుస్తుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 26 న ఉంది.

**టాప్ లో భారత్ :** సూపర్ 4లో తొలి మ్యాచ్లోనే పాక్ పై విజయంతో టీమ్ ఇండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. బంగ్లాదేశ్తోపాటు 2 పాయింట్లే ఉన్నా, నెట్రన్రేట్ అత్యధికంగా ఉండడంతో భారత్ పాప్లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం భారత్ 2 పాయింట్లు (ం0. 689)తో తొలి స్థానంలో ఉంది. బంగ్లాకూడా రెండు పాయింట్లు (ం 0.121)తో రెండో స్థానంలో కొనసాగుతోంది.

**ఫైనల్కు ఇలా! :** సూపర్ 4 దశ ముగిసేసరికి టాప్ రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్కు అర్హత సాధిస్తాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచే జట్లు ఫైనల్కు చేరతాయి. మూడు, నాలుగు ప్లేస్లో ఉన్న టీమ్స్ డైరెక్టా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోతాయి. సెప్టెంబర్ 28న ఫైనల్ మ్యాచ్ ఉండనుంది. దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ ఉండనుంది.

**ఛేజింగ్ అదుర్స్! :** పాకిస్థాన్తో 172 పరుగుల ఛేదనను భారత్ ధీటుగా ఆరంభించింది. ఇన్నింగ్స్ తొలి బంతినే అభిషేక్ సిక్స్గా మలిచి సూపర్ ఆరంభం ఇచ్చాడు. మరోవైపు గిల్ కూడా చక్కటి సహకారం అందించడంతో 9.4 ఓవర్లలోనే భారత్ స్కోరు 105 పరుగులు దాటింది. ఆ జోరు చూస్తుంటే వికెట్ కోల్పోకుండానే టీమ్ఇండియా విజయం సాధిస్తుందని అంతా భావించారు. ఫహీమ్ బౌలింగ్లో గిల్, ఆ వెంటనే రవూఫ్ ఓవర్లో సూర్య (0) ఔట్ అయ్యారు. ఆ తర్వాత రెండు ఫోర్లు, సిక్స్ బాదిన అభిషేక్ కూడా పెవిలియన్ చేరిపోయాడు. దీంతో 13 ఓవర్లకు టీమ్ఇండియా స్కోరు 126/3. శాంసన్ (13) ధాటిగా ఆడలేకపోయాడు. చివర్లో శాంసన్ ఔటైనా, తిలక్ వర్మ (30 పరుగులు)రాణించాడు. 8 పరుగులు కావాల్సిన దశలో వర్మ వరుసగా 6, 4 బాది మ్యాచ్ను ముగించాడు.

# రోహిత్ దోస్త్ మిరాకిల్ రికార్డ్

### 38 ఏళ్ల కీరాన్ పొలార్డ్ సంచలనం

38 ఏళ్ల కీరాన్ పొలార్డ్ టీ20 క్రికెట్లో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇప్పుడు, ఈ రికార్డుల జాబితాకు మరో ప్రపంచ రికార్డు జోడించాడు. అది కూడా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇంతకు ముందు ఏ ఆటగాడు చేయలేని రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 క్రికెట్లో కీరాన్ పొలార్డ్ ప్రపంచ రికార్డుల పరంపర కొనసాగుతోంది. ఈసారి కరేబియన్ ప్రీమియర్ లీగ్ ద్వారా 700 మ్యాచ్లు, 14 వేల పరుగుల ప్రపంచ రికార్డును రాసిన పొలార్డ్ ఇప్పుడు మరో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో గయానా అమెజాన్ వారియర్స్తో జరిగిన సీపీఎల్ ఫైనల్లో ట్రిన్బాగో నైట్ రైడర్స్ తరపున ఆడిన కీరన్ పొలార్డ్ మొత్తం 4 క్యాచ్లు పట్టాడు. ఈ క్యాచ్లతో పొలార్డ్ టీ20 క్రికెట్లో 400 క్యాచ్ల మైలురాయిని చేరుకున్నాడు.

వెస్టిండీస్తోపాటు ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్ జట్ల తరపున 720 మ్యాచ్లు ఆడిన కీరన్ పొలార్డ్ ఇప్పటివరకు 401 క్యాచ్లు పట్టాడు. దీంతో టీ20 క్రికెట్ చరిత్రలో 400ం క్యాచ్లు పట్టిన ప్రపంచంలోనే ఏకైక ఫీల్డర్గా అతను ఘనత సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కీరన్ పొలార్డ్ తప్ప, ప్రపంచంలో మరే ఆటగాడు టీ20 క్రికెట్లో 350 కంటే ఎక్కువ క్యాచ్లు తీసుకోలేదు. 320 క్యాచ్లు తీసుకున్న దక్షిణాఫ్రికాకు చెందిన డేవిడ్ మిల్లర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు 400ం క్యాచ్లతో కొత్త మైలురాయిని దాటిన కీరన్ పొలార్డ్, రాబోయే టీ20 మ్యాచ్లలో 326 పరుగులు చేస్తే కొత్త చరిత్ర సృష్టిస్తాడు. అంటే టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన క్రిస్ గేల్ (14562) ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి కీరన్ పొలార్డ్ (14237) కు ఇంకా 326 పరుగులు మాత్రమే అవసరం. అందువల్ల టీ20 పరుగుల జాబితాలో కూడా పొలార్డ్ అగ్రస్థానంలో ఉంటాడని ఆశించవచ్చు.



# గాయపడిన కెప్టెన్..

### భారత్తో మ్యాచ్ కు ముందే బంగ్లాలో ఆందోళన



ఆసియా కప్లో సెప్టెంబర్ 24న భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రెండు జట్లకు కీలకం. ఎందుకంటే, విజేత ఫైనల్కు చేరుకునే అవకాశం ఉంది. అయితే, ఈ మ్యాచ్కు ముందే బంగ్లాదేశ్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఐసీసీ అకాడమీ గ్రౌండ్లో ప్రాక్టీస్ సమయంలో అతనికి వెన్నునొప్పి వచ్చింది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, షాట్ ఆడుతున్నప్పుడు దాస్ వెన్ను కండరాలకు నొప్పి రావడంతో అతను నేలపై పడిపోయాడు. లిట్టన్ దాస్ తదనంతరం బ్యాటింగ్ ఆపేశాడు.

**లిట్టన్ దాస్ ఆడతాడా? :** లిట్టన్ దాస్ గాయం తీవ్రత ఇంకా తెలియలేదు. కానీ, స్వీర్ కట్ షాట్ ఆడుతున్నప్పుడు అతని ఎడమ గజ్జల్లో గాయమైంది. ఆ తర్వాత జట్టు ఫిజియో బయాజిద్ ఉల్ ఇస్లాం చికిత్స చేయించుకున్నాడని నివేదికలు సూచిస్తున్నాయి. అతని పరిస్థితి ఇలాగే కొనసాగడంతో, అతను ప్రాక్టీస్ సెషన్ నుంచి వైదొలిగాడు. అయితే, లిట్టన్ దాస్ భారత్తో జరిగే మ్యాచ్లో ఆడగలడా? లిట్టన్ దాస్ తదుపరి మ్యాచ్కు పూర్తిగా కోలుకుంటున్నట్లు మంగళవారం %దీజదీ% అధికారి ఒకరు క్రిక్బజ్తో అన్నారు. అతను బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కానీ, అతని గాయం ఎంతవరకు ఉందో వైద్య పరీక్షల తర్వాత మాత్రమే నిర్ణయించనున్నారు. లిట్టన్ దాస్ భారత్తో జరిగే మ్యాచ్కు దూరమైతే, అది బంగ్లాదేశ్కు పెద్ద దెబ్బ అవుతుంది.

**ఆసియా కప్లో లిట్టన్ దాస్ ప్రదర్శన..** ప్రస్తుత ఆసియా కప్లో లిట్టన్ దాస్ 29.75 సగటుతో 119 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 129.34గా ఉంది. అతను కెప్టెన్, వికెట్ కీపర్గా కనిపిస్తున్నాడు. లిట్టన్ ఆడకపోతే, అతని స్థానంలో జట్టును ఎవరు నడిపిస్తారనే ప్రశ్న బంగ్లాదేశ్కు పెద్ద ఆందోళన కలిగిస్తుంది. ఈ ఆసియా కప్లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టోర్నమెంట్లో అత్యుత్తమ జట్టు అయిన భారత్తో తలపడుతున్నందున ఈ ఆందోళన చాలా ముఖ్యమైనది.

# డూ-ఆర్-డై..

### ఈ మ్యాచ్ ఓడిపోతే పాకిస్థాన్ ఇంటికేనా..?



2025 ఆసియా కప్లో పాకిస్థాన్ నేడు శ్రీలంకతో తలపడుతుంది. ఇది పాకిస్థాన్కు డూ-ఆర్-డై మ్యాచ్. ఈరోజు పాకిస్థాన్ ఓడిపోతే, ఫైనల్కు చేరుకోవాలనే ఆశలు అడియాశలుగా మారిపోతాయి. శ్రీలంక కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటోంది. రెండు జట్లు తమ తొలి సూపర్ ఫోర్ మ్యాచ్లో పరాజయాలను చవిచూశాయి. శ్రీలంక తన తొలి సూపర్ ఫోర్ మ్యాచ్లో బంగ్లాదేశ్ చేతిలో నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. మరోవైపు, పాకిస్థాన్ తన సూపర్ ఫోర్ ఓపెనర్లో భారత్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్లో ఓడిన జట్టు దాదాపుగా ఇంటిదారి పడుతుంది. సూపర్ 4 స్టాండింగ్స్లో భారత్, బంగ్లాదేశ్ చెరో రెండు పాయింట్లను కలిగి ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ జట్టు మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. భారత్ తో ఓటమి అనంతరం.. పాక్ నెట్ రన్ రేట్ ను -0.689కి పడిపోయింది. ఫలితంగా, సూపర్ ఫోర్ పాయింట్స్ టేబుల్లో పాకిస్థాన్ ప్రస్తుతం చివరి స్థానంలో ఉంది. శ్రీలంక, పాకిస్థాన్ వరుసగా మూడు, నాల్గవ స్థానాల్లో ఉన్నాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా తీవ్ర ఒత్తిడిలో డూ-ఆర్-డై పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఇక నేటి మ్యాచ్ లో శ్రీలంక ఎలాగైనా గెలవాలని భారత్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

**పాకిస్థాన్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11:** సైమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), ఫఖర్ జమాన్, సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), ఫహీమ్ అష్రఫ్, హుస్సేన్ తలాత్, మహ్మద్ నవాజ్, షాహీన్ షా అఫ్రిది, హారీస్ రవూఫ్ మరియు అబ్రర్ అహ్మద్.

**శ్రీలంక ప్రాబబుల్ ప్లేయింగ్ 11**: పాతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్ (వికెట్ కీపర్), కమిల్ మిషార, కుసల్ పెరీరా, చరిత్ అసలంక (కెప్టెన్), దసున్ షనక, కమిందు మెండిస్, వనిందు హసరంగా, దునిత్ వెలలాగే, దుష్మంత చమీర, నువాన్ తుషార.

# హారిస్ రవూఫ్కు పెరిగిన మద్దతు..

### వివాదాలకు దారితీస్తున్న భారత్, పాకిస్థాన్ మ్యాచ్ లు - హారిస్ రవూఫ్ ఘటన సోషల్ మీడియాలో
### దుమారం -పాకిస్థాన్ మహిళా ప్లేయర్స్ సైతం కవ్వింపులు



ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ జట్ల మ్యాచ్లు పలు వివాదాలకు దారితీస్తున్నాయి. లీగ్ దశ మ్యాచ్లో పాక్ ఆటగాళ్లతో భారత్ ప్లేయర్లు కరచాలనం చేయకపోవడం పెను దుమారం రేపింది. ఆ అవమానాన్ని పాకిస్థాన్ ఆటగాళ్లతో సహా మాజీలు, అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. తాజాగా దాయాది దేశాలు గ్రూప్-4లో తలపడగా.. పలుసార్లు ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా పాక్ సీనియర్ పేసర్ హారిస్ రవూఫ్ ఘటన సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. భారత్ ఇన్నింగ్స్ సందర్భంగా పాకిస్థాన్ పేసర్ హారిస్ రవూఫ్ బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నాడు. భారత అభిమానులు 'కోహ్లీ, కోహ్లీ' అంటూ అరిచారు. దీంతో హారిస్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. అభిమానుల వైపు తిరిగి.. తన చేతితో '6-0' అంటూ సైగలు చేశాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ప్రయోగించిన 6 ఫైటర్ జెట్లను పాక్ కూల్చివేసినట్లు సైగలు చేశాడు. ఇప్పటివరకు 6 జెట్ ఫ్లైట్స్కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు కానీ.. అదే నిజమని పాక్ క్రికెటర్లు నమ్ముతున్నారు. అందులో భాగంగానే హారిస్ కావాలనే అలా సైగలు చేశాడు. హారిస్ రవూఫ్ తీరుపై సోషల్ మీడియాలో సర్వత్రా విమర్శలు వచ్చాయి. అయితే పాకిస్థాన్ నుంచి మాత్రం అతడికి రోజురోజుకు మద్దతు పెరగుతోంది. హరీస్ సతీమణి ముజ్నా మసూద్ మాలిక్ పెట్టిన పోస్ట్ అగ్నికి ఆజ్యం పోసినట్టు అయింది. హరీస్ 6-0 సంజ్ఞను సోషల్ మీడియాలో షేర్ చేసి.. 'మ్యాచ్ ఓడినా యుద్ధం గెలిచాం' అని క్యాప్షన్గా పేర్కొంది. మరోవైపు పాకిస్థాన్ మహిళా ప్లేయర్స్ సైతం కవ్వింపులకు దిగుతున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే మ్యాచ్లో నష్రా సంధు, సిద్ర అమిన్లు 6-0 సంజ్ఞ చేశారు. పాక్ ప్రభుత్వం ఆదేశాల మేరకే ఇద్దరు మహిళా ప్లేయర్స్ ఈ సంజ్ఞ చేసినట్లు తెలుస్తోంది. నష్రా, సిద్ర తీరుపై భారత ఫాన్స్ మండిపడుతున్నారు. 'మీకు ఇదేం పోయేకాలం' అంటూ సెటైర్స్ వేస్తున్నారు.

suryachitramagazine@gmail.com

సూర్య
హైదరాబాద్
బుధవారం
24 సెప్టెంబర్ 2025



# సూర్య సినిమా

## సినిమా టికెట్ ధర పెంపు.. హైకోర్టు స్టే



కర్ణాటక సినిమా టికెట్ ధరల విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని థియేటర్లలో సినిమా టికెట్ ధర రూ.200 మించకుండా పరిమితి విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని పన్నులతో సహా సినిమా ధర రూ.200కే పరిమి తంగా ఉండాలని, ఇది సింగిల్ స్క్రీన్ తో పాటు మల్టీప్లెక్స్ లకు కూడా వర్తిస్తుందని తెలిపింది. దీని ప్రకారం... రాష్ట్రంలోని సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ ల్లో ధర రూ.120 – రూ.200 మధ్యే ఉండాల్సి ఉంటుంది. ప్రముఖ థియేటర్ చైన్లు ఐమాక్స్, పీవీఆర్, 4డీఎక్స్, ఐసీఈ ఆయా థియేటర్లలో ఛార్జీలతో కలిపి రూ.236గా ఉండవచ్చని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 75 సీటింగ్ కెపాసిటీ కంటే తక్కు వగా ఉన్న స్క్రీన్లలో కూడా రూ.200 కంటే కాస్త ఎక్కువగా పెంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది. అయితే రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించి, ప్రజలందరికీ సినిమా చూడడం సులభం చేయడమే లక్ష్యంగా కొత్త నిబంధన తీసుకొస్తున్నట్లు సీఎం సిద్ధరామయ్య ఇటీవల తెలిపారు. కానీ, ఇది అన్యాయమని, ఇలా ప్రభుత్వమే టికెట్ ధరలపై పరిమితి విధించడం కరెక్ట్ కాదని థియేటర్ల ఓనర్లు, మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సినీ నిర్మాతలు వాపోయారు. సింగిల్ స్క్రీన్లకు మల్టీపెక్స్ లకు ఒకే ధర ఉండడం ఎలా సాధ్యమని, మల్టీపెక్స్ లకు మెయింటెనెన్స్ ఖర్చు ఎక్కువ ఉంటుందని పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ పిటిషన్ జస్టిస్ రవి వి హెస్మాని ముందుకు విచారణకు వచ్చింది. టికెట్ ధరలపై పరిమితి విధించడం అనవ సర చర్య అని, టికెట్ ధర అనేది థియేటర్లో కల్పించే వసతులను బట్టి ఉంటుందని పిటిషనర్లు కోర్టుకు వివ రించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ప్రభుత్వం విధించిన టికెట్ ధరల పరిమితిపై స్టే విధించింది. తదుపరి విచారణ జరిపి తుది తీర్పు ఇచ్చే వరకు ధరలపై పరిమితిని అమల చేయకూడదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికైతే థియేటర్ల ఓనర్లు వాళ్ల రేట్ల ప్రకారమే ఛార్జ్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే ప్రభుత్వం అన్ని భాషల సినిమాలకు టికెట్ ధర సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ ల్లో రూ.200 మించకుండా పరిమితి విధించింది. 2025–26 బడ్జెట్ సమావేశాల్లో సీఎం ఈ ప్రకటన చేశారు. సినీ రంగాన్ని ప్రోత్సహించడం, మిడిల్ క్లాస్ కు కూడా టికెట్ ధర అందుబాటులోకి తీసుకురావడానికే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు.

## 'స్కంద' వాహన మోషన్ పిక్చర్స్ టైటిల్ అనౌన్స్‌మెంట్



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు హీరోగా జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కోనవెంకట్ సమర్పి స్తున్నారు. ఈ సినిమా టైటిల్‌ని దసరా కానుకగా అక్టో బర్ 2న అనౌన్స్ చేయనున్నారు. గన్స్, గ్రనైడ్, రోజ్ ఫ్లవర్స్, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో డిజైన్ చేసిన టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో చాలా క్యురియాసిటీ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మహిమా నంబి యార్, రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే, శత్రు, సాయిచంద్, బ్రహ్మాజీ, కమెడియన్ సత్య, రెడిన్ కింగ్స్లీకీలక పాత్రలు పోషిస్తు న్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీ, ఛోటా కె ప్రసాద్ ఎడిటర్.

## అనకొండ తిరిగి వచ్చేసింది

### యాక్షన్, థ్రిల్స్ పక్కా

ప్రేక్షకులను ఒకప్పుడు ఉర్రూతలూగించిన హాలీవుడ్ యాక్షన్ సిరీస్ 'అనకొండ' సరికొత్త అవతారంలో మళ్లీ వెండి తెరపైకి రాబోతోంది. ఈసారి కేవలం భయం మాత్రమే కాకుండా యాక్షన్, కామెడీ, క్రూరమైన గందరగోళం కలగలిపి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. పాల్ రుడ్, జాక్ బ్లాక్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఈ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా నిర్మించిన ఈ చిత్రానికి టామ్ గోర్మికన్ దర్శకత్వం వహించారు. ఇక కథ విషయానికి వస్తే, మధ్య వయసులో ఉన్న ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ – డగ్ (జాక్ బ్లాక్) మరియు గ్రిఫ్ (పాల్ రుడ్) – తమ అభిమాన పాత సినిమాను రీమేక్ చేయాలనుకుంటారు. ఇందుకోసం అమెజాన్ అడవిలోకి వెళ్లిన వీరికి ఊహించని విధంగా ఒక



నిజమైన భారీ అనకొండ ఎదురవుతుంది. ఇక అప్పటి నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి వీరు సినిమా నిర్మాతల నుండి అసాధారణమైన పోరాట యోధులుగా మారాల్సి వస్తుంది. ఈ సినిమాలో కామెడీ, థ్రిల్లింగ్ సాహసాలుతో పాటు ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు పుష్కలంగా ఉంటాయి. స్టీవ్ జాన్, థాండివే న్యూటన్, డానియేలా మెల్చియోర్, సెల్టన్ మెల్లో వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. బ్రాడ్ ఫుల్లర్, ఆండ్రూ ఫార్మ్, కెవిన్ ఎట్టెన్, టామ్ గోర్మికన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.

# ఆర్.సి.లో బాలీవుడ్ భామ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది అనే పాన్ ఇండియన్ ప్రాజెక్టుతో బిజీగా ఉన్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా, పెద్దిపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ఈ మూవీ తర్వాత రామ్ చరణ్, సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చింది. చరణ్ సరసన బాలీవుడ్ హీరోయిన్? రంగస్థలం తర్వాత సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీపై భారీ అంచనాలుండగా, ఇప్పుడు ఈ ప్రాజెక్టు గురించి ఓ క్రేజీ అప్డేట్ వినిపిస్తోంది. చరణ్ కెరీర్లో 17వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో రామ్ చరణ్ సరసన నటించడానికి బాలీవుడ్ భామను తీసుకోవాలని సుకుమార్ భావిస్తున్నారట. ఫ్లాప్ హీరోయిన్ ను ఎందుకని మెగా ఫ్యాన్స్ నిరాశ ఆ బాలీవుడ్ బ్యూటీ మరెవరో కాదు. కృతి సనన్. ఇప్పటికే చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించిందని, కథా చర్చలు జరుపుతున్నారని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. టాలీవుడ్ లో కృతి ఇప్పటికే మూడు సినిమాలు చేశారు. కానీ ఆ మూడు సినిమాల ఫలితాలూ ఆకట్టుకునే స్థాయిలో లేవనేది కొత్తగా చెప్పనక్కర్లేదు. కృతి టాలీవుడ్ లో ముందుగా 1 నేనొక్కడినే చేయగా, ఆ తర్వాత దోచెయ్, ఆఖరిగా ఆదిపురుష్ సినిమాలు చేశారు. ఆ మూడు సినిమాలూ బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచే ఫలితాల్నే అందుకున్నాయి. అలాంటి హీరోయిన్ ను ఇప్పుడు రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా తీసుకుంటున్నారని తెలియడంతో మెగా ఫ్యాన్స్ నిరాశ చెందుతూ, ఫ్లాపుల హీరోయిన్ ను ఎందుకు తీసుకుంటున్నారని తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఆర్.సి.17 స్క్రిప్ట్ పూర్తి ఇక సుకుమార్ విషయానికొస్తే ఇప్పటికే ఆయన ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసి ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ను జరుపుతున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఈసారి చరణ్ సినిమాకు సుకుమార్ దర్శకుడిగానే కాకుండా నిర్మాణ బాధ్యతలను కూడా చూసుకోనున్నారు. పుష్ప2 తర్వాత సుకుమార్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుకు పాన్ ఇండియా స్థాయిలో మంచి హైప్ వచ్చే అవకాశముంది.

## 'మర్దానీ 3' పోస్టర్



నవరాత్రి శుభారంభం సందర్భంగా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'మర్దానీ 3' పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంచి, చెడుకి జరిగే పోరాటాల్ని 'మర్దానీ 3'లో చూపించబోతోన్నారు. రాణీ ముఖర్జీ తనకు ఎంతో ఇష్టమైన, ప్రేమించిన డేర్ డెవిల్ పోలీస్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో మరోసారి కనిపించబోతోన్నారు. మహిషాసురుడిని చంపినప్పుడు దుర్గా మాత శక్తిని తెలిపే 'అయిగిరి నందిని' శ్లోకంతో రిలీజ్ చేసిన పోస్టర్ అదిరిపోయింది. ఓ కేసుని పరిష్కరించడానికి, దాని కోసం తన ప్రాణాలను పణంగా పెట్టే శివానీ సంకల్పం ఎలాంటిదో ఈ పోస్టర్ చెప్పకనే చెబుతోంది. ఇండియాలో ఉమెన్ సెంట్రిక్‌గా వచ్చిన చిత్రాలు, సిరీస్ లలో 'మర్దానీ'కి ఉండే ప్రత్యేక స్థానం గురించి అందరికీ తెలిసిందే. సమాజానికి కనువిప్పు కలిగించేలా, కళ్ళు తెరిపించేలా అద్భుతమైన కథలతో 'మర్దానీ' ప్రతీ సారి ఆకట్టుకుంటూనే ఉంటుంది. మన దేశంలో ప్రతిరోజూ జరిగే దారుణమైన నేరాలను అందరూ గుర్తించేలా 'మర్దానీ' ఫ్రాంచైజీలు వస్తుంటాయి. మర్దానీ (2014), మర్దానీ 2 (2019) వంటి భారీ విజయాల తర్వాత ఈ మూడో అధ్యాయం ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ను ఇచ్చేలా తెరకెక్కిస్తున్నారు. అభిరాజ్ మినావాలా దర్శకత్వంలో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వైఆర్ఎఫ్ నుంచి ఐకానిక్ ఉమెన్–కాప్ ఫ్రాంచైజీలో భాగంగా రానున్న ఈ మూడో పార్ట్‌ని ఫిబ్రవరి 27, 2026న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

## ఫేక్ టైటిల్

అక్షయ్ కుమార్ తాజాగా తనపై సృష్టించబడిన ఒక ఫేక్ వీడియో గురించి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా స్పందిస్తూ.." అదంతా ఫేక్..ఎవరు నమ్మకండి" అంటూ అసలు విషయాన్ని బయట పెట్టారు. మరి ఇంతకీ అక్షయ్ కుమార్ కి సంబంధించిన ఆ ఫేక్ వీడియో ఏంటి..? అక్షయ్ కుమార్ దానిపై ఏ విధంగా క్లారిటీ ఇచ్చారు? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో యూట్యూబ్లో,సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ గా మారడంతో దీనిపై తాజాగా స్పందించారు అక్షయ్ కుమార్.. "నేను వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు చక్కర్లు కొడుతున్న వీడియో పూర్తిగా ఫేక్ అని, అది ఏఐ ద్వారా రూపొందించబడింది.ఈ వీడియోని ఎవరు నమ్మకండి" అంటూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. అక్షయ్ కుమార్ తన పోస్టులో ఏం రాసుకొచ్చారు అనే విషయాన్నికొస్తే.. "ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో నా గురించి ఒక ఫేక్ వీడియో వైరల్ అవుతోంది. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఓ సినిమా ట్రైలర్ అంటూ రిలీజ్ చేసిన ఏఐ జనరేటెడ్ వీడియోలు చూశాను. ఇలాంటి వీడియోలన్నీ నకిలీవి.. అదంతా ఏఐ ఉపయోగించి సృష్టించబడ్డాయి. మరో దారుణం ఏంటంటే.. కొన్ని వార్త ఛానల్స్ అయితే ఇవి ఏఐ ద్వారా క్రియేట్ చేసినవా.. లేక నిజమేనా అని నమ్మకుండానే వాటిని వైరల్ చేస్తున్నారు.. ప్రస్తుత కాలంలో ఈ మోసపూరితమైన తప్పుదారి పట్టించే కంటెంట్ ఏఐ ద్వారా చాలా వేగంగా సృష్టించబడుతుంది.. ఏదైనా సమాచారం వస్తే అది నిజమని ధృవీకరించిన తర్వాత మాత్రమే వాటిని మీడియా ఛానల్ ప్రచురించాలి అని నేను ఆ మీడియా సంస్థలను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను" అంటూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. ఇక అక్షయ్ కుమార్ పెట్టిన పోస్ట్ తో అది ఏఐ వీడియో అని అందరికీ క్లారిటీ వచ్చింది.. ఇక అక్షయ్ కుమార్ నటించిన తాజా మూవీ జాలి ఎల్ఎల్బి–3..ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. సుభాష్ కపూర్ డైరెక్షన్ చేసిన ఈ సినిమా కోర్టు రూమ్ కామెడీ డ్రామా జానర్ లో తెరకెక్కుతోంది.. ఈ మూవీ జాలి ఎల్ఎల్బి సిరీస్ మూడో భాగం.. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ అర్షద్ వార్సీ, సౌరబ్ శుక్లా, అమృత్ రావులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక త్వరలోనే ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఏది ఏమైనా అక్షయ్ కుమార్ పై ఇలాంటి ఫేక్ వీడియోలు క్రియేట్ చేయడంతో ఆయన అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



## చీర కట్టులో ప్రత్యేకతే జాన్వీ



**అందమైన చీర రవికెలో హృదయాలను కొల్లగొట్టడంలో క్లాసిక్ దే నటీమణులకు ఉన్న ప్రత్యేకతే వేరు. ఆ రోజుల్లో చీరకు ప్రాధాన్యత అధికం. చాలా మంది సీనియర్ నటీమణుల బాటలో శ్రీదేవి కూడా చీర ధరించి ఎక్కువగా వేదికలపై ప్రత్యేకంగా కనిపించేవారు. చీరలో శ్రీదేవి అందం, అభినయం గురించి ఎక్కువగా యువతరం వర్ణించడంలో బిజీగా ఉండేది.**

ఇటీవల హెూంబౌండ్ సినిమాను 2026 ఆస్కార్స్ లో ప్రమోట్ చేస్తున్న సమయంలో కొలీగ్ జిమ్ సరాఫ్ తో కలిసి కనిపించింది.. ఆ సమయంలో కళ్లన్నీ జాన్వీ కపూర్ ధరించిన నావీ బ్లూ శారీపైనే. చీరలో జాన్వీ ఎంతో మగ్ధ మనోహరంగా కనిపించింది. అయితే ఈ చీరకు ఓ ప్రత్యేకత ఉంది. ఇద చీరలో జాన్వీ తల్లిగారైన శ్రీదేవి 2017లో విరాట్ కోహ్లీ– అనుష్క శర్మ జంట విందు కార్యక్రమంలో కనిపించారు. ఇప్పుడు మళ్లీ ఆ చీరను ధరించి హెూంబౌండ్ ఈవెంట్ కి రావడం ఆసక్తిని కలిగించింది. జాన్వీ కపూర్ వీలున్న ప్రతి వేదికపైనా మామ్ శ్రీదేవిని గుర్తు చేస్తూనే ఉంది. సందర్భానుసారం తన తల్లిగారిని స్ఫురణకు తెచ్చుకునేలా అభిమానులకు రిమైండ్ చేస్తోంది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హెూంబౌండ్ కి క్రిటిక్స్ నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ఆస్కార్ బరిలో ఈ చిత్రం అవార్డును కొల్లగొట్టాలని జాన్వీ అభిమానులు కోరుకుంటున్నారు. ఓ గ్రామానికి చెందిన ఇద్దరు బాల్య స్నేహితులు పోలీసులు కావాలని కలలు కంటారు. కానీ కులమతాల కారణంగా ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు? అనే సామాజిక ఇతివృత్తం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈనెల 26న ఈ చిత్రం విడుదల కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044